

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

నిజామాబాద్

fb.com/vaartha Digital

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-3-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 29 పేజీలు: 10+4 వెల: 8.00



కుప్పకూలిన రవాణా విమానం: 15 మంది మృతి
డిఎంకెతో కాంగ్రెస్ సీట్ల చర్చలు
5


# భీకర పోరు

## దద్దరిల్లిన పశ్చిమాసియా




ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా మిస్సైల్ దాడులు

భారీగా ప్రతీకార దాడులు జరిపిన ఇరాన్

క్షిపణులు, యుద్ధవిమానాలతో నిండిన గగనతలం

ఇరాన్‌లోని ఓ స్కూలుపై దాడిలో 50 మంది విద్యార్థులు మృతి

వందల మంది దుర్మరణం.. అమెరికా స్థావరాలపైనా ఇరాన్ దాడులు

ఇరాన్ రక్షణమంత్రి, ఆర్మీచీఫ్‌లు హతమయ్యారు: ఇజ్రాయెల్ ఐడిఎఫ్

**టెహ్రాన్, ఫిబ్రవరి 28:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా జరుపుతున్న దాడుల్లో భీకర పోరు కొనసాగుతోంది. శనివారం ఉదయంనుంచే దాడులుప్రారంభించిన రెండుదేశాలు ఆపరేషన్ >>7



టెహ్రాన్ నగరంపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం

# బతుకులు బుగ్గి బుగ్గి

బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు

## 25 మంది దుర్మరణం

మంటల్లో 20 మంది, ఆస్పత్రిలో ఐదుగురు మృతి

మరికొందరి పరిస్థితి విషమం

కాకినాడ జిల్లా వేట్లపాలెంలో మహా విషాదం

ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఏపి సిఎం చంద్రబాబు



శనివారం వేట్లపాలెంలో దగ్ధమవుతున్న బాణాసంచా కర్మాగారం



క్షతగాత్రులను తరలిస్తున్న సిబ్బంది

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** సామర్లకోట సమీపంలో శనివారం విషాదం చోటుచేసుకుంది బ్రతుకుతెరువు కోసం బాణసంచా తయారీ కేంద్రంలో పనిచేస్తున్న కార్మిక కార్మికులు 25 మంది కేంద్రంలో జరిగిన పేలుళ్ల మృతి చెందారు. ఎప్పటిలాగే కార్మికులు అతి సున్నితమైన ప్రమాదకరమైన బాణసంచా తయారు చేస్తుండగా శనివారం మధ్యాహ్నా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. దింతో ఆ ప్రాంతమంతా హాహా కారాలతో, అర్థనాదాలతో >>7

# ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక

రాష్ట్రమంతటా 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం

గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్లాన్

జూన్ 2న తెలంగాణ పండుగ వేడుకలా జరుపుకోవాలి

పౌర సేవలను సులభతరం చేసే సంస్కరణలు

సీనియర్ ఐఎఎస్ ఆధ్వర్యంలో కమిటీ

కార్యదర్శుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



శనివారం సమీక్షలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి28:** ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపడుతున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ ప్రణాళికను అమలుచేయాలని అన్ని శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల పండుగ.. జూన్2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంబురంగా జరుపుకోవాలని >>7




ఫార్ములా ఇ-కార్ రేసు:
# అరవిందకుమార్ సస్పెన్షన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరా బాద్, ఫిబ్రవరి28:** ఫార్ములాఈకార్ రేస్ కేసులో ఐఏఎస్‌అధికారి అరవింద్ కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసినట్టుగా సమాచారం. ఇప్పటికే అరవింద్ కుమార్‌ను ప్రాసికూట్ క్యూట్ చేయడానికి కేంద్రం అనుమతించింది. అరవింద్ కుమార్‌పై ఈ కార్ రేస్‌కు సంబంధించి అవినీతి ఆరోపణలు, విధుల్లో నిరక్ష్యం, ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించడంతో శాఖాపరమైన క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం సస్పెండ్ చేసినట్టుగా సమాచారం. విచారణ పూర్తయ్యే వరకు ఈ సస్పెండ్ కొనసాగనున్నట్టు తెలిసింది. ఇప్పటికే ఈ కేసులో క్రిమినల్ కేసు నమోదు కాగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును ఏసిబి దర్యాప్తు చేస్తోంది. రెండు రోజుల క్రితం ప్రభుత్వం చేసిన ఐఏఎస్‌ల బదిలీల్లో అరవింద్ కుమార్‌ను ప్రభుత్వం వెయిటింగ్‌లో ఉంచింది. అరవింద్ కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసిన తర్వాత ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసింది.








47 YEARS OF EXCELLENCE
SRAMAYEVA JAYATHE
NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS
గత JEE-MAIN ఫలితాలను శాసించి..
2026 ఫలితాల్లో అందరిని అధిగమించి...
తెలుగు రాష్ట్రాలతో పాటు ఆల్ ఇండియా నెం.1 గా నారాయణ.
JEE-MAIN 2026
SESSION-1 లో
తెలుగు రాష్ట్రాల్లోని ఏ ఇతర
విద్యాసంస్థకూ సాధ్యం కాని ఫలితాలు
ఒక్క నారాయణకే సాధ్యం.
100 PERCENTILE SUBJECT WISE
35 STUDENTS
290 MARKS & ABOVE
5 STUDENTS
280 MARKS & ABOVE
14 STUDENTS
250 MARKS & ABOVE
98 STUDENTS
తెలంగాణ స్టేట్ టాపర్
One & Only
100
Percentile
in Telangana
VIVAN SHARAD MAHISWARI
ఆంధ్రప్రదేశ్ స్టేట్ టాపర్
100
Percentile
N. MAHITH
APPL NO: 260310088709
Classroom Student
OUR OUTSTANDING PERFORMERS IN TELANGANA
100 Percentile
99.99 Percentile
99.98 Percentile
99.97 Percentile
99.96 Percentile
99.95 Percentile
And ManyMore...
Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice
తెలుగు రాష్ట్రాల్లో డాక్టర్ ఆశయం ఉన్న ప్రతి విద్యార్థి గమ్యస్థానం నారాయణ.
డాక్టర్ కలలు కనండి, నారాయణతో నిజం చేసుకోండి.
రెండు
తెలుగు రాష్ట్రాల
టాపర్
AIR
18
1st
RANK
K Jeevan Sai Kumar
App.No: 250410773906
CLASSROOM STUDENT
ప్రతిష్టాత్మక AIIMS, JIPMER కాలేజీల్లో సీట్లు సాధించిన తెలుగు రాష్ట్రాల నారాయణ విద్యార్థులు
And Many More...
ADMISSIONS ARE IN PROGRESS
FOR ALL COURSES 2026-27
JEE (MAIN+ADV.) | NEET | FOUNDATION | BOARDS
Scan QR For Admission
Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com
#YourDreamsAreOurDreams

# ఈ ప్రభుత్వం మీది.. అండగా ఉంటాం

## 44 మంది మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందజేత

## మదీనా బస్సు ప్రమాదబాధిత కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటా మంటూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మదీనా బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో శనివారం ఏర్పా టు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మదీనాలో ప్రమాద ఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహారుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకు పంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు తక్షణమే పాస్ పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనా పంపించామన్నారు. అక్కడి భారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతి చెందిన వారి అంత్య క్రియలు జన్నతుల్ బఖీలో చేయించామన్నారు. సహజంగా దేశం బయట జరిగే ప్రమాదాల్లో మృతిచెందిన వారికి ప్రభుత్వాలు పరిహారం చెల్లించవని.. కానీ తాము మాత్రం మానవతా దృక్పథంతో సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇటీవల నాంపల్లి అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు పరిహారం చెల్లించామని సీఎం తెలిపారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితో కలవాలని... మీకు అండగా ఉంటామనే భరోసా కల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. అనంతరం ప్రమాదంలో మృతిచెందిన 44 కుటుంబాల వారికి రూ.5 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారి కుటుంబానికి రూ.3 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009 సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హాజ్ యాత్రకు పంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మత పెద్దలకే అప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హాజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రోపాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యు కేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఫహీం ఖురేషి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





మావోయిస్టు నేత అమిత్‌భక్షి చర్లపల్లి జైలు నుండి విడుదలైన దృశ్యం

## చర్లపల్లి కేంద్ర కారాగారం నుండి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు అమిత్‌భక్షి విడుదల

**హైదరాబాద్ (కుషాయిగూడ),ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** 20 యేళ్లుగా చర్లపల్లి, విశాఖపట్నం, భువనేశ్వర్, ఒడిశాతోపాటు ఆయా జైళ్లలో విచారణ ఖైదీగా ఉన్న సీపీఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు అమిత్ భక్షీ శుక్రవారం హైదరాబాద్ చర్లపల్లి కేంద్ర కారాగారం నుండి విడుదలయ్యారు. ఈ మేరకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బెయిల్ పై విడుదల య్యారు అమిత్‌భక్షీ , ఈయనపై అనేక కేసులు ఉన్నాయి. కొన్ని కేసులను తప్పుడు కేసులుగా భావించి కోర్టు కొట్టి వేసింది. అమిత్ భక్షీ వయస్సు 70 ఏళ్లకుపైగానే ఉంటుంది. అమిత్‌భక్షీ 2010 నుండి చర్లపల్లి కేంద్రకారా గారంలో రిమాండ్ ఖైదీగా ఉంటున్నాడు. అమిత్ భక్షీ విడుదలను జైలు అధికారులు ధ్రువీకరించారు.

## ఇండియా-సౌత్‌కొరియా పార్లమెంట్ ఫ్రెండ్‌షిప్ గ్రూప్‌లో ఎంపి చామల

**హైదరాబాద్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** ఇండియా సౌత్ కొరియా పార్లమెంట్ ఫ్రెండ్ షిప్ గ్రూప్‌లో కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సభ్యునిగా నియమిస్తూ లోక్‌సభ స్పీకర్ సిఫార్సు చేశారు. 18వ లోక్‌సభ పాలక మండలి కొనసాగే వరకు చామల కిరన్‌కుమార్‌రెడ్డిని సభ్యునిగా నియమిస్తూ డైరెక్టర్ ఎల్‌వి రమణ ఉత్తర్వులు జారీ చేశారు.



లండన్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన సాయిశ్రీకర్

## లండన్‌లో అగ్నిప్రమాదం.. నిజామాబాద్ వాసి మృతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** లండన్‌లోని క్రొయిడాన్ ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ నిజామాబాద్ వాసి కామినేని సాయి శ్రీకర్ (26) మరణించాడు. లండన్‌లోని క్రొయిడాన్ ప్రాంతంలో గల డుప్పాస్ టెర్రాస్‌లో రెండంతస్తుల భవనంలో సాయి శ్రీకర్‌తో పాటు మరో ఇద్దరు వుంటున్నారు. వీరంతా అక్కడే వుంటూ చదువుకుంటూ పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ నెల 23వ తేదీన జరిగిన ప్ర మాదంలో ఎపికి చెందిన గొంతి అభిషేక్ చనిపోగా సాయి శ్రీకర్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం నాడు బ్రెయిన్ డె డ్‌గా వైద్యులు ప్రకటించారు. కాగా సాయి శ్రీకర్ కుటుంబం నిజామాబాద్‌లోని శ్రీనగర్ కాలనిలో వుంటోంది. బ్రెయిన్ డెడ్ అయిన తమ కుమారుడి అవయవాలను దానం చేసేందుకు అతని తల్లిదండ్రులు అంగీకరించారని పోలీసులు తెలిపారు. సాయిశ్రీకర్ తండ్రి ఆంజనేయప్రసాద్ రాష్ట్ర ట్రాన్స్‌కోలో పని చేస్తుండగా తల్లి రేణుక ప్రభుత్వ ఉపాధ్యాయురాలు.

## నిజామాబాద్‌లో ఆస్తి కోసం తల్లిని చంపిన తనయుడి అరెస్టు

**హైదరాబాద్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** ఆస్తి కోసం కన్నతల్లిని చంపిన కసాయి కొడుకు ఉదంతం నిజామాబాద్‌లో వెలుగుచూసింది. ఈ కేసులో సదరు కిరాతకుడిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలావున్నాయి. జిల్లాలోని చందూర్ మండలం లక్ష్మాపూర్ గ్రామంలో సాయమ్మ (55) అనే మహిళకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు వున్నాడు. అందరికి వివా హం కాగా సాయమ్మ కొడుకు, కోడలితో పాటు వుంటోంది. అయితే సా యమ్మ పేరిట వున్న మూడెకరా పొలం తన పేరిట బదిలీ చేయాలని కుమారుడు నారాయణ కొంతకాలగా తల్లిని వేధిస్తున్నాడు. ఇటీవల నారాయణ భార్య కాన్పు కోసం పుట్టింటికి వెళ్లింది.

ఇదే అదనుగా నారాయణ తన తల్లి సాయమ్మను పొలం బదిలీపై గొడవపడ్డాడు. ఇది కాస్త పెద్దదవడంతో గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం తన తల్లి అనారోగ్యంతో మరణించిందని నారాయణ కుటుంబీకులకు చెప్పాడు. అయితే ఆరోగ్యంగా వు న్న సాయమ్మ వున్నట్లుండి చనిపోవడం ఏమిటని అనుమానం చెందిన అతని సోదరీమణులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు. దీని తరువాత సాయమ్మ మృతదేహాన్ని పరిశీలించగా ఆమె గొంతు వద్ద కమిలిన గాయాలు వుండడంతో నా రాయణను నిలదీశారు. ఈ సమయంలో కూడా నారాయణ సరైన సమాధానాలు ఇవ్వకుండా కరెంట్ షాక్‌తో చనిపోయిందని, డ్రైనేజిలో పడి చనిపోయిందని పొంతనలేని సమాధానాలు ఇచ్చాడు.

దీంతో పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించేసరికి తానే తల్లిని హత్య చేసినట్లు అతను ఒప్పుకున్నాడు. గత బుధవారం రాత్రి జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. నిందితుడిని శుక్రవారం అరెస్టుచేసి రిమాండుకు తరలించారు.

## కేంద్ర పెట్రోలియం మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు

### హార్దీప్‌సింగ్‌పూరి దిష్టిబొమ్మ దగ్ధం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** కేంద్ర పెట్రోలియం, గ్యాస్ మంత్రి హార్దీప్‌సింగ్‌పూరి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు డిమాండ్ చేశారు. శనివారం గాంధీభవన్‌లో స్టేట్స్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన జరిగింది. సునీతారావు మాట్లాడుతూ యుక్త వయస్సు బాలికలపై అనేక అత్యాచారాలు చేసిన జెఫ్రీఎప్‌స్టీన్‌తో పరిచయం కలిగిన కేంద్రమంత్రి హార్దీప్‌సింగ్ పూరిని వెంటనే మోడీ మంత్రి మండలి నుంచి బర్తఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రేపిస్ట్ జెఫ్రీఎప్‌స్టీన్‌తో కేవలం ఐపిఐ ప్రతినిధి బృందంలో భాగంగా మూడు నాలుగుసార్లు కలిసానని కేంద్రమంత్రి ఒప్పుకొన్నారని చెప్పారు. జెఫ్రీఎప్‌స్టీన్ బతికి ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు చేశారు, అంతేకాదు అనేక మందికి యుక్త వయస్సు బాలికలపై లైంగిక దాడులు చేసేందుకు ప్రముఖుల వద్దకు పంపినట్లు ఆరో పణలు కూడా ఉన్నాయని వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్‌చేశారు.పెట్రోలియం గ్యాస్ కేంద్రమంత్రి హార్దీప్ సింగ్ పూరి వృత్తి పరంగా కలిసానని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఆయన మొత్తం 14సార్లు కలిసా మన్నారు కానీ నేను 4 సార్లు కలిశానని అబద్దాలు చెబుతున్నారని దుయ్యబట్టారు. ఈ విధంగా మాట్లాడడం దుర్మార్గమైన పని ఇలాంటి వ్యక్తికి ప్రధాని నరేంద్ర మోడీ సపోర్ట్ చేయడం మహిళా కాంగ్రెస్ తరపున ఖండిస్తున్నామని సునీత రావు అన్నారు. చిన్నారులను లైంగికంగా శారీరకంగా మానసికంగా వేధింపులకు గురి చేసినారు వారికి న్యాయం చేయాలని మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నాము. హార్దీప్ సింగ్ పూరి వెంటనే రాజీనామా చేయాలని, ప్రధాని మోడీ భర్తఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. యూత్ కాంగ్రెస్ నేషనల్ అధ్యక్షులు ఉదయ్‌ను, ఆయన టీమును అరెస్టు చేసి వారిని ఇబ్బంది గురిచేయడం తగదని కేంద్ర ప్రభుత్వా వైఖరిని తీవ్రంగా ఖండించారు. గాంధీభవన్‌లో హార్దీప్ సింగ్ పూరి రాజీనామా చేయాలని సిగ్నేచర్స్ కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. హార్దీప్ సింగ్ పూరి దిష్టిబొమ్మ నాంపల్లి మెయిన్ రోడ్డు పైన దగ్ధం చేశారు. జిల్లాలలో కూడా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో కేంద్ర మంత్రి నిర్వాకం నిరసిస్తూ నిరసనలు నిర్వహించాలని పార్టీ శ్రేణలుకు సూచించారు. మార్చి 1,2, 3, 4 తేదీల్లో జిల్లాలో మొత్తం జిల్లా కమిటీ నెంబర్లతో వైట్ టీ షర్టు ధరించి ప్రెస్ మీట్ లు పెట్టాలి. సిగ్నేచర్స్ కంపల్సరిగా చేయించాలని సునీతరావు అన్నారు. మార్చి 5,6,7 తేదీల్లో బ్లాక్ డ్రెస్సెస్ ధరించి పాదయాత్ర చేసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేయాలి. కేంద్రమంత్రి హార్దీప్ సింగ్ పూరి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయాలి. మార్చి 8న క్యాండిల్ ర్యాలీ నిర్వహించి బాలికలకు న్యాయం చేయాలని. బ్యానర్ తో ర్యాలీ నిర్వహించాలి.మార్చి 9,10 తేదీల్లో ఢిల్లీలో నేషనల్ ప్రెసిడెంట్ ఆల్కలంబ ఆధ్వర్యంలో పార్లమెంటు ఘెరావ్ చేయబోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్స్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్స్ జనరల్ సెక్రెటరీలు సెక్రెటరీ లు ఆర్గనైజింగ్ సెక్రెటరీలు బ్లాక్ ప్రెసిడెంట్స్ డివిజన్ ప్రెసిడెంట్స్ మండల్ ప్రెసిడెంట్స్ టౌన్ ప్రెసిడెంట్స్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శారదాపీఠానికి కేటాయించిన భూములు కొనసాగింపు

### జలమండలికి కేటాయింపులు రద్దుచేసి పీఠానికే ఆ భూముల అప్పగింత

### సమాచారం తెలియజేయనందుకు అధికారులపై సిఎం తీవ్రఆగ్రహం

### తొలిసారి సిఎం రేవంత్ నిర్ణయాన్ని సమర్థించిన హరీశ్‌రావు.. అమ్మవారి కృప అంటూ ట్వీట్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియ జేయక పోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని ముఖ్య మంత్రి, పీఠం ప్రతినిధులకు సూచించారు.కోకాపేటలో శారదా పీఠంకు కేటాయించిన భూములను పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడం శుభ పరిణామమని మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. కోకాపేటలో శారదా పీఠం భూములను జలమండలికి కేటాయించిన నిర్ణయాన్ని రద్దు చేయడం రాజ శ్యామలా దేవి అమ్మవారి కృపతో జరిగిన ధర్మ విజయం అని పేర్కొన్నారు. 'ఇది భక్తుల విజయం! ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరియైన బుద్ధి ప్రసాదించిన రాజ్య శ్యామల అమ్మవారికి నమస్సులు' అని పేర్కొన్నారు. ఎలాంటి స్పష్టమైన ప్రజా ప్రయోజన ప్రతిపాదిక లేకుండా, పర్యావరణ నియమ నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తూ, నామినేషన్ పద్ధతిలో మీ అల్లుడి అనుయాయులకి హెచ్‌ఎండిఏ ద్వారా కేటాయించిన 17 ఎకరాల భూమి సంగతి ఏమిటి? అని ప్రశ్నించారు. ఆ భూమిలో కొన సాగుతున్న క్రషర్ యూనిట్‌ను తక్షణమే రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా తీసుకునే రేవంత్ ప్రభుత్వం చర్యలపై బీఆర్ఎస్ గట్టిగా పోరాటం కొన సాగిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.

### కోకాపేట్‌లో అమ్మవారి ఆలయం వద్ద హైడ్రామా

### ఆలయాన్ని ఖాళీ చేయాలని పూజారులకు హుకుం

**నార్సింగి :** కోకాపేట్‌లో ఉన్న శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం రాత్రి నుంచి హైడ్రామా నడుస్తున్నది. వందలాది మంది పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడ పాగా వేసి ఆలయ నిర్వా హకులు, అర్చకులు, భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ ఆలయాన్ని కూల్చేందుకు ప్రభుత్వం కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వెం టనే ఖాళీ చేయాలని ఆలయ పూజారులపై అర్థరాత్రిపూట ఒత్తిడి పెంచా రు. శనివారం ఉదయం సైతం పూజలు చేయకూడదని బెదరించినట్లు పూజారులు తెలిపారు.

### సిఎం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన రామచందర్‌రావు

కోకాపేట్‌లోని శారద పీఠం భూములను సర్కారు లాక్కొంటుందని, దేవా లయాన్ని కూల్చి వేస్తున్నారని తెలుసుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్‌రావు శనివారం సాయంత్రం ఆలయానికి వెళ్లారు. అమ్మవారిని దర్శించుకొన్నారు. అర్చకులతో మాట్లాడి పరిస్థితిపై ఆరా తీశారు. ఇంతలోనే సిఎం రేవంత్‌రెడ్డి శారదా పీఠం భూములను హెచ్‌ఎండిఎకు కేటా యించిన నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రామచందర్‌రావు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. దేవాలయాల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, కోట్లాది మంది హిందూ భక్త జనుల ఆగ్రహానికి గురి కావద్దని హెచ్చరించారు.

## ఎస్‌ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు వేగవంతం

### భద్రతపై ప్రత్యేకదృష్టి.. ఔట్‌లెట్ నుండి 20 మీటర్లు పూర్తి

### మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్.ఎల్.బి.సి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఇప్పటికే దేవరకొండ భాగంలోని ఔట్ లెట్ సొరంగ మార్గం 20 మీటర్ల దూరం తవ్వకం పూర్తి అయ్యిందని ఆయన తెలిపారు.ఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ పనుల పురోగతిపై శనివారం రోజున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో నీటిపారుదల శాఖా ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.శ్రీశైలం నుండి ఇన్ లెట్ సొరంగ మార్గం పనులు ప్రారంభించడానికి సన్నద్ధమవుతున్నారని ఆయన వెల్లడించారు.అయితే సొరంగ మార్గం తవ్వకాలలో భద్రతా చర్యలకే పూర్తి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. తవ్వకాల సమయంలో అవసరమైన గాలి ప్రసరణతో పాటు సొరంగ మార్గం తవ్వేటపుడు వచ్చే నీటిని తొలగించేందుకు చేపడుతున్న చర్యలపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.భూభౌతిక పరిస్థితిలకనుగుణంగా టన్నెల్ బోర్ మిషన్ (టి.బి.యం) విధానాన్ని విరమించుకుని అత్యాధునిక పరిజ్ఞానంతో తవ్వకాలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.సురక్షిత మార్గాలు అన్వేషించి అదనంగా వెంటిలేషన్, విద్యుత్ పరికరాలు దిగుమతి చేసుకున్నట్లు ఆయన వివరించారు.2025 ఫిబ్రవరి నెలలో ఎస్.ఎల్.బి.సి తవ్వకాలలో దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాద ఘటనను దృష్టిలో పెట్టుకొని అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు.

2028 జూన్ నాటికి ఎస్.ఎల్.బి.సి ని పూర్తి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలననుసరించి 24 గంటలు మూడు షిఫ్ట్ లలో పనులు చేపడుతున్నామన్నారు.అందుకు గాను సొరంగ మార్గం1,సొరంగ మార్గం 2 లలో తవ్వకాలకు సంబంధించిన ఏర్పట్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పూర్తి స్థాయిలో సమీక్షించారు.నిర్ణిత గడువు లోపు పూర్తి చేసి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయడంతో పాటు ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలి అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## సాయిసూర్య డెవలపర్స్ ఆస్తులు రూ.14.63 కోట్ల జప్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తక్కువ ధరకు ప్లాట్లు ఇస్తామని నమ్మించి అమాయకులను నిండా ముంచిన కేసులో ప్రముఖ రియల్ ఎ స్టేట్ కంపెనీ సాయి సూర్య డెవలపర్స్‌కు చెందిన రూ. 14 కోట్ల 63 లక్షల ఆస్తులను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈడీ) శనివారం జప్తు చేసింది. ఈ సంస్థపై ఇడి అధికారులు మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద కేసు నమోదు చేయడం తెలిసిందే. ఈ సంస్థపై హైదరాబాద్ పోలీసులు కూడా కేసు నమోదు చేయడం విదితమే. ఈ కేసు ఆధారంగానే ఈడీ అధికారులు రంగంలో దిగి మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ సంస్థ ప్లాట్లు ఇస్తామని నమ్మించి రెండు వేల మందికి పైగా అమాయకుల నుంచి కోట్లాది రూపాయలను కాజేసినట్లు ఇడి కోర్టుకు తెలిపింది. ఈ సంస్థ ఎండి సతీష్ చంద్ర గుప్తాతో పాటు ఆయన సహచరులు అనుమతులు లేని లేఅవుట్‌లను అమాయకులకు అంటగట్టినట్లు ఇడి గుర్తించింది. ఒకే ప్లాట్‌ను అనేకమందికి అమ్మినట్లు ఇడి తేల్చింది. ఈ క్రమంలోనే సాయి సూర్య డెవల పర్స్‌కు సంబంధించి న రూ.14.63 కోట్ల ఆస్తులను జప్తు చేసినట్లు ఈడీ పేర్కొంది.


मौलाना आज़ाद नेशनल उर्दू यूनिवर्सिटी مولانا آزاد نیشنل اردو یونیورسٹی
MAULANA AZAD NATIONAL URDU UNIVERSITY
A Central University under Ministry of Education
Government of India

**ప్రవేశ ప్రకటన 2026-27**

**MANUU మోడల్ సీనియర్ సెంకడరీ స్కూల్, హైదరాబాద్**
**CBSEకు అనుబంధం (అఫిలియేషన్ నం.120001)**

MANUU మోడల్ సీనియర్ సెకండరీ స్కూల్ హైదరాబాద్, 2026-27 విద్యా సంవత్సరానికి క్లాస్ I to IX మరియు XI లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. విద్యా బోధనా మాధ్యమం ఉర్దూ ఆసక్తిగల వారు వెబ్‌సైట్ www.manuu.edu.in నుండి రిజిస్ట్రేషన్ ఫారం డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. పూర్తిచేసిన దరఖాస్తు ఫారంను రూ.20/- రిజిస్ట్రేషన్ ఫీజ్‌తో స్కూల్‌లో దాఖలు చేయవచ్చును.

| క్లాస్ | దాఖలుకు ప్రారంభ తేదీ | దాఖలు కొరకు చివరి తేదీ |
|---|---|---|
| క్లాస్ I | 3వ మార్చి, 2026 | 20వ మార్చి, 2026 |
| క్లాస్ II to IX | 2వ ఏప్రిల్, 2026 | 7వ మార్చి, 2026 |
| క్లాస్ IX | (క్లాస్ X యొక్క ఫలితాలు ప్రకటన తర్వాత ప్రవేశాలు ప్రారంభించబడతాయి) | |

రిజిస్ట్రార్



**తెలంగాణ ప్రభుత్వం**
**రెవెన్యూ శాఖ**

**ఫారం - సి**
**నోటిఫికేషన్**
(చట్టంలోని సెక్షన్ 11 క్రింద, సెక్షన్ 10A మినహాయింపు ననుసరించి)
(రూల్ 6/12 చూడుము)

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఫైల్ నెంబర్: జి/472/2023 తేది: 24-02-2026
రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ఫైల్ నెంబర్: బి/1014/2023 తేది: 17.02.2026
గెజిట్ సంబరు: వికెబి-27/2026 తేది: 24-02-2026

ప్రజా ప్రయోజనము నిమిత్తం దక్షిణ మధ్య రైల్వే వారు వికారాబాద్ జిల్లాలో వికారాబాద్ మండలం గంగారం గ్రామంలో (Ac.14.04 Gts.,) వికారాబాద్ గ్రామంలో (Ac.0.15 Gts.,) మాచన్పల్లి గ్రామంలో (Ac.3.25 Gts.,) మొత్తం ఎకరములు 18.04 గుంటలు భూమి కొత్త రైల్వే లైన్ కొరకు బి.జి. బై పాస్ లైన్ వికారాబాద్ స్టేషన్ వద్ద, వాడి - సికింద్రబాద్ మెయిన్ లైన్ నుండి వికారాబాద్ - పర్లీ లైన్ కలుపుటకు సౌత్ సెంట్రల్ రైల్వే వారికి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్ వికారాబాద్ వారు భావించుచున్నారు మరియు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దక్షిణ మధ్య రైల్వే వారు చేసిన అభ్యర్థనను జాగ్రత్తగా పరిశీలించి, G.O.Ms.No.27, రోడ్లు & భవనాలు (రైల్వే) శాఖ తేది: 27.06.2023 ను జారీ చేసి భూముల స్వాధీనము, పునరావాసం మరియు పునర్నిర్మాణంలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత కల్పించే హక్కు చట్టం, 2013 లోని అధ్యాయం-III-A లోని సెక్షన్ 10A ప్రకారం, భూముల స్వాధీనము, పునరావాసం మరియు పునర్నిర్మాణంలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత కల్పించే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం నం. 21/2017) ప్రకారం సవరించబడిన విధంగా, పై రైల్వేలైన్ కొరకు దక్షిణ మధ్య రైల్వే వారికి అనుకూలంగా భూముల స్వాధీనానికి మినహాయింపును మంజూరు చేసింది. దీని ఫలితంగా, ఆ చట్టంలోని అధ్యాయాలు II మరియు III నిబంధనలు ఈ స్వాధీనానికి వర్తించవు.

అందుచేత, పై ప్రజాప్రయోజనార్థం, ఆ చట్టంలోని సెక్షన్ 11(1) ద్వారా కల్పించబడిన అధికారాలను వినియోగించి, వికారాబాద్ జిల్లాలో వికారాబాద్ మండలం గంగారం గ్రామంలో (Ac. 14.04.Gts) వికారాబాద్ గ్రామంలో (Ac. 0.15Gts) మాచన్పల్లి గ్రామంలో (Ac. 3.25 Gts) మొత్తం ఎకరములు 18.04 గుంటలు విస్తీర్ణంలో, క్రింద షెడ్యూల్‌లో వివరించిన భూమిని స్వాధీనం చేయుటకు ప్రతిపాదించబడినదని ఈ ద్వారా తెలియజేయడమైనది.

**షెడ్యూలు**
జిల్లా: వికారాబాద్ మండలం: వికారాబాద్ గ్రామం: గంగారం

| క్రమ సంఖ్య | సర్వే నెంబరు | భూ-స్వభావం | భూమి రకం | సేకరణ క్రింద వున్న విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారుని పేరు | సరిహద్దులు: తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | చెట్లు: రకం | సంఖ్య | కట్టడములు: కట్టడము రకము | విస్తీర్ణం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 39 | పట్టా | పట్టా | 1-17 | చొప్పరి లక్ష్మయ్య W/o. గౌరయ్య, పరమేష్ చొప్పరి S/o. దుర్గమ్మ, ప్రశాంత్ కుమార్ చొప్పరి S/o. రామకృష్ణ, అనిత W/o. గుంతల నాగేష్, బనాకారి భాను ప్రసాద్ S/o. కృష్ణ | Sy.No. 40 | MC Pally | Rly Line | Sy.No. 41 | - | - | - | - |
| 2 | 40 | పట్టా | పట్టా | 0-03 | కాకి నాగేశ్ S/o. నర్సిములు | Sy.No. 45 | Sy.No. 39 | Sy.No. 38 | Sy.No. 41 | - | - | - | - |
| 3 | 41 | పట్టా | పట్టా | 1-30 | కే. అనంత్ S/o. నారాయణ, కే. శ్రీనివాస్ S/o. నారాయణ | Sy.No. 45 | MC Pally | Sy.No. 39&40 | Sy.No. 42 | - | - | - | - |
| 4 | 42 | పట్టా | పట్టా | 1-16 | కే. అనంత్ S/o. నారాయణ, కే. శ్రీనివాస్ S/o. నారాయణ | Sy.No. 45 | MC Pally | Sy.No. 41 | Sy.No. 42 | - | - | - | - |
| 5 | 43 | పట్టా | పట్టా | 0-22 | కే. అనంత్ S/o. నారాయణ, కే. శ్రీనివాస్ S/o. నారాయణ | Sy.No. 44 | MC Pally | Sy.No. 42 | Sy.No. 56 | - | - | - | - |
| 6 | 44 | పట్టా | పట్టా | 1-35 | బజామ్ విద్యా సాగర్ S/o. గంగన్న | Sy.No. 47 | Sy.No. 43 | Sy.No. 45 | Sy.No. 55 | - | - | - | - |
| 7 | 55 | పట్టా | పట్టా | 1-26 | శోభ రాణి W/o. శివ రెడ్డి, సుమలత W/o. మల్లారెడ్డి, యెలుగు కిష్టయ్య S/o. పోచయ్య, కే. అనసూయ W/o. కృష్ణయ్య, శంకరమ్మ W/o. మల్లారెడ్డి | Sy.No. 54 | Sy.No. 56 | Sy.No. 44 | Sy.No. 59 | - | - | - | - |
| 8 | 59 | పట్టా | పట్టా | 0-29 | బీర్ల అనంతయ్య S/o. మల్లయ్య | Sy.No. 60 | Sy.No. 56 | Sy.No. 54 | Sy.No. 63 | - | - | - | - |
| 9 | 60 | పట్టా | పట్టా | 0-37 | ల్యాగల కిష్టయ్య S/o. వెంకయ్య | Sy.No. 61 | Sy.No. 59 | Sy.No. 54 | Sy.No. 63 | - | - | - | - |
| 10 | 61 | పట్టా | పట్టా | 1-20 | S. ఇఖ్లతున్నీసా S/o. ముస్తాయిద్ చిస్తి, యం. డీ సిరాజ్ S/o. ముస్తాయిద్ చిస్తి | Sy.No. 85 | Sy.No. 60 | Sy.No. 54 | Sy.No. 62 & 63 | - | - | - | - |
| 11 | 83 | పట్టా | పట్టా | 0-14 | వాకలి మానెమ్మ W/o. నర్సిములు | VK B | Sy.No. 81,82 | Sy.No. 84 | Sy.No. 77 | - | - | - | - |
| 12 | 84 | పట్టా | పట్టా | 1-27 | హన్మంతయ్య S/o. నారాయణ, ఎం. శ్రీనివాస్ S/o. అనంతయ్య, యం.డి. యూసుఫ్ S/o. షేక్ మౌలాన్, టి. ప్రభు లింగం S/o. బుచ్చి లింగం | VK B | Sy.No. 62 | Sy.No. 85,86 | Sy.No. 82,83 | - | - | - | - |
| 13 | 85 | పట్టా | పట్టా | 0-08 | బి. యెల్లమ్మ W/o. హన్మయ్య | Sy.No. 86 | Sy.No. 61 | Sy.No. 87 | Sy.No. 84 | - | - | - | - |
| విస్తీర్ణంఎకరములు | | | | 14-04 | | | | | | | | | |

**షెడ్యూలు**
జిల్లా: వికారాబాద్ మండలం: వికారాబాద్ గ్రామం: వికారాబాద్

| క్రమ సంఖ్య | సర్వే నెంబరు | భూ-స్వభావం | భూమి రకం | సేకరణ క్రింద వున్న విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారుని పేరు | సరిహద్దులు: తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | చెట్లు: రకం | సంఖ్య | కట్టడములు: కట్టడము రకము | విస్తీర్ణం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 14 | 58 | పట్టా | పట్టా | 0-15 | దాదా బాయి ఎస్ వికాస ఊర్మిళ దేవి W/o. రామలింగారెడ్డి | TDR Road | Gang aram | Rail way Line | Sy.No. 59 | - | - | - | - |
| విస్తీర్ణం ఎకరములు | | | | 0-15 | | | | | | | | | |

**షెడ్యూలు**
జిల్లా: వికారాబాద్ మండలం: వికారాబాద్ గ్రామం: మాచన్పల్లి

| క్రమ సంఖ్య | సర్వే నెంబరు | భూ-స్వభావం | భూమి రకం | సేకరణ క్రింద వున్న విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారుని పేరు | సరిహద్దులు: తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | చెట్లు: రకం | సంఖ్య | కట్టడములు: కట్టడము రకము | విస్తీర్ణం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 15 | 14 | పట్టా | పట్టా | 0-02 | కావలి అనంత్ S/o. నారాయణ, కావలి శ్రీనివాస్ S/o. నారాయణ | Sy.No. 9 | Sy.No. 18 | Railway Line | Sy.No. 13, 11 | - | - | - | - |
| 16 | 9 | పట్టా | పట్టా | 3-23 | సంజయ్ వాగ్మల్ S/o. ఓం ప్రకాశ్ వాగ్మల్, గోపు భాగయ్య S/o. హన్మయ్య, గొల్ల మల్లమ్మ W/o. రాములు, మహమ్మద్ ఫరూక్ S/o. మహమ్మద్ మియా ఈజాజ్ అలియస్ సయ్యద్ అజాజ్ హుస్సైని S/o. తాజుద్దీన్ | Gang aram | Sy.No. 11,14 | Rail way Line | Sy.No. 7, 8 | - | - | - | - |
| విస్తీర్ణంఎకరములు | | | | 3-25 | | | | | | | | | |
| మొత్తం విస్తీర్ణం ఎకరములు-గుంటలు | | | | 18-04 | | | | | | | | | |

ఈ నోటిఫికేషన్ భూముల స్వాధీనము, పునరావాసం మరియు పునర్నిర్మాణంలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత కల్పించే హక్కు చట్టం, 2013(కేంద్ర చట్టం నం. 30/2013) లోని సెక్షన్ 11(1) ప్రకారం, తెలంగాణ సవరణ చట్టం, 2016(చట్టం నం. 21/2017) ద్వారా సవరించబడిన విధంగా జారీ చేయబడింది.

అధ్యాయం-III-A లోని సెక్షన్ 10A కింద మంజూరు చేయబడిన మినహాయింపును దృష్టిలో ఉంచుకొని, ఈ భూసేకరణకు ఆ చట్టంలోని అధ్యాయాలు II మరియు III నిబంధనలు వర్తించవు.

భూమి ప్లాన్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయం, వికారాబాద్/రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, వికారాబాద్ డివిజన్, వికారాబాద్ జిల్లాలో ఏ పనిరోజునైన కార్యాలయ పనివేళలో తనిఖీ చేసుకోవచ్చును. ఏ భూమిలోకైన ప్రవేశించి, భూమిని సర్వే చేసి, లెవెల్స్ తీసుకునేందుకు, సబ్ సాయిల్ లోకి త్రవ్వేందుకు లేదా బోరు వేయుటకు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 12లో ఏర్పాటు చేసిన మరియు నిర్దేశించిన ప్రకారం వారి పని తగువిధంగా నిర్వహించేందుకు అవసరమగు అన్ని ఇతర చర్యలు తీసుకునేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారి, వికారాబాద్ డివిజన్, వికారాబాద్ జిల్లా మరియు వారి సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వము / కలెక్టర్-కమ్-అప్రాప్రియేట్ గవర్నమెంట్ అధికారం ఇచ్చింది.

చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద కలెక్టర్ ఏ ఒక్క ముందస్తు ఆమోదం లేకుండా ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి ఏ వ్యక్తి అట్టి భూమిపైన ఎటువంటి వ్యవహారం అంటే అమ్మకం /కొనుగోలు మొదలైనవి చేయరాదు లేదా అట్టి భూమిపై ఎటువంటి ఋణభారాలు కల్పించరాదు.

భూసేకరణకు అభ్యంతరాలు ఏవైనా వుంటే మరియు నష్టపరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ప్రయోజనం గల/ ప్రభావానికి గురైన వ్యక్తులందరి నుండి క్లెయిమ్ ను చట్టంలోని సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 60 (అరవై) రోజులలోగా ప్రయోజనం గల వ్యక్తులు జిల్లా కలెక్టర్ వారి సమక్షంలో దాఖలు చేయవచ్చును.

సం/- తహశీల్దార్ వికారాబాద్ మండలం
సం/- రెవెన్యూ డివిజనల్ అధికారి/ భూసేకరణ అధికారి, వికారాబాద్ డివిజన్
సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వికారాబాద్ జిల్లా
సం/- జిల్లా కలెక్టర్ వికారాబాద్

DIPR R.O.No.1236/LA/PP/ADVT/AGENCY/2025-26

రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ యూనివర్సిటీల వ్యవహారాల్లోనూ మార్పులు అవసరమని కమిషన్ ప్రతిపాదించింది. యూనివర్సిటీల వైస్‌చాన్స్‌లర్లుగా ఐఏఎస్ అధికారులను నియమించవద్దని, కేవలం అకడమిక్ రంగంలో అనుభవంఉన్న ప్రొఫెసర్లనే నియమించాలని సూచించింది. యూనివర్సిటీ ఈసీలను పునర్ నియామకం చేయాలని సూచించింది. వీసీ చైర్మన్‌గా రిజిస్ట్రార్, ఇద్దరు మాజీ వీసీలు, ఒక పారిశ్రామికవేత్త, మాజీ ఐఏఎస్, సీనియర్ మోస్ట్ డీన్‌లు, ప్రిన్సిపల్, కాలేజెట్ కమిషనరేట్ ఏడీ/జేడీలు సభ్యులుగా ఉండాలని సూచించింది. వర్సిటీ వీసీల నియామకంలోనూ రిటైర్డ్ చీఫ్‌సెక్రటరీ, యూజీసీ నామిని, ముగ్గురు రిటైర్డ్ వీసీలతో సెర్చ్ కమిటీద్వారా ఎంపిక చేయాలని తెలిపింది. ఈసీ సమావేశాలన్నీ వర్సిటీ ప్రాంగణంలోనే నిర్వహించాలని, వర్సిటీ కీలకనిర్ణయాలను అధికార యంత్రాంగం నిర్దేశించొద్దని ప్రతిపాదించింది. వర్సిటీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు చేసి, రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని తమ ప్రతిపాదనల్లో సూచించింది. లింగ్డో కమిటీ సిఫారసుల మేరకు విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించాలని కమిషన్ సూచించింది. యూనివర్సిటీలు, కాలేజీల్లో ఎన్నికలను నిర్వహించాలని ప్రతిపాదించింది. రాష్ట్రబడ్జెట్లో విద్యా రంగానికి కనీసం 18 శాతం నిధులు కేటాయించాలని పేర్కొంది. స్కూళ్లు, విద్యా సంస్థల ర్యాంకింగులు, విద్యార్థుల సామర్థ్య అంచనాల కోసంపనిచేసే స్వతంత్రఅత్యున్నత సంస్థ తెలంగాణ ఎడ్యుకేషన్ స్టాండర్డ్ అథారిటీ (టిఈఎస్ఏ(టేసా)) ఏర్పాటుచేయాలని కమిషన్ సిఫారసుచేసింది. విశ్వవిద్యాలయాలు, డిగ్రీకాలేజీల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని, సూచించింది. యూనివర్సిటీల్లో 80 శాతం టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తమ నివేదికలో పేర్కొంది. రాష్ట్రంలోని కేవలం 13.9 శాతం డిగ్రీ కాలేజీలకు మాత్రమే న్యాక్ గ్రేడ్ గుర్తింపు ఉందని నివేదికలో పేర్కొంది.

# ఇంగ్లీషు మీడియంలోనే విద్యాబోధన

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నేపథ్యంలో తెలంగాణ అస్థిత్వం వ్యక్తమయ్యేలా నూతన విద్యా విధానాన్ని రూపొందించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. అందులో భాగంగానే కొత్తగా తెలంగాణ విద్యా విధానం పేరుతో కొత్త విద్యా విధానానికి రూపకల్పనకు సిద్ధమైంది. ఇందుకోసం ఇప్పటికే తెలంగాణ విద్య కమిషన్‌కు సిఫారసులు చేయాలని సూచించగా తెలంగాణ విద్యా విధానం రూపొందించడంకోసం ప్రత్యేకంగా 10మందితో కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోను జారీచేసింది. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి కేశవరావు నేతృత్వంలో ఈ కమిటీని ఏర్పాటు చేసింది రాష్ట్ర సర్కార్. ఇప్పటికే ఈకమిటీ తన పనిని ప్రారంభించగా మరికొద్ది రోజుల్లో తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. అయితే ఇంతకంటే ముందుగానే తెలంగాణ విద్యా కమిషన్ ఎడ్యుకేషన్ పాలసీ ఇన్ తెలంగాణ అనే పేరుతో ప్రభుత్వానికి పలు సిఫారసులు చేసింది. విద్యా కమిషన్ సమర్పించిన సిఫారసులతోపాటు, తెలంగాణ విద్యా విధానం కోసం ఏర్పాటు చేసిన కమిటీ చేసే ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలో కొత్తగా తెలంగాణ విద్యా విధానాన్ని రూపొందించనున్నారు. అయితే ఈ కొత్త విద్యావిధానం 2027-28నుంచి అమలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంటర్ వార్షిక పరీక్షలు కొనసాగుతుండగా మార్చి 14 నుంచి ఎస్ఎస్‌సి పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్, పీజీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు జరగనున్నాయి. జూన్ 1నుంచి 2026-27 విద్యాసంవత్సరం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి నివేదికను సమర్పించడం దానిని అసెంబ్లీలో చర్చించడం, ఆ తరువాత అమలు కోసం చట్టంచేయడం జరగాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ మొత్తం జూన్ 1నాటికి పూర్తయ్యే అవకాశాలు లేనందున వచ్చే ఏడాది అంటే 2027-28 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలో నూతన తెలంగాణ విద్యా విధానం అమలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ విద్యా కమిషన్ నూతన విద్యా విధానం కోసం పలు సిఫారసులు చేసింది. విద్యా కమిషన్ తాను రూపొందించిన 434 సిఫారసులతో నివేదికను రూపొందించి ఈ నెల 26న గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించింది. తెలంగాణ విద్యాకమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ నేతృత్వంలోని కమిటీ సభ్యులు ఇందుకు సంబంధించిన నివేదికను ప్రభుత్వానికిసమర్పించారు. విద్యార్థి కేంద్రంగా తెలంగాణ విద్యావిధానం ఉండాలని, త్రిభాషా విధానం అమలు చేయాలని, ఇంగ్లీష్ మీడియంలోనే బోధన ఉండాలని, విద్యారంగానికి బడ్జెట్‌లో 18 శాతం



నిధులను కేటాయించాలనిపేర్కొంటూ 434 రికమండేషన్స్‌ను తెలంగాణ విద్యాకమిషన్ ప్రభుత్వానికి సమర్పించింది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పర్యటించి పలువిద్యాసంస్థలను పరిశీలించింది. 6 రాష్ట్రాలు, అమెరికా, వియత్నాం, మలేషియా వంటి దేశాల్లోనూ పర్యటించిపలుదేశాల్లో అమలు జరుగుతున్నవిద్యా విధానాలను పరిశీలించి, అధ్యయనం చేసిన అనంతరం తెలంగాణ నూతన విద్యా విధానం కోసం 434 సిఫారసులను చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రీప్రైమరీని అమలు చేయాలని, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయాలని, ప్రతి స్కూల్‌లో 1500 మందికి తగ్గకుండా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో తెలుగు/ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ మూడు భాషల విధానాన్ని ఒకటో తరగతి నుంచే అమలు చేయాలని కమిషన్ సూచించింది. సర్కారు బడుల్లో అడ్మిషన్లు పెంచేందుకు, కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దేందుకు అన్ని గవర్నమెంట్‌స్కూల్స్‌లోనూ ప్రీ ప్రైమరీ క్లాసులైన నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలను ప్రారంభించాలని కమిషన్ సూచించింది. సర్కారు బడుల్లో 1వ తరగతిలో అడ్మిషన్లు 26శాతమే జరుగుతున్నాయని, మిగిలిన 74శాతం ప్రైవేటు స్కూల్స్‌లోనే జరుగుతున్నాయని పేర్కొంది. చదవడం, రాయడం వచ్చే విద్యార్థులు కేవలం 6.3 శాతమే ఉంటున్నారని తెలిపింది. రాష్ట్రంలో 1920స్కూల్స్‌లో జీరోఎన్‌రోల్‌మెంట్ అయిందని తెలిపింది. రాష్ట్రంలో 82 శాతం ప్రైమరీ స్కూళ్లలో మల్టీ గ్రేడ్ టీచింగ్ కొనసాగుతుందని, 36శాతం బడుల్లో ఒక్కరే టీచర్ కొనసాగుతున్నారని పేర్కొంది. ఊరికో చిన్నచిన్న బడులు కాకుండా అన్ని సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని సూచించింది. వాటిల్లో నర్సరీనుంచి 12వ తరగతి వరకు విద్యార్థులందరూ ఒకే ప్రాంగణంలో ఉంటారు. ఇలాంటి స్కూళ్లను ఏటా 400 చొప్పున ఐదేండ్లలో రెండువేల స్కూళ్లను ఏర్పాటుచేయాలని పేర్కొన్నది. ప్రతిస్కూల్‌లోనూ 1,500 అడ్మిషన్లు కల్పించాలని సూచించింది. ఈస్కూళ్లకు పిల్లలను రప్పించేందుకు బస్ సౌకర్యం కల్పించడంతోపాటు విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని ప్రతిపాదించింది. ప్రభుత్వ స్కూల్స్‌లో నియమించబడే ఉపాధ్యాయుల అర్హతల్లోనూ కమిషన్ మార్పులు సూచించింది. డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ (డీఈడీ)కోర్సును పూర్తిగా ఎత్తేయాలనిపేర్కొన్నది. టీచర్ పోస్టుకు పోటీపడాలంటే డిగ్రీతో పాటు బీఈడీ ఖచ్చితంగా ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. ఇంటర్మీడియెట్ వ్యవస్థను స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేయాలని ప్రతి పాదించింది. ఐటీఐలను, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి అనుబంధంగా మార్చాలని ప్రతిపాదించింది. ఇంటర్మీడియట్‌ను ప్రత్యేకవిభాగంగా కాకుండా స్కూల్ ఎడ్యుకేషన్‌లో కలిపేయాలని నివేదికలో సూచించింది. ఇంటర్మీడియట్‌ను స్కూల్ ఎడ్యుకేషన్‌లో 11,12వ తరగతులుగా కొనసాగించాలని సూచించింది. విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి పెంచుతున్న ఎప్‌సెట్ ప్రవేశ పరీక్షను రద్దుచేయాలని కమిషన్ ప్రతిపాదించింది. దానికి బదులుగా ఇంటర్మీడియట్‌లో వచ్చినమార్కుల ఆధారంగానే ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో సీట్లుకేటాయించాలని స్పష్టంచేసింది. 10వ తరగతిలో, 12వ తరగతుల్లో మాత్రమే పబ్లిక్‌పరీక్షలు నిర్వహించాలని, 11వ తరగతి బోర్డుపరీక్షను రద్దుచేయాలని సూచించింది. స్కూల్, ఇంటర్‌స్థాయిల్లో పాస్ మార్కులను ప్రస్తుతమున్న 35శాతం నుంచి 45 శాతానికి పెంచాలని సూచించింది. డిగ్రీ, పీజీ కోర్సుల్లో క్వాలిటీ పెంచేందుకు ఉత్తీర్ణత శాతాన్ని50 శాతానికి పెంచాలని సిఫారసు చేసింది. సర్కారుడిగ్రీ కాలేజీలను బలోపేతం చేయాలని, ప్రతి కాలేజీకి అనుబంధంగా 200 మందితో ఒక సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నది. ప్రైవేట్ స్కూల్స్‌లో వసూలు చేస్తున్న ఫీజులకు నియంత్రణ ఉండేలా సిఫారసులు చేసింది. జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లను నియంత్రించేలా చట్టాల్లో సవరణలు చేయాలని సూచించింది. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు చట్టబద్ధమైన ఫీజుల నియంత్రణ కమిషన్‌ను ఏర్పాటుచేయాలని ప్రతిపాదించింది. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉన్నవసతులు, లొకేషన్ ఆధారంగా వాటిని 5,6 రకాలుగా విభజించి ఫీజుల నిర్ణయం జరగాలని సూచించింది. ప్రభుత్వ టీచర్లకు ఆటోమేటిక్ ప్రమోషన్లు ఉండొద్దని కమిషన్ సూచించింది. కేవలం ఉపాధ్యాయుల పనితీరు ఆధారంగానే ప్రమోషన్లు ఇవ్వాలనిపేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. గ్రేటర్ హైదరాబాద్‌లోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మాత్రంమూడు చొప్పున ఏర్పాటు చేస్తూ.. ఇతర జిల్లాల్లో ఒక్కొక్కటి ఏర్పాటు చేయాలని విద్యా కమిషన్ సూచించింది. విద్యాప్రమాణాలు, సిబ్బంది నియామకం, మౌలికవసతులను పర్యవేక్షించేందుకు ఈ స్కూల్ డిస్ట్రిక్ట్ బోర్డులు కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉండాలని సిఫారసు చేసింది. మధ్యాహ్న భోజనాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు వర్తింప చేయాలని, అదనంగా రూ.50కోట్లు కేటాయించాలని పేర్కొన్నది. బడుల్లో వంటచేసే మహిళలకు వారానికి ఒకసారి చెల్లింపులు చేయాలని, మధ్యాహ్న భోజనం అంచనాలు, ప్రపోజల్స్, చెల్లింపుల కోసం సమగ్ర సాఫ్ట్‌ను వేరుగా నియమించాలని సూచించింది. కమిషన్ ఇప్పటికే తెలంగాణ ప్రైవేటుస్కూళ్లు, జూనియర్ కాలేజీల ఫీజునియంత్రణ, పర్యవేక్షణ ముసాయిదాబిల్లు 2026నుసిద్ధం చేసినట్టు తెలిపింది. ●

---

తమిళనాడు

# నాలుగు స్తంభాలాట!

**ఎ.వి.వి ప్రసాద్**

తమిళ రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. ఏ ఎన్నికలు జరిగినా దక్షిణాదిలో అందరి దృష్టి తమిళనాడు పైనే పడుతూంటుంది. ద్రవిడ భావజాలంతో వటవృక్షాల్లా ఎదిగిన రెండు ప్రాంతీయ పార్టీలు డిఎంకె, అన్నాడిఎంకె మధ్యనే ఇంతకాలం పోరు నడవగా, ఇప్పుడది బహుముఖ పోరుగా మారడంతో అందరిలో మరింత ఆసక్తి పెరిగింది. ఆ రెండు ప్రాంతీయ పార్టీలతోపాటు కాంగ్రెస్, బిజెపిలు కూడా రంగంలో ఉన్నావాటి ఉనికి నామ మాత్ర మే. డిఎంకె పంచన కాంగ్రెస్, అన్నాడిఎంకె నీడలో బిజెపి పబ్బం గడుపుకొంటున్నాయి. అయితే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమిళ రాజకీయాల్లో కూడా ఈసారి అనేకమార్పులు చోటు చేసుకుంటున్నాయి. వరుసగా రెండోసారి అధికారంలోకి రావడానికి కరుణానిధి తనయుడైన స్టాలిన్ పావులు కదుపుతుండగా, పోయిన ప్రాభవాన్ని తిరిగి పొందడానికి అన్నాడి ఎంకె వ్యూహాలు రచిస్తోంది. ఈ రెండింటికి సమాంతరంగా సినీ హీరో విజయ్ నాయకత్వంలోని టివికె ముందుకు దూకుతుంటే, కొత్తగా శశికళ నాయకత్వంలో మరో పార్టీ గతవారం (24, ఫిబ్రవరి) చిగురించడంతో రాజకీయం రసకందాయంలో పడింది. మరోఆసక్తికర పరిణామంకూడా గతవారం సంభవించింది. అన్నాడి ఎంకెలో కీలక నేతగా ఎదిగి, మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి బాధ్యతలు కూడా చేపట్టిన ఒ.పన్నీర్ సెల్వం మాతృసంస్థను వదిలి డిఎంకెలో చేరడం అందరినీ మరింత ఆశ్చర్యానికి గురిచేసింది. జయలలిత మరణానంతర పరిణామాల్లో అన్నాడిఎంకె చాలా బలహీనపడిందనే చెప్పాలి. జయలలితకు ఆంతరంగికురాలిగా, నెచ్చెలిగా పేరుపొందిన శశికళ, అత్యంత విధేయుడుగా ముద్ర పడిన పన్నీర్ సెల్వం పార్టీని చెరో పక్కకులాగడంతో మరో మాజీ ముఖ్యమంత్రి పళనిసామి చక్రంతిప్పడం ఆరంభించారు. ఫలితంగా శశికళ, పన్నీర్ సెల్వం పార్టీకి దూరమయ్యారు. దానితో అన్నాడిఎంకె చాలా బలహీనపడింది. ఇంత జరిగినా గత అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకెకు 37శాతం ఓట్లు రాగా, అన్నాడిఎంకెకు 33 శాతం వచ్చాయి. అంటే ప్రజాదరణలో 'రెండాకుల' పార్టీ ఇంకా బలంగానే ఉన్నదని పించింది. ఆ ఎన్నికల్లో పళనిసామి, పన్నీర్ సెల్వం కలిసే పార్టీని నడిపించారు. మూడు సార్లు ముఖ్యమంత్రి అయినా, పన్నీర్ సెల్వంకు 'సొంత బలం' తక్కువే. ఆయనను సిఎం పదవి వరించింది కూడా కాకతాళీయంగానే. ప్రజాదరణలో కంటే 'అమ్మ విధేయత'లో ముందున్న పన్నీర్ సెల్వం జయలలిత జైలుపాలైన రెండు పర్యాయాలు ఆమె స్థానంలో ముఖ్యమంత్రి అయితే, మూడోసారి జయలలిత



శశికళ

మరణం తర్వాత ఆకుర్చీలో కూర్చొన్నారు. ఇలా మూడుసార్లు కూడా జయలలిత కారణంగానే ఆయన సిఎం పదవిని అధిష్ఠించారు. అప్పటికే పార్టీలో మరో కీలక నేత అయిన పళనిసామి తో విభేదాలు రావడం, శశికళ మద్దతు పళనిసామికే లభించడం, తదనంతర పరిణామాలలో పన్నీర్ సెల్వం పార్టీనుంచి బహిష్కరణ( 2022)కు గురికావడం అన్నాడిఎంకె పార్టీని మరింతగాబలహీనపరిచాయి. ఎమ్మెల్యే అయిన నాలుగు నెలలకే 2001లో తొలిసారి సిఎంఅయిన పన్నీర్ సెల్వం మూడు సార్లు కూడా ఆ పదవిలో పూర్తి కాలం కొనసాగలేకపోయారు. 2016లో జయ మరణానంతరం పార్టీలో చక్రం తిప్పిన శశికళ పన్నీర్ కంటే పళనిసామికే ప్రాధాన్యంఇవ్వడంతో పన్నీర్ అప్పటినుంచే డిఎంకెకు సన్నిహితమవుతూవచ్చి 2022లో పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. తర్వాత తనదే అసలైన అన్నాడిఎంకె అని ప్రకటించుకొన్నారు గానీ గత లోక్‌సభ ఎన్నికల్లో ఆయన వర్గానికి ఎలాంటి ఆదరణ లభించకపోవడంతో వెనక్కి తగ్గి, ఇప్పుడు ఏకంగా డిఎంకెతో చేతులు కలిపారు. అయితే శశికళ కూడా జయలలిత మరణానంతరం ఎక్కువ కాలం ఆధిపత్యం చెలాయించలేకపోయారు. చివరికి ఆమె కూడా అన్నాడిఎంకె నుంచి బహిష్కృతురాలై, ఆపార్టీని నామరూపాలు లేకుండా చేస్తానని శపథం చేసి, గతవారం కొత్తపార్టీని ప్రారంభించారు. దీనితో ఈసారి నాలుగు పార్టీల పోరు అనివార్యంగా కనిపిస్తోంది. జయలలిత మరణానంతరం అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్లి విడుదలైన శశికళ కొంత కాలం నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇక ఆమె రాజకీయాల్లోకి రారనే అంతా అనుకున్నారు. అయితేఅనూహ్యంగా గతవారం ఆమె కొత్త పార్టీని ప్రకటించడంతో రాజకీయ సమీకరణాలు తిరిగి మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఆమె మేనల్లుడు టిటివిదినకరన్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఓపార్టీ ఉంది. కానీ ఆమె ఆ పార్టీలో లేకుండా సొంత పార్టీ పెట్టడంతో ఓట్ల చీలిక భారీగా ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. పన్నీర్, శశికళ కొంత శాతం ఓట్లు చీల్చితే అన్నాడిఎంకె మరింత బలహీనమవుతుంది. దానివల్ల ప్రయోజనం డిఎంకెకే కలుగుతుంది. పార్టీ పెట్టినంత మాత్రాన సొంత బలంతో అధికారంలోకి వచ్చే అవకాశం శశికళకు లేదు. కొద్దిశాతం ఓట్లు చీల్చడానికి మాత్రమే ఆమెపార్టీ ఉపయోగపడవచ్చు. పన్నీర్ సెల్వం నేరుగా వెళ్లి డిఎంకెలో చేరడం, శశికళ సొంత పార్టీ పెట్టడం వల్ల డిఎంకె ఓటుబ్యాంకు మరింత పెరగవచ్చు. అంటే స్టాలిన్ బలపడడానికి వారిద్దరూయథాశక్తి ప్రయత్నిస్తున్నారని అర్థంచేసుకోవాలి. అన్నాడి ఎంకె లో ప్రధాన ఓటుబ్యాంకు అయిన దేవర్ సామాజిక వర్గానికి చెందిన సెంగొట్టియన్ కొద్ది నెలల క్రితమే మాతృసంస్థను వదిలి విజయ్ టివికెలో చేరారు. ఆ సామాజిక వర్గానికే చెందిన పన్నీర్ సెల్వం డిఎంకెలో చేరారు. అంటే అన్నాడిఎంకె ఓటుబ్యాంకుకు ఈసారి పెద్ద గండే పడవచ్చు. అయితే శశికళ మద్దతు పరోక్షంగా డిఎంకెకా, లేక విజయ్ పార్టీకా అన్నది ఇంకా తేలవలసి ఉంది. ఏది ఏమైనా ఈ సారి రెండు పార్టీల పోరు కాస్తా నాలుగు స్తంభాలాటగా మారినట్లు కనిపిస్తోంది. రెండు ద్రవిడ పార్టీలతో పాటు విజయ్, శశికళ పార్టీలు కూడా తమ భవిష్యత్తును తేల్చుకోనున్నాయి. ●

---

ఇరాన్

# మండిపోతున్న మధ్యప్రాచ్యం

**గన్ని మోహన్**

మధ్యప్రాచ్యం మండిపోతోంది. అనుకున్నట్లుగానే అమెరికా ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు ప్రారంభించాయి. అణు ఒప్పందంపై దారికిరాలేదన్న అమెరికా ఇరాన్‌ను తుదముట్టించే సన్నాహాలు ముమ్మరం చేసింది. ఇరాన్ చుట్టూ భారీనౌకలు నిలిపిన అమెరికా అటు మిత్రదేశం ఇజ్రాయెల్ సాయంతో మొత్తం దాడులు చేపట్టింది. అణ్వాయుధాలు వీడటమా లేక ప్రాణత్యాగం చేయడమా అన్నది ఇరాన్ పాలకులు నిర్ణయించుకోవాలని హెచ్చరించిన ట్రంప్ ముందుగా ఇరాన్ మతపెద్ద అయతుల్లా ఖమైనీ నివాసాన్నే టార్గెట్‌చేసింది. ఇప్పుడు మధ్యప్రాచ్యంలోని ఇరాన్ పరిసర దేశాలు కూడా అమెరికా దాడులతో అప్రమత్తం అయ్యాయి. గగనతలాలను మూసివేసాయి. వాటిలో ఇరాన్‌తోపాటు ఇరాక్, యుఎఇ, కువైట్, బహ్రెయిన్, జోర్డాన్ వంటి దేశాలు కూడా గగనతలాలను మూసివేయడంతో ఇప్పుడు ఇరాన్‌దాడులు అమెరికా మిత్రదేశాల్లో ఏర్పాటు చేసుకున్న స్థావరాలపైనే ఫోకస్ పెంచి 70 క్షిపణులతో ముమ్మరదాడులు చేస్తోంది. దాడులు ముందే ఊహించిన ఇరాన్ కూడా ఖమైనీ, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాఇన్‌లను సురక్షిత స్థావరాలకు తరలించవేసింది. అయితే ఇప్పటికే సముద్రజలాల్లో మొహరించిన అబ్రహాం లింకన్ నౌకనుంచే క్షిపణులు ప్రయోగిస్తున్న అమెరికా టెహ్రాన్ నగరంలోని 30 ప్రాంతాలను టార్గెట్‌చేసి క్షిపణులతో దాడులు చేస్తోంది. అణ్వాయుధాల తయారీ చేస్తున్న ఇరాన్‌కు ఇదే గుణపాఠం అని తమ మాట వినకపోతే ఇరాన్‌ను భూప్రపంచంపైనే లేకుండా చేస్తామని హెచ్చరికలు చేయడం చూస్తుంటే ఇరాన్‌ను సమూలంగా నాశనంచేయాలన్న టార్గెట్ కనిపిస్తోంది. అమెరికా ఇరాన్ పరిసర దేశాల్లో ఉన్న తమ దేశ ఎంబసీలను మూసివేయడంతోపాటు పౌరులను వెంటనే వీడి వచ్చేయాలని కూడా ఆదేశాలు జారీచేసింది. ఇరాన్ సైతం తనకున్న స్థాయిలో ధీటుగా స్పందించడంచూస్తుంటే అమెరికా ఇజ్రాయెల్‌ల నేతృత్వంలో మూడో ప్రపంచ యుద్ధం వచ్చేసిందనిపిస్తోంది. ఓపక్క ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ఇప్పటికీ చల్లారలేదు. వెనిజులా అధ్యక్ష దంపతులను నిర్బంధించడం, మెక్సికోలో మాఫియా డాన్‌ల అంతం వంటి సంఘటనలు అన్నీ కూడా అమెరికా వత్తాసుతోనే జరిగాయన్నది నిర్వివాదాంశం. దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ తమ దేశంలో అత్యవసర పరిస్థితిని సైతం ప్రకటించిందంటే ఈయుద్ధం ఇప్పట్లో ముగిసేటట్లు కనిపించడంలేదు. ఈ రాజ్యాల యుద్ధకాంక్షలో అమాయక పౌరులు సమిధలైపోతున్నారు. అమెరికా దాడులకు ముందే ఇజ్రాయెల్ తన దాడులు ముమ్మరం చేయడం చూస్తుంటే అమెరికా కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు కనిపిస్తోంది. తమ దేశానికి వ్యతిరేకంగాను, అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇరాన్ ప్రపంచంలో దుష్ప్రచారం చేస్తోందని ఇకపై ఎంత మాత్రం సహించబోమని చెపుతూ ట్రంప్ ముందు ఇరాన్ రాజధాని లక్ష్యంగా దాడులు ప్రేరేపించడంతో



ఇరాన్

ఇరాన్‌లో అణుస్థావరాలపైనే దళాలు దృష్టికేంద్రీకరించాయి. వీటిని ధ్వంసం చేయాలనుకున్నా ఎదురయ్యే తదనంతర పరిణామాలపైనే ఇప్పుడు ఇరాన్ పౌరుల్లో సర్వత్రా భయాందోళనలువ్యక్తం అవుతున్నాయి. ఇరాన్ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదిస్తామని బయట ఉద్రిక్తంగా ఉందని, ఇళ్లనుంచి బయటకు రావద్దంటూ అగ్రరాజ్యం అధ్యక్షుడు చేసిన సూచనలు చూస్తుంటే ఇరాన్‌ను ఆమూలాగ్రం మట్టుబెట్టాలన్న లక్ష్యమే కనిపిస్తోంది. ఇజ్రాయెల్ అయితే 'లయన్స్ రోర్' పేరిట ఆపరేషన్‌ను చేపట్టింది. అమెరికా అయితే ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ పేరిట ఈ దాడులు ప్రారంభించింది. అయితే ఇరాన్‌పై దాడులప్రతిఘటనకు ఆదేశానికి ఉన్న మిత్రదేశాలు కలిసిరాలేదు. ఒంటరిగానేఎదుర్కొంటోంది. అమెరికా, ఇజ్రాయెల్ దళాల సామర్థ్యంతో పోలిస్తే ఇరాన్ సైనిక రక్షణ సామర్థ్యం కూడా తక్కువే. అందుకే అణ్వాయుధతయారీపై ఫోకస్ పెంచిందని అమెరికా అనుమానం. శాంతిని కోరుకుంటామని, యుద్ధం అనివార్యం అవుతున్నదని చెపుతున్న ట్రంప్ ఓ పక్క చర్చల పేరిట ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకోవాలనిచూసినా ఇరాన్ పెడచెవిన పెట్టిందనే చెప్పాలి. ఇప్పుడు గల్ఫ్‌దేశాల కూటమి నుంచి కూడా ఇరాన్‌కు చుక్కెదురు కావడంతో ఆ దేశాల్లోని అమెరికా మిలిటరీ స్థావరాలనే లక్ష్యంగా ఎంచుకుని దాడులు చేసింది. ఈ దాడులు ఎన్ని రోజులు, ఎన్ని సంవత్సరాలు కొనసాగుతాయోనని ప్రపంచ దేశాల ప్రజలు భీతిల్లిపోతున్నారు. శరణార్థులు పెరిగే అవకాశం ఉంది. ఏ దేశం సురక్షితమో ఇరాన్ ప్రజలు ఆదేశాలకు వెళ్లడం ఖాయం అన్నది ఇప్పుడున్న పరిస్థితులు తెలుపుతున్నాయి. ఈ భౌగోళిక ఉద్రిక్తతలు ఇతర దేశాల వాణిజ్య రంగంపైనా తీవ్రస్థాయి ప్రభావం చూపిస్తాయి. నోబెల్ శాంతి కోసం తహతహలాడిన ట్రంప్ ఇప్పుడు యుద్ధ కాంక్షతో నిలువెల్లా రగిలిపోతున్నారు. పదవిలోకి వచ్చినప్పటి నుంచీ ప్రపంచ దేశాల మధ్య అశాంతిని రెచ్చగొట్టారని, ఇరాన్ అందుకు ధీటుగా స్పందిస్తుందంటూ ఇరాన్ మతపెద్ద ఖమైనీ ప్రకటించినా అగ్రరాజ్యం యుద్ధకాంక్ష ముందు అవేమీ నిలబడలేదు. నయాన్నో భయాన్నో ప్రపంచ దేశాలను తన దారికి తెచ్చుకోవాలనుకుంటున్న అమెరికా ఈ యుద్ధ కార్యాచరణతో తన లక్ష్యాలు సాధించుకోవాలని చూస్తోంది. ఇరాన్ సైన్యం వెంటనే లొంగిపోవాలని ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్న నంబర్‌వన్ దేశంగా ఇరాన్ మారిందని ప్రకటించిన ట్రంప్ ఇరాన్‌ను మొత్తం తన అధీనంలోకి తెచ్చుకునే యుద్ధకార్యాచరణను ముమ్మరం చేసారు. మరోపక్క మిత్రదేశం కూడా యుద్ధం మీరు ప్రారంభించారు మేం ముగింపు నిస్తామంటూ ప్రకటించడం చూస్తుంటే అమెరికా దాని మిత్రదేశాలు మొత్తంగా ఇరాన్‌పై ముప్పేట దాడికి దిగాయని తెలుస్తోంది. ఏది ఎలా ఉన్నా ఇపుడు మధ్యప్రాచ్యం మొత్తం క్షిపణి దాడులతో అట్టుడికిపోతోంది. ఇందుకు ముగింపు ఎక్కడ ఉందో, ఆ ముగింపు ఎలా ఉంటుందో కూడా కాలమే నిర్ణయించగలదు. ●

---

# ప్రజారవాణాకు పట్టుకొమ్మ స్త్రీశక్తి పథకం

**పిల్లా తిరుపతిరావు**

ప్రాక్తన మానవుడు తొలుత సంచార జీవి. ఎంతటి సుదూర ప్రయాణాన్నైనా నడకతోనే సాగించేవాడు. తదనంతరం ఎన్నో వేల సంవత్సరాలకు స్థిరనివాసం ఏర్పరచుకున్నాడు. ఈ పరిణామ క్రమంలోనే చక్రం తయారైంది. బండి నిర్మితమైంది. కాలగమనంలో ఇదే యంత్రంగా మారింది. యాంత్రిక యుగంలో మానవుడు సుఖవంతంగా జీవించాడు. ఈదశలోనే తన మేధో సంపత్తితో మరిన్ని సాధనాలు సృష్టించుకున్నాడు. ఒకచోటు నుంచి మరొక చోటుకు వెళ్ళేందుకుగాను అనేక యాంత్రిక వాహనాలను రూపొందించుకున్నాడు. అవి మానవుని రవాణా అవసరాలను చక్కగా తీర్చాయి. ఐతే ఆధునిక మానవునికి కూడా కూడు, గూడు, గుడ్డతో పాటు రవాణా ప్రాథమిక అవసరమైంది. ప్రయాణాలు, సరుకు రవాణాలు లేకుండా మనిషి బ్రతకడం కష్టమైంది. ప్రయాణమనేది ప్రజా జీవన సరళిలో కీలకపాత్ర పోషిస్తూ, చివరికి ఆత్మ గౌరవ సూచికయ్యింది. 1932లో అప్పటి నిజాం ప్రభుత్వం 27 బస్సులు, 166 మంది కార్మికులు, 3 డిపోలతో రోడ్డు రవాణా వ్యవస్థను ఆరంభించింది. 11 జనవరి 1958లో కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు రవాణాను జాతీయం చేయగా ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థఆవిర్భవించింది. మొదట ఇది కొన్ని పట్టణాలకే పరిమితమైంది. చాలా ప్రాంతాల్లో ప్రైవేటు యాజమాన్యాలే బస్సులను నడిపాయి. ఈ ప్రైవేట్ బస్సు రవాణా వ్యవస్థ 1987-88 వరకు ఉంది. అప్పటి ఎన్టీఆర్ ప్రభుత్వం అంతర రాష్ట్రసర్వీసులు తప్ప, మిగతా ప్రైవేట్ బస్సు రవాణాను పూర్తిగా రద్దు చేసింది. ఈ క్రమంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా ఎ.పి.ఎస్.ఆర్.టి.సి విస్తరించింది. ఈ సంస్థ ఆవిర్భావంతో ప్రజలకు కారుచౌకగా, సురక్షితమైన రవాణా సౌకర్యాలు లభించాయి. అప్పటికే ప్రైవేటు యాజమాన్యాల క్రింద పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు ఆర్టీసీలో పెద్ద యెత్తున ఉపాధి దొరికింది. ఇది ఆనాడు ఒక సంచలనమైన పాలనా నిర్ణయం. తదనంతరం ఈ సంస్థ కొన్ని దశాబ్దాలు పాటు ఏకచక్రాధిపత్యం వహించి ప్రజలకు గొప్ప సేవలను అందించింది. ఐతే ఈ సంస్థను తర్వాత పాలనలోకి వచ్చిన పలు ప్రభుత్వాలు బలహీనపరిచాయి. ఆర్థికపరమైన తోడ్పాటు అందివ్వకపోవడంతో సంస్థ ప్రగతి పథంలో నడవలేకపోయింది. వివిధ రాయితీలకు సంబంధించిన రావలసిన బకాయిలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు తిరిగి చెల్లించకపోవడంతో సంస్థ నష్టాల్లోకి కూరుకుపోయింది. రెండు దశాబ్దాల కాలంగా చూస్తే, రాష్ట్రంలో ప్రజారవాణా పట్టు కోల్పోయింది. ప్రజలకు చౌకగా రవాణాను అందించాల్సిన ప్రభుత్వం ముఖం చాటేసింది. ప్రైవేటు రవాణాకు బారులుతెరవడంతో ప్రజారవాణా సరిగ్గా అందక ప్రజలు అగచాట్లు పడ్డారు. రాష్ట్ర రవాణా శాఖలో కొత్త బస్సులు కొనుగోలు లేకపోవడం, పలు గ్రామీణ సర్వీసులను నిలిపివేయడం, ఉద్యోగుల సంక్షేమానికి తగు సంస్కరణలు చేపట్టకపోవడం మొదలగు అంశాలు సంస్థను క్రమేపీ నిర్వీర్యం చేశాయి. ఈరోజు ఎక్కువగా చిన్న, పెద్ద పట్టణాల మధ్యపరిమితమై బస్సులు నడుస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోనైతే సర్వీసులను క్రమక్రమంగా తగ్గించేసారు. ఉదా: ఒకప్పుడు పది సర్వీసులు ఉన్న రూట్‌లో నేడు కేవలం ఒకటో రెండో నడపడమే కష్టమోతున్నది. ఇప్పుడు ప్రతి ఊరినుంచి ఆటో రవాణా అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేట్ లేక, తమ సర్వీసులను అనివార్యంగా నిలుపుదల చేసింది. అందువల్ల ప్రజలకు అందవలసిన ప్రజారవాణా ప్రియమైపోయింది. పల్లెల నుంచి ఆటోల్లో జనం కిక్కిరిసి, వ్రేళాడి ప్రయాణం చేసే పరిస్థితి దాపురించింది. ఒకప్పుడు బస్సుల్లో హాయిగా ప్రయాణం చేసిన ప్రజలు నేడు ఆటోల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదే కాకుండా దూరప్రాంతాలకు పోయేవారు పలు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో అధిక ధరలకు ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది. వయోవృద్ధులు, రోగులు, స్త్రీలు, చిన్నపిల్లలు రాత్రి ప్రయాణాల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఐతే ప్రైవేట్ ట్రావెల్స్ మాత్రం తమ బస్సుల్లో వివిధ సౌకర్యాల పేరిట ప్రయాణికుల నుండి విపరీతం




గా డబ్బులు గుంజేస్తున్నారు. పండుగ సీజన్ లోనేతే ప్రయాణ ఛార్జీలు మరింత అధికమయ్యాయి. ఎన్ని సౌకర్యాలు కల్పించినప్పటికీ, ప్రైవేటు బస్సు ప్రయాణమైతే సురక్షితం కాదు. వేగంతో పోటీపడి సదరు బస్సుల ప్రయాణం సాగుతుంది. బస్సుల నిర్వహణ కూడా అంతంత మాత్రమే. ఆయా బస్సులకు ఉండవలసిన కనీస అనుమతులు ఉండవు. రవాణాశాఖ నుంచి ఎప్పటికప్పుడు రెన్యువల్స్ చేసుకోరు. నేడు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులే ఎక్కువగా ప్రమాదాలకు గురౌతున్నాయి. వివిధ రకాల లగ్జరీ బస్సులు తరచూ మంటల్లో చిక్కుకునిఆహుతయ్యే సందర్భాలను చూస్తున్నాం. ఇలాంటి అల్లకల్లోల పరిస్థితుల్లో ఉన్న ప్రజారవాణాను చక్కదిద్దేందుకుగాను నేటి పాలకులు స్త్రీశక్తి పథకాన్ని తీసుకొచ్చారు. ఇది ఆంధ్రప్రదేశ్ మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ పథకం. ఇది 2025 ఆగస్టు 15న ఆరంభమైంది. ఈ పథకంవల్ల ఆర్టీసీ కాంప్లెక్స్‌లు, బస్ స్టేషన్లు, బస్సులు మహిళా ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. పట్టణాల్లో బజార్లు సందడిగా కళకళలాడుతున్నాయి. గుడులుగోపురాలైతే స్త్రీలతో కిక్కిరిసిపోతున్నాయి. గత కొన్నేళ్లుగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణీకులు లేక సంస్థపలు బస్సు సర్వీసులను రద్దుచేసింది. దీనికి భిన్నంగా నేడు మహిళా ప్రయాణికులతో ఆర్టీసీ జవజీవాలు నింపుకుంది. చక్కని ప్రజారవాణా స్త్రీలకు ఉచితంగా అందుతున్నది. ఇదే కాకుండా అదనంగా దివ్యాంగులకు కూడా పూర్తిఉచిత బస్సు ప్రయాణాన్ని త్వరలో అందించడానికి ప్రభుత్వం పూనుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్స్ ఉచితంగా ప్రయాణించేందుకు వీలుగా ఈ పథకాన్ని ప్రభుత్వం రూపొందించింది. ఇది మహిళల చలనశీలత, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించే ఒకానొక సానుకూల నిర్ణయం. వర్గభేదం లేకుండా రాష్ట్ర మహిళలందరికీ వర్తిస్తున్న ఏకైక పథకం స్త్రీశక్తి. ఈ పథకం వర్తించే బస్సులలో ఏదేని గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు) చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ పథకం వల్ల మహిళల దైనందిన ప్రయాణ అవసరాలు తీరుతాయి. చదువు, ఉద్యోగం, షాపింగుకు వెళ్లేవారికి ఎంతో సహాయపడుతుంది. దీనివల్ల స్త్రీలకయ్యే రోజువారీ ప్రయాణపు ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. ఆ మిగులు మొత్తాన్ని చక్కగా పొదుపు చేసుకోవచ్చు. సమాజంలో స్త్రీలభాగస్వామ్యాన్ని పెంచేందుకే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇది స్త్రీ సాధికారతకు దారితీస్తుంది. ఉచిత బస్సు సౌకర్యం కలిగి ఉండటం వల్ల తమ వ్యక్తిగత రవాణా వాహనాలపై ఆధారపడడం తగ్గుతుంది. ఇంకా రోడ్ యాక్సిడెంట్స్, ట్రాఫిక్, ఫ్యూయల్ కంజమ్సన్ తగ్గి పర్యావరణానికి మేలు చేకూరుతుంది. ఐతే ఈ పథకం ఆటో ఇతర చిన్నవాహనాల వారి ఉపాధికిగండి కొడుతుంది. దీన్ని సరిదిద్దేందుకే ప్రభుత్వం ప్రతి ఆటో డ్రైవర్‌కి ఏడాదికి పదివేల రూపాయలు చొప్పునప్రోత్సాహక భృతి అందించింది. ఐతే మహిళా ప్రయాణీకులు పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా బస్సులు, డ్రైవర్లను ఎ.పి.ఎస్.ఆర్.టి.సి సమకూర్చుకోవాల్సి ఉంది. దీనికై ప్రభుత్వం పెద్దయెత్తున నిధులు మంజూరు చేయాలి. ఈ ఏడాది ప్రభుత్వం బడ్జెట్లో స్త్రీశక్తి పథకానికి 1,420 కోట్లు కేటాయించింది. గత ఏడాది బడ్జెట్లో ఎటువంటి కేటాయింపులు లేవు. ఐనప్పటికీ ఈ ఏడాది ఎ.పి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన నాటికి 44.29 కోట్లమంది స్త్రీలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించినట్లు గణాంకాలు నమోదయ్యాయి. ఇదిలా ఉంటే ఈ స్త్రీశక్తి పథకానికి ఏడాదికి 3,500 కోట్లు ఖర్చవుతుంది అనే అంచనా ఉంది. ఐతే ఈ ఏడాదికి గాను బడ్జెట్లలో 1,420కోట్ల మాత్రమే కేటాయించారు. ఇలాంటి అరాకొరా కేటాయింపులు ఏ మూలకు సరిపోతాయి? ఈ ఏడాది ఆర్టీసీకి బడ్జెట్‌లో 5792.48 కోట్లు కేటాయించారు. గత ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా కన్వర్ట్ చేసింది. వీరి జీతభత్యాలకు సుమారు 4,000 కోట్లు ఖర్చవుతాయి. ఐతే 1,792 కోట్లతో ఏ మేరకు సంస్థ పగడ్బందీగా నడవగలదు? ఈ నిధులతో సంస్థ మౌలిక సదుపాయాల కల్పన, కొత్త బస్సుల కొనుగోలు, ఇంధనపు ఖర్చు, పాత బస్సుల నిర్వహణ ఎలా చేయగలదు? అనే ప్రశ్నలకు ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. ●

# కుప్ప కూలిన రవాణా విమానం



## బొలీవియాలో ఘోర ప్రమాదం

## 15మంది దుర్మరణం

## మరో 30 మందికిపైగా తీవ్రగాయాలు

## రోడ్డుపై చెల్లాచెదురైన కరెన్సీ నోట్లు

**లాపాజ్, ఫిబ్రవరి 13:** బొలీవియాలో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. బొలీవియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన సి130 హెర్క్యులస్ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ గతరాత్రి ఎల్ ఆల్టో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు సమీపంలో కూప్పకూలింది. ఈ ప్రమాదంలో ప్రస్తుత అధికారిక లెక్కల ప్రకారం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 30 మందికి పైగా తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బొలీవియా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేశ కేంద్ర బ్యాంకుకు చెందిన కొత్త కరెన్సీ నోట్లను తరలిస్తున్న హెర్క్యులస్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎల్ ఆల్టో ఎయిర్‌పోర్టు సమీపంలో జనసంచారం ఎక్కువగా ఉండే ప్రధాన రహదారిపై కుప్పకూలింది. రద్దీగా ఉండే కోస్టనెరా అవెన్యూ రహదారిలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో రోడ్డుపై వెళ్తున్న పలు వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. విమానం రెక్కలు పూర్తిగా విరిగిపోయి తీవ్రంగా మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది. భయంతో జనం పరుగులు తీశారు. విమానం కూలిన సమయంలో అందులోని కరెన్సీ నోట్లు రోడ్డుపై చెల్లా చెదురుగా పడపోయాయి. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది. కొందరు వ్యక్తులు నేలపై పడిన నోట్లను ఏరుకోవడానికి ప్రయత్నించారు. సహాయక చర్యలకు ఆటంకం కలగడంతో ప్రజల్ని నియంత్రించేందుకు పోలీసులు జలఫిరంగులు, టియర్ గ్యాస్‌ను ఉపయోగించాల్సి వచ్చింది.

ఇక చనిపోయిన వారిలో విమాన సిబ్బందితో పాటు రోడ్డుపై ప్రయాణిస్తున్న వారు కూడా ఉన్నట్లు తెలిసింది. గాయపడిన వారిని సమీపంలోని డెల్ నార్టే హాస్పిటల్‌కు తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విమానం ప్రమాదం నేపథ్యంలో ప్రస్తుతం ఎల్ ఆల్టో ఎయిర్‌పోర్టును అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. ఈ ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ప్రస్తుతానికి తెలియరాలేదు. ప్రమా దం జరిగిన సమయంలో వాతావరణం అను కూలించలేదని, ప్రతికూల వాతావరణ పరిస్థి తుల వల్లే విమానం కూలిపోయి ఉంటుందని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయి. ఈ ఘటనపై బొలీవియా రక్షణ మంత్రిత్వ శాఖ దర్యాప్తు కొనసాగుతోంది. త్వరలోనే ప్రమాదానికి గల కారణాలు వెల్లడిస్తామని అధికారులు చెబుతున్నారు. సెంట్రల్ బ్యాంక్ నుంచి కొత్తగా ముద్రించిన కరెన్సీని తరలిస్తుండగా ఈఘటన జరిగిందని బొలీవియా రక్షణశాఖమంత్రి మార్కెలో సాలినాస్ వెల్లడించారు.

ఈ విమాన ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలుసోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. విమానం క్రష్‌అయిన సమయంలో నేలపై చెల్లా చెదురుగా పడిపోయిన కరెన్సీ నోట్లను ప్రజలు ఏరుకునేందుకు పోటీపడ్డారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. అయితే, ప్రమాదంలో చెల్లాచెదురైన కరెన్సీ నోట్లపై సీరియల్ నంబర్లు లేవని ఆ నోట్లు ఇంకా చట్టబద్ధమైన కరెన్సీగా మారలేదని సెంట్రల్‌బ్యాంక్ అధ్యక్షుడు డేవిడ్ ఎస్పినోజా స్పష్టం చేశారు. ఆ కరెన్సీని చలామణీలోకి తీసుకొచ్చే ముందు లాపాజ్‌కు తరలిస్తున్నట్లుగా వెల్లడించారు.

# మంటల్లో పశ్చిమాసియా

## ఖమేనీ ఆఫీస్ సమీపంలో దాడి

### సురక్షిత ప్రాంతానికి 'సుప్రీం లీడర్'తరలింపు



**జెరూసలేం, ఫిబ్రవరి 28:** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో పట్టపగలే ఇజ్రాయెల్ భీకర దాడులు చేపట్టింది. దీంతో నగరంలోని ప్రధాన కేంద్రాల్లో భారీ పొగ కనిపించింది. ఉత్తర టెహ్రాన్‌లోని 30 ప్రాంతాల్లో ఒకేసారి ఈ దాడులు జరిపినట్లు సమాచారం. ఇరాన్ అధ్యక్షుడి భవనం, కీలక ప్రభుత్వ కార్యాలయాల సమీపంలోనే ఈ దాడులు జరగ్గా మొదటి దాడి సుప్రీం లీడర్ ఆఫీసు సమీపంలోనే జరిగినట్లు తెలిసింది. అయితే, ఆ సమయంలో ఖమేనీ టెహ్రాన్‌లో లేరని, అప్పటికే ఆయనను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాడులు చేస్తామని అమెరికా బెదరిస్తున్న నేపథ్యంలో ఖమేనీ కొన్ని రోజులుగా బహిరంగంగా కనిపించడం లేదని సమాచారం.

**ప్రతిదాడులకు సిద్ధమవుతోన్న ఇరాన్?**

అమెరికా సాయంతో ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రతిస్పందనకు ఇరాన్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రతిచర్య అత్యంత తీవ్రంగా ఉంటుందని ఓ ఇరాన్ అధికారి చెప్పినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. మరోవైపు దాడుల నేపథ్యంలో రాజధాని టెహ్రాన్‌లోని పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు భారీగా క్యూ కట్టారు.

# మార్గదర్శకాలు పాటించండి

## భారతీయులకు ఎంబసీ అడ్వైజరీ

**జెరూసలేం, ఫిబ్రవరి 28:** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ మెరుపుదాడులతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తత నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు అప్రమత్తంగా ఉండాలని టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం హెచ్చరిక జారీ చేసింది. భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, భారత పౌరులకు అవసరమైన సహాయం అందించేందుకు స్థానిక అధికారులతో టచ్‌లో ఉన్నామని బారత రాయబార కార్యాలయం వెల్లడించింది.

**ప్రధాన సూచనలు:** ఇజ్రాయెల్ అధికారులు, 'హోమ్ ఫ్రంట్ కమాండ్' జారీ చేసే భద్రతా సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ తప్పనిసరిగా పాటించాలి. నివాస ప్రాంతాల్లో లేదా కార్యాలయాల వద్ద ఉన్న రక్షణ కేంద్రాలు, సురక్షిత గదుల గురించి ముందే తెలుసుకోవాలి. అత్యవసర సమయంలో వెంటనే అక్కడికి చేరుకునేందుకు సిద్ధంగా ఉండాలి. ఇజ్రాయెల్ దేశం లోపల అత్యవసరం కాని ప్రయాణాలను ప్రస్తుతానికి పూర్తిగా వాయిదా వేసుకోవాలి. స్థానిక వార్తలు, అధికారిక ప్రకటనలు, అత్యవసర హెచ్చరికలను నిరంతరం గమనిస్తూ ఉండాలి.





# ఇది మీదేశం మీరే స్వాధీనంచేసుకోండి

### ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** ఇరాన్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని కూల్చివేయడమే లక్ష్యంగా అమెరికా సైనిక దాడులు జరుగుతున్నాయని అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇది చారిత్రక అవకాశం, మీ ప్రభుత్వాన్ని చేజిక్కించుకోండి అంటూ ఇరాన్ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఇరాన్‌లో సైనిక చర్యను ధృవీకరిస్తూ ఆయన 8 నిమిషాల నిడివి గల ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఈ సందేశంలో ఇరాన్ భద్రతా దళాలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూనే, ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఇరాన్ ప్రజలకు కూడా ట్రంప్ ఒక సందేశం ఇచ్చారు. దాడుల సమయంలో ప్రజలందరూ ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. గర్వించదగ్గ ఇరాన్ ప్రజలారా, మీ స్వేచ్ఛకు సమయం ఆసన్నమైంది. బయట చాలా ప్రమాదకరంగా ఉంది, బాంబులు అన్నిచోట్లా పడతాయి. మేము దాడులు పూర్తి చేశాక, మీ ప్రభుత్వాన్ని మీరే స్వాధీనం చేసుకోండి. అది మీ సొంతం అవుతుంది. తరతరాలుగా బహుశా మీకు లభించే ఏకైక అవకాశం ఇదే అని ట్రంప్ పేర్కొన్నారు. చాలా ఏళ్లుగా ఇరాన్‌లోని కొన్ని వర్గాలు అమెరికా సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని, కానీ అది ఎప్పుడూ అందలేదని ట్రంప్ గుర్తుచేశారు. మీరు ఎన్నో ఏళ్లుగా అమెరికా సహాయం కోరారు. ఇప్పుడు మేం మీకు అండగా నిలుస్తున్నాం. మా అపారమైన, విధ్వంసకర బలంతో మీకు మద్దతిస్తున్నాం. దీనిపై మీరు ఎలా స్పందిస్తారో చూస్తామని ఆయన అన్నారు. తన ప్రసంగాన్ని ముగిస్తూ, మీ భవిష్యత్తును మీరే నిర్దేశించుకోవడానికి ఇదే సరైన సమయం. వెంటనే రంగంలోకి దిగండి. ఈ అవకాశాన్ని జారవిడుచుకోవద్దని ట్రంప్ పిలుపునిచ్చారు.

# ఇరాన్ స్కూళ్లపై మిసైల్ దాడులు

## 50 మందిపైగా మృతి.. డజన్ల విద్యార్థులకు గాయాలు

**టెహ్రాన్, ఫిబ్రవరి 28:** ఇరాన్‌పై ఇజ్రాయెల్ అమెరికా జరిపిన దాడుల్లో ప్రాణనష్టంపై తొలి నివేదిక వచ్చింది. మినాబ్‌లోని బాలిక స్కూల్‌పై జరిపిన దాడిలో 50 మంది విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ధ్రువీకరించారు. మినాబ్‌లో ఇరాన్ పారామిలటరీ రివల్యూషనరీ గార్డ్ స్థావరం ఉండటంతో దానిపై దాడి జరిగింది. దీనికి సమీపంలోనే బాలికల పాఠశాల ఉండటం వల్ల ఇజ్రాయెల్ వైమానిక దాడులకు ప్రభావితమైంది. ఇప్పటి వరకు 50 మంది పిల్లలు బలికాగా డజన్ల కొద్దీ గాయపడినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై దాడుల తర్వాత, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ మీ విధిని మీరే నిర్దేశించుకో వాలని, 1979 నుంచి దేశాన్ని పాలిస్తున్న ఇస్లామిక్ నాయకత్వానికి వ్యతిరేకంగా గళమెత్తాలని ఇరాన్ పౌరులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగరంలో సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీ కార్యాలయం సమీపంలో మొదటి దాడులు జరిగాయి. ఆ తర్వాతే ఇరాన్ వ్యాప్తంగా దా డులు జరిగినట్లు ఆ దేశ మీడియా నివేదించింది. దాడుల అనంతరం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పందిస్తూ ధైర్యవం తులైన ఇరాన్ ప్రజలు తమ విధిని తమ చేతుల్లోకి తీసుకునేందుకు మా సంయుక్త ఆపరే షన్ అనువైన పరిస్థితులను సృష్టిస్తుంద్ది అని అన్నారు. అణు ఒప్పందం విషయంలో ప్రతిష్టంభనతో ఇరాన్, అమెరికాల మధ్య ఉద్రిక్తతలు క్రమంగా పెరుగుతున్నాయి. అమెరికా తన యుద్ధ నౌకలను పశ్చిమాసియా దిశగా తరలించింది. ఈ సమయంలో ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడులు నిర్వహించింది. ఈ దాడులకు ఇరాన్ కూడా ధీటుగానే ప్రతిస్పందించింది. తమ దేశంపై దాడిచేస్తే పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను చట్టబద్ధమైన లక్ష్యాలుగా చేసుకుంటామని ఇంతకు ముందే ఇరాన్ హెచ్చరించింది. ముందునుంచి చెప్పినట్టుగానే బహ్రెయిన్, కువైట్, ఖతార్, ఇరాక్, జోర్డాన్, యూఏఈ, సహా 10 దేశాల్లోని అమెరికా స్థావరాలపై క్షిపణులతో విరుచుకుపడింది. ఈ పరిణామాలతో ఇరాన్, ఇజ్రాయెల్ సహా పశ్చిమాసియాలోని పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి. ప్రతిస్పందనకు తాము వెనుకాడబోమని తేల్చి చెప్పింది. సోషల్‌మీడియాలో ఇరాన్ విదేశాంగ శాఖ చేసిన ఒక ప్రకటనలో, మాతృభూమిని రక్షించుకోవడానికి, శత్రువు సైనిక దాడిని ఎదుర్కోవడానికి సమయంఆసన్నమైందని పేర్కొంది.



# ఇరాన్ ఐఆర్‌జిసి చీఫ్ కమాండర్ హతం

**టెహ్రాన్, ఫిబ్రవరి 28:** ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ (ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్) చీఫ్ కమాండర్ మొహమ్మద్ పాక్పోర్ హతమయ్యాడు. అయితే, అతడి మరణాన్ని ఇరాన్ ఇంకా ధృవీకరించలేదు. పాక్పోర్ ఇరాన్‌లో కీలక నేత. ఆయన ఐఆర్ జీసీకి 260 రోజులుగా నాయకత్వం వహిస్తున్నాడు. అంతకు ముందు అతడు మేజర్ జనరల్‌గా ఉండేవారు. గతేడాది అతడిని ఐఆర్‌జీసీ చీఫ్‌గా నియమిస్తూ ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ 2025లో ఆదేశాలు జారీ చేశారు. అంతకు ముందు ఈ స్థానంలో ఉన్న హుసేన్ సలామి కొనసాగాడు. హుసేన్ మరణం తర్వాత పాక్పోర్ బాధ్యతలు తీసుకున్నాడు. ఐఆర్‌జీసీ బలోపే తమే లక్ష్యంగా అతడు పనిచేశాడు.

# దేశవ్యాప్తంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** దేశవ్యాప్తంగా హెచ్‌పివి టీకా కార్యక్రమం ప్రారంభమైంది. శనివారం రాజస్థాన్‌లో అజ్మేర్‌లో ప్రధాని నరేంద్రమోడీ దీనిని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌తో పాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 14 సంవత్సరాల బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఆరోగ్యకేంద్రాల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పివి టైప్ 16, 18తో పాటు టైప్ 6,11 రకాల నుంచి ఇది రక్షణ కల్పించనున్నట్లు కేంద్రం తెలిపింది. గర్భాశయ క్యాన్సర్ నివారణకు ప్రపంచ స్థాయి వ్యూహంలో భాగంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్ చేపట్టాలంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన సిఫార్సు మేరకు కేంద్రం దీనిని ప్రారంభించింది. ప్రతి ఏటా 1.15 కోట్ల వ్యాక్సిన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఈ వ్యాక్సిన్ 2006లో అందుబాటులోకి రాగా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 50 కోట్ల డోసులు పంపిణీ చేశారు. దీంతో పలు దేశాల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లు గణనీయంగా తగ్గినట్లు అంచనా. 160 దేశాల్లో ఇప్పటికే ఈ టీకా పంపిణీ కార్యక్రమం అమల్లో ఉండగా వీటిలో 90 దేశాలు సింగిల్ డోసులు అందిస్తున్నాయి. ప్రపంచంలో క్యాన్సర్ బాధితుల సంఖ్యాపరంగా చైనా, అమెరికా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. 2040 నాటికి దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఏటా 2 కోట్ల మంది క్యాన్సర్ బారిన పడుతుండగా వీరిలో 15 లక్షల మంది భారతీయులే ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.

# మధ్యప్రాచ్య దేశాలకు సర్వీసులు నిలిపివేసిన ఎయిరిండియా




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 28:** మధ్యప్రాచ్యంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. మధ్యప్రాచ్యంలోని అన్ని గమ్యస్థానాలకు తమ విమాన సర్వీసులను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భారీ సైనిక చర్యలు ప్రారంభించడంతో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై సమన్వయంతో దాడులు ప్రారంభించాయి. ఈ పరిణామంతో మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ ఘర్షణ మరింత విస్తరిస్తే సుదూర భౌగోళిక, రాజకీయ, ఆర్థిక పరిణామాలు తీవ్రంగా ఉంటాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎయిర్ ఇండియా ముందుజాగ్రత్త చర్యగా విమానాలను రద్దు చేసింది. మధ్యప్రాచ్యంలోని కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మా ప్రయాణికులు, సిబ్బంది భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అందుకే అన్ని విమానాలను నిలిపివేస్తున్నాం. భద్రతా వాతావరణాన్ని నిరంతరం అంచనా వేస్తూ, అవసరమైన మేరకు మా ఆపరేషన్లను సర్దుబాటు చేస్తామని ఎయిర్ ఇండియా వెల్లడించింది. ప్రభావితమైన ప్రయాణికులకు తమ బృందాలు అన్ని విధాలా సహకరిస్తాయని హామీ ఇచ్చింది. ప్రయాణికులు తమ విమాన స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో లేదా 91 1169329333, 91 1169329999 నంబర్లకు కాల్ చేయడం ద్వారా 24 గంటల కాల్ సెంటర్‌ను సంప్రదించి తెలుసుకోవాలని సూచించింది. ఎయిర్ ఇండియాతో పాటు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కూడా తన సర్వీసులపై కీలక ప్రకటన చేసింది. గల్ఫ్ రీజియన్‌లోని పరిస్థితుల దృష్ట్యా పశ్చిమ దేశాలకు వెళ్లే అన్ని అంతర్జాతీయ విమానాలను రద్దు చేసినట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు. ప్రయాణికుల భద్రతే తమకు అత్యంతముఖ్యమని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని పేర్కొన్నారు. రద్దయిన విమానాల సమాచారాన్ని ప్రయా ణికులకు వారి రిజిస్టర్డ్ కాంటాక్ట్ వివరాల ద్వారా తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. టికెట్ల మార్పులు, రద్దులకు సంబంధించిన వివరాల కోసం వెబ్‌సైట్‌లోని మేనేజ్ బుకింగ్ విభాగాన్ని సందర్శించాలని సూచించారు.

# ఇరాన్ దాడులక్రమంలో ఇజ్రాయెల్‌లో ఎమర్జెన్సీ

**జెరూసలెం, ఫిబ్రవరి 28:** ఇరాన్‌పై మళ్లీ దాడి చేసింది ఇజ్రాయెల్. ఆ దేశ రక్షణ దళాలు ఇవాళ ముందస్తు దాడులకు పాల్పడినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ తెలిపారు. జాతీయ భద్రతా కారణాల నేపథ్యంలో ఆ దాడులు చేపట్టినట్లు వెల్లడించారు. శనివారం స్థానిక మీడియాలో దాడుల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రసారం అయ్యాయి. ఇజ్రాయెల్‌కు శత్రువుగా మారిన కేంద్రాలను తొలగించాలనుకుంటున్నట్లు ఆ దేశం తన ప్రకటనలో వెల్లడించింది. ఇజ్రాయెల్‌లో దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించారు. క్షిపణులు, డ్రోన్ల దాడులు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎమర్జెన్సీ ప్రకటించినట్లు మంత్రి చెప్పారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయి. భారీ స్థాయిలో జరిగిన బాంబుల వర్షం వల్ల ఆ నగరం నుంచి పొగ వ్యాపిస్తున్నది. టెహ్రాన్ ధ్వంసమవుతున్న వీడియోలను కొన్ని ఛానళ్లు ప్రసారం చేస్తున్నాయి. ఇజ్రాయిలీ సెక్యూర్టీ దళాలు కీలక ప్రకటన చేశాయి. అమెరికాతో కలిసి సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించినట్లు ఓ ఛానల్ తెలిపింది. ఇరాన్ అధ్యక్ష కేంద్రాన్ని టార్గెట్ చేసినట్లు కొన్ని రిపోర్టులు వెలుబడు తున్నాయి. ఇరానియన్ నేతల ఇండ్లను ఇజ్రాయెల్ తమ దాడుల్లో టార్గెట్ చేస్తున్నట్లు అక్కడి ప్రతిపక్షాలు చెబుతున్నాయి. ఇరాన్ ప్రతిపక్ష నేతలు మెసేజ్ రిలీజ్ చేశారు. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త ఆపరేషన్‌కు తమ మద్దతు ప్రకటించారు. ఇజ్రాయెల్ బలమైందని, ఐడీఎఫ్, ఎయిర్ ఫోర్స్ శక్తివం తమైందని, అత్యంత శక్తివంతమైన ప్రపంచ మీకు అండగా ఉందని ఇరాన్ ప్రతిపక్ష నేత యాహిర్ లాపిడ్ తెలిపారు. ఇరాన్ సుప్రీం నేత అయోతుల్లా అలీ ఖమేనీని పారద్రోలే వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు.



# టెహ్రాన్, తబ్రిజ్ ఇతర 30 ప్రాంతాల్లో దాడులు

**టెహ్రాన్, ఫిబ్రవరి 28:** ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు శనివారం నాటి దాడులతో పరాకాష్టకు చేరుకున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై భారీ దాడులు ప్రారంభించాయి. టెహ్రాన్ నగరమంతటా దట్టమైన పొగ కమ్ముకుంది. ఇరాన్‌లోని ఉత్తర నగరమైన తబ్రిజ్‌తో పాటు పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్లు సంభవించాయి. మొత్తం 30 ప్రాంతాలు టార్గెట్‌చేసుకుని ఇజ్రాయెల్ దాడులుచేస్తే. అమెరికా అతిపెద్ద నౌక అబ్రహాం లింకన్ నౌకపైనుంచి అమెరికా దాడులు చేసిది. ఇజ్రాయెల్ దాడుల్లో ఒక స్కూలుపై బాంబులు పడటంతో 36 మంది విద్యార్థులు మృతి చెందినట్లు ప్రకటించింది. ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర భీకర దాడులు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇజ్రాయెల్, అమెరికా మిత్రదేశాలపై విరుచుకుపడుతున్న ఇరాన్‌కూడా విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్, అమెరికా మిత్రదేశాలపై విరుచుకుపడుతున్న ఇరాన్. ఖతార్, యుఎఇ, సౌదీ, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై దాడులుచేసింది. ఎయిర్, నేవల్ బేస్‌లపై మిస్సైల్స్‌లో దాడులు. సౌదీ అరేబియాలో 2 వేల మంది వరకు అమెరికా సైనికులు. ఇరాన్ దుందుడుకు చర్యలు తప్పుబట్టిన ఇరాన్ అబుదాబిలో మిస్సైల్ పడినచోట ఒక ఆసియా వ్యక్తి దుర్మరణం. ఇరాన్‌ఇజ్రాయెల్ దాడులతో మూతబడ్డ పశ్చిమాసియా ఎయిర్‌స్పేస్. ఇరాక్, కువైట్, బహ్రెయిన్, ఖతర్‌లో ఎయిర్‌స్పేస్ మూసివేత. దుబాయ్ నుంచి అన్ని విమాన సర్వీసులను నిలిపివేసిన ఎమిరేట్స్. దుబాయ్ నుంచి వెళ్లాల్సిన, రావాల్సిన ఎమిరేట్స్ విమాన సర్వీసులు ఇజ్రాయెల్ వైమానిక దాడిలో 50 మందికిపైగా స్కూల్ విద్యార్థులు మృతి. బుర్జ్ ఖలీఫాను ఖాళీ చేయిస్తున్న అధికారులు. ఇరాన్ అధినేత ఖమేనీ నివాసాలపైనా దాడులు. ఇరాన్ ప్రెసిడెంట్ పెజెష్కియాన్ నివాసాలపైనా దాడులు జరిగాయి. దీనితో ప్రతిగా ఇరాన్ కూడా ప్రతిదాడులుచేసింది. టెల్ అవివ్‌లో 28 బస్సులు దగ్ధం అయ్యాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ వైమానికదాడులు. ఇరాన్ దాడిలో టెల్ అవివ్‌లో 28 బస్సులు దగ్ధం. కువైట్‌లోని భారతీయులకు ఒడియన్ ఎంబసీ కీలక సూచనలు కువైట్‌లోని భారతీయులకుఇండియన్ ఎంబసీ కీలక సూచనలు. అప్రమత్తంగా ఉండాలని భారత రాయబార కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

# తమిళనాడులో డిఎంకెతో కాంగ్రెస్ సీట్ల చర్చలు



**చెన్నై, ఫిబ్రవరి 28:** తమిళనాడులో అధికార డిఎంకె, కాంగ్రెస్ పార్టీల మధ్య సీట్ల పంపకంపై ప్రాథ మికంగా చర్చలు మొదలయ్యాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికలసంఘం షెడ్యూల్ ప్రక టించే అవకాశం ఉండడంతో ఇప్పటి నుంచే సీట్ల పంపకంపై ఇరుపార్టీలు కసరత్తు మొదలు పెట్టాయి. ఎఐసిసి తమిళనాడు ఇన్‌ఛార్జి గిరీష్ చోదంకర్, టిఎన్‌సిసి చీఫ్ సెల్వపెరుంతగై, ఎఐసిసి కో ఇన్‌ఛార్జి నివేదితా ఆల్వా డిఎంకె రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. డిఎంకె సీనియర్ నేత టిఆర్ బాలు నేతృత్వంలోని ప్యానెల్‌తో చర్చలు ప్రారంభించారు. తమిళనాట 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 25 స్థానాలకు కాంగ్రెస్ పోటీ చేసింది. ఈసారి కనీసం 35 స్థానాలు తమకు కేటాయించాలని, రెండు రాజ్యసభ స్థానాలు కూడా ఇవ్వాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. తొలుత అధికారంలో కూడా భాగస్వామ్యం కావాలన్న డిమాండ్ కూడా డిఎంకె ముందుంచింది. ప్రస్తుతానికి ఆ విషయాన్ని పక్కనపెట్టి అధిక సీట్లు, రాజ్యసభ సీటు విషయంలో పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు డిఎంకె మాత్రం 27,28 స్థానాలు ఒక రాజ్యసభ సీటును ఆఫర్ చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఒకవేళ డిఎంకె, కాంగ్రెస్‌ల మధ్య సీట్ల పంపకం విఫలమైతే తమిళనాడులో కొత్త పొత్తులు చిగురించే సూచనలు కనిపిస్తున్నాయి. టివికె విజయ్‌తో కలిసి వెళ్లే విషయాన్ని కాంగ్రెస్ పరిశీలించవచ్చని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అటు విజయ్ పార్టీ కూడా కాంగ్రెస్‌తో కలిసి వెళ్లే అంశంపై సుముఖంగా ఉంది. దీనిపై విజయ్ నేరుగా స్పందించనప్పటికీ ఆయన తండ్రి ఎస్ఎ చంద్రశేఖర్ మాత్రం ఇప్పటికే హింట్ ఇచ్చారు.

# జమ్మూ కాశ్మీర్ విజయంలో టీమిండియా మాజీ అటగాడు అజయ్ శర్మ కృషి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఉత్తరాది జట్లలో చిన్న జట్టుగా పేరొందిన జమ్మూ కాశ్మీర్ దేశవాళి క్రికెట్‌లో రారాజుగా వున్న రంజీ ట్రోఫి తొలిసారిగా గెలుపొందడం వెనుక టీమిండియా మాజీ అటగాడు అజయ్ శర్మ కృషి విశేషంగా వుంది. 1990-2000 దశకంలో మొదట ఢిల్లీ ర ంజీ జట్టులో బ్యాట్స్‌మెన్‌గా ఓ వెలుగు వెలిగిన అజయ్ శర్మ అనంతరం కొంత కాలం టీమిండియా వన్ డే జట్టులోనూ వున్నాడు. ఆ తరువాత పలు జట్లకు కోచ్‌గా పనిచేసిన అజయ్ శర్మ శిక్షణ విషయంలో కఠినంగా వ్యవహరించేవాడని పేరుంది. బిసిసిఐ అధ్యక్షుడు మిథున్ మిన్హాస్ జమ్మూ కాశ్మీర్ జట్టుకు ఆపరేషన్స్ డైరక్టర్‌గా వున్న సమయంలో అజయ్ శర్మను ఒప్పించి తన జట్టుకు హెచ్ కోచ్‌గా వుండేలా చూశాడు. రెండేళ్ల క్రితం జమ్మూ కాశ్మీర్ జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేబట్టిన అజయ్ శర్మ తొలి ఏడాది చేదు అనుభవాలు చవిచూశాడు. జమ్మూ కాశ్మీర్ జట్టు ప్రదర్శన పెద్దగా లేకపోవడంతో ఆటగాళ్ల విషయంలో అజయ్ శర్మ కఠినంగా వుండసాగాడు. ఇది ఆయనపై ప్రతికూల ప్రభావం చూపింది. 20మంది ఆటగాళ్లలో ఒకరిద్దరు మినహా అందరు అజయ్ శర్మపై వ్యతిరేకంగా చెప్పారు. దీంతో మిథున్ మన్హాస్‌తో పాటు అజయ్ శర్మ సతీమణి రంగంలో దిగారు. జమ్మూ కాశ్మీర్ ఆటగాళ్లతో కఠినంగా కాకుండా సౌమ్యంగా వుండాలని సూచించారు. దీని తరువాత అజయ్ శర్మ జమ్మూ కాశ్మీర్ ఆటగాళ్లతో స్నేహంగా వుండసాగాడు. దీంతో వారంతా అజయ్ శర్మను సార్ అనే బదులు అజయ్ భాయ్ అని ప్రేమగా పిలవసాగారు. దీని ఫలితంగా జమ్మూ కాశ్మీర్ జట్టు ఈ ఏడాది పటిష్టమైన విదర్భ, ముంబాయి, ఢిల్లీ, మధ్యప్రదేశ్ జట్లను వారి సొంత మైదానాల్లో ఓడించింది. అజయ్ శర్మ కోచింగ్ బృ ందంల బౌలింగ్ కోచ్‌గా కృష్ణ కుమార్, ఫీల్డింగ్ కోచ్ దిశాంత్ యాగ్నిక్ కీలకంగా వ్యవహరించారు. ఇక ఫైనల్‌కు ముందు అజయ్ శర్మ ఆటగాళ్లకు చేసిన సూచన మరింత కీలకంగా వుంది.


## FORM - IV
(See Rule 8)

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | AGA Publications Limited 396, Lower Tank Bund HYDERABAD - 500 080. |
| 2. Periodicity of its publication | : | Daily |
| 3. Printer's Name | : | Dr.Gireesh Sanghi |
| Nationality | : | Indian |
| Address | : | 396, Lower Tank Bund Hyderabad - 500 080. |
| 4. Publisher's Name | : | Dr.Gireesh Sanghi |
| Nationality | : | Indian |
| Address | : | 396,Lower Tank Bund Hyderabad - 500 080. |
| 5. Editor's Name | : | Sai Baba Damerla |
| Nationality | : | Indian |
| Address | : | 396,Lower Tank Bund Hyderabad - 500 080. |
| 6. Names & Addresses of individuals, who own the Newspaper & Partners or Shareholders holding more than 1% of the total capital. | : | AGA PUBLICATIONS LIMITED 396,Lower Tank Bund Hyderabad - 500 080. i) Dr. Giresh Kumar Sanghi 1-144, Omar Khan Diara, Sanghinagar, Hayathnagar(M) R.R.Dist - 501 511, Telangana. ii) Smt. Alka Sanghi, 1-143, Sanghinagar, R.R.Dist-501 511, Telangana iii) Gaurav Sanghi, Omar Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana iv) Aashish Sanghi, Omer Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana |

I, Dr. Gireesh Sanghi, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Dr. GIREESH SANGHI
(Signature of Publisher)

Date: 01.03.2026

# ఎప్‌సెట్ రద్దు చేయాలనడం తుగ్లక్ చర్య

### తెలంగాణ విద్యాకమిషన్ సిఫారసులను చెత్తబుట్టలో వేయాలి

### జిజెఎల్ఎ అధ్యక్షుడు మధుసూదనరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సు ల్లో ప్రవేశాల కోసం ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎప్‌సెట్ పరీక్షను రద్దు చేయాలని తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడం తుగ్లక్ చర్య అని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం(జిజేఎల్ఏ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి మధుసూదన్ రెడ్డి అన్నారు. తెలంగాణా విద్యా కమీషన్ ఫారసులను చెత్తబుట్టలో వేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కమిషన్ చేసిన సిఫారసులు రాజ్యాంగ విరుద్ధంగా, కేంద్ర, రాష్ట్ర విద్యా విధానాలకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. 1వ తరగతి నుంచే త్రి భాషా సూత్రాన్ని ప్రతిపాదించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్‌సిఇ ఆర్‌టి విధానాలు, నేషనల్ కరికులమ్ ఫ్రేమ్ వర్క్(ఎన్‌సిఎఫ్)-2023 వారి అంశాలను ఉల్లంఘించి వ్యవహరించారని, తద్వారా అనేక న్యాయ వివాదాలు తలెత్తే సమస్య వస్తుందని కనీస పరిజ్ఞానం లేకుండా ప్రతిపాదనలు చేశారన్నారు. బీఈడి(ఏ), బీఈడీ(ఎస్) ప్రతిపాదించడం, ఎన్‌సిఈఆర్‌టి నిబంధనల దృష్టిలో పెట్టుకోకుండా ఇటువంటి హాస్యాస్పద సిఫారసులు చేశారని ఆక్షేపించారు. రాష్ట్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టిపిఎస్)చట్టం ద్వారా విద్యను విస్తరించే బదులు.. కేంద్రీకరించే అసమంజస సూచనలు చేశారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతము కొనసాగుతున్న 27 వేల పాఠశాలలను మూసివేసే కుట్రకు తెరలేపారని విమర్శించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా నివాస ప్రాంతాల్లోనే పాఠశాలలను విస్తరించే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతుంటే.. దానికి పూర్తి విరుద్ధంగా గ్రామానికొక పాఠశాల స్థానంలో, మండలానికొక పాఠశాల ప్రతిపాదనను తెరపైకి తెచ్చారని మధుసూదన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని గద్దె దింపే కుట్రకు తెరలేపారని మండిపడ్డారు. ఆంగ్ల మాధ్యమం ద్వారా మాత్రమే విద్యావిధానం ఉండాలని తన స్వంత పైత్యాన్ని, వ్యక్తిగత ఆలోచనలను ప్రస్తుతంలో బలవంతంగా రుద్దే ప్రమత్నం చేస్తున్నారని విమర్శించారు. మొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈయన సంస్కరణల పుణ్యమా అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారని ఆరోపించారు. కనీస అవగాహన లేకుండా ఇంటర్, ఎస్ఎస్‌సి బోర్డులను విలీనం చేయాలనీ, 12వ తరగతిలో మాత్రమే పరీక్షలు నిర్వహించాలని, ప్రస్తుత ఉత్తీర్ణత శాతాన్ని 35 శాతం నుంచి 45 శాతానికి పెంచాలని ఇచ్చిన ప్రయాణంలో తప్పుబట్టారు. ఎప్ సెట్ రద్దు ప్రతిపాదనను తుగ్లక్ చర్య అన్నారు. ప్రొఫెసర్ దయారత్నం కమిటీ సిఫారసుల ఆధారంగా ఈ ప్రయోగం ఇప్పటికే జరిగిందని.. 25 శాతం ఇంటర్ మార్కుల వెయిటేజీనను అమలుపరిచింది, రాష్ట్ర అసెంబ్లీ కమిటీ ప్రభుత్వం తమ ప్రతిపాదనలను మధ్యలోనే నిలిపివేసిందని.. ఈ విషయాలు ఏవీ కూడా పరిగణనలోకి తీసుకోకుండా తన వ్యక్తిగత అభిప్రాయాలను కమిషన్ నివేదిక రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంచారనీ, ప్రభుత్వం ఈ తుగ్గక్ కమిటీ సిఫార సులను నిర్ద్వందంగా తిరస్కరించాలని మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** హైదరాబాద్‌లోని నాంపల్లి మనోరంజన్ ప్రజాప్రతినిధుల కోర్టుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు కేసు నమోదు చేశారు. ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించక పోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

## కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు.. రెండు జిల్లాల్లో మాల్‌ప్రాక్టీస్ కేసులు

### ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షలకు 97.80 శాతం హాజరు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 25 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షల సందర్భంగా రాష్ట్రంలోని కరీంనగర్, సిద్ధిపేట జిల్లాల్లో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్టు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ప్రకటనలో తెలిపారు. శనివారం జరిగిన ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షకు సెట్ సీని ఎంపిక చేసినట్టు తెలిపారు. ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షకి 97.80 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలకు 4,56,458 మంది హాజరు కావల్సి ఉండగా.. వారిలో 4,46,457 మంది విద్యార్థులు హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 97.80 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. సిద్ధిపేట, కరీంనగర్ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున రెండు మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదైనట్టు సెక్రటరీ తెలిపారు. ఇంటర్ బోర్డు నుంచి కామారెడ్డి, కరీంనగర్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అబ్జర్వర్స్ పరీక్షల సరళిని పరిశీలించి, పరీక్షా కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు.

## ప్రతి సోమవారం డైరెక్టర్ ఎండోమెంట్స్ కార్యాలయంలో 'ధర్మవాణి' కార్యక్రమం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** ఎండోమెంట్స్ కమిషనర్ హనుమంతరావు ఆదేశాల మేరకు తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖలోని సమస్యల పరిష్కారార్థం ప్రత్యేక కార్యక్రమమైన 'ధర్మవాణి'కి శ్రీకారం చుట్టారు శాఖలోని ఎవరైనా తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి డైరెక్టర్ కార్యాలయంలో. ఉద్యోగులు, అర్చకులు లేదా ఇతరులు ఎవరైనా సరే డైరెక్టర్‌ని కలవవచ్చని తెలిపారు. ఈ 'ధర్మవాణి' కార్యక్రమంలో ధర్మబద్ధమైన సమస్యలను తక్షణమే లేదా గరిష్టంగా వారం రోజులలో పరిష్కరిస్తామని తెలిపారు. శాఖ ప్రధాన కార్యాలయం, డీసీ, ఏసీ, ఈఓ కార్యాలయాల్లో చేయాల్సి ఉండి చేయని పనులు లేదా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దరఖాస్తు పరిష్కారమైన తర్వాత సంబంధిత వ్యక్తులకు కార్యాలయం నుండి సమాచారం అందజేస్తామని డైరెక్టర్ హనుమంత రావు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిష్కరించలేని సమస్యల విషయంలో ఎందుకు పరిష్కరించలేకపోయామో కూడా వివరంగా తెలియజేస్తామని తెలిపారు.



దక్షిణ భారతదేశ యాదవ్ ప్లీనరీ సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, రాములుయాదవ్, జంగయ్యయాదవ్, శ్రీదేవి తదితరులు

## మంత్రివర్గంలో యాదవులకు, గొల్ల కురుమలకు స్థానం కల్పించాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

### శ్రీకృష్ణుడు వారసులైన యాదవులు నీతినిజాయితీకి మారుపేరు : మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్

### వైభవోపేతంగా దక్షిణ భారతదేశ యాదవ ప్లీనరీ సమావేశం

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో యాదవులు, గొల్ల కురుమలు ఒక్కరి కూడా మంత్రిగా స్థానం కల్పించలేదని, ఇదేమి న్యాయమని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య విమర్శించారు. జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయంలో జాతీయ బిసి హక్కుల పోరాట కమిటీ జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ సభాధ్యక్షతన అంగరంగ వైభవంగా పెద్దయెత్తున జరిగిన దక్షిణ భారతదేశ యాదవ ప్లీనరీ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్.కృష్ణయ్య విశిష్ట అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్సీ సిపిఐ సత్యం, బళ్లారి మేయర్ గడెప్ప, మాజీ ఎంపి లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, మాజీ మేయర్లు శ్రీదేవి, సుందర్‌యాదవ్, బాలరాజు యాదవ్, గడ్డం శ్రీనివాస యాదవ్, దేవేందర్ యాదవ్, తెలంగాణ, ఎపి, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రాల ప్రముఖ యాదవ నాయకులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి శ్రీకృష్ణుడి విగ్రహానికి పూలమాలవేసి ప్రసంగించారు. కేంద్రంలో బిసిల ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసి చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తేనే ఈవర్గాలకు న్యాయం జరుగుతుందని, అంతవరకు బిసి పోరాటం కొనసాగుతుందని కృష్ణయ్య హెచ్చరించారు. బిజెపి బిసి వర్గానికి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ, 27మంది మంత్రులు, 4 గరవర్నర్లు, ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఒక దళితుడ్ని చేశారని గుర్తుచేశారు. దేశంలో ఉన్న యాదవులంతా ఐక్యంగా ఉంటేనే తమ సమస్యలు పరిష్కారమై న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ భగవాన్ శ్రీకృష్ణుడి వారసులైన యాదవులు నీతినిజాయితీకి మారుపేరన్నారు. తిరుమలలో కలియుగ దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మొదటగా తెరిచేది యాదవుడేనని గుర్తుచేశారు. యాదవులంతా సంఘటితమవ్వాలని, బడుగు బలహీన వర్గాలకు చెందిన అన్నివర్గాలను కలుపుకుపోవాలని పిలుపునిస్తూ ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీచేసి అత్యధికస్థానాల్లో యాదవులే సర్పంచ్‌లుగా గెలిచారన్నారు.

## శారదాపీఠాధిపతికి లేనిబాధ హరీశ్‌రావుకు ఎందుకు?!

### హరీశ్‌రావు ఎంత కష్టపడినా కెటిఆర్ తర్వాతే ఆయన స్థానం: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** శారదాపీఠానికి ఇచ్చిన భూములు రద్దు చేయడాన్ని పీఠాధిపతి ఒప్పుకొన్నప్పటికి ఆయనకు లేని బాధ మాజీ మంత్రి హరీష్‌రావుకు ఎందుకనీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ శారదాపీఠానికి అధిపతిగా హరీశ్‌రావును చేయా లేమో అందుకేనా అని అన్నారు. శారదాపీఠానికి ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చిన భూములను రద్దు చేశారని తెలిపారు. తెలంగాణలో కూడా బిఆర్ఎస్ హయాంలో రూపాయికి ఎకరం చొప్పున శారదా పీఠానికి 2 ఎకరాల భూమి ఇచ్చారు భూమిని రద్దు చేయడాన్ని శారదపీఠం ఒప్పుకుందన్నారు. హరీశ్‌రావు ధనదాహం తీరేందుకు ఇంకా ఎంత దోచు కోవాలని అనుకుంటున్నారు? నిజానిజాలు తెలుసుకోకుండా ప్రతిపక్ష నేతలు మాట్లాడడం సరైంది కాదని హితవు చెప్పారు. పేదలను ఇబ్బంది పెట్టడం మా విధానం కాదనీ సనాతన ధర్మాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీనేనని ఆయన చెప్పారు. కక్ష సాధింపులకు మేం వ్యతిరేకంకక్ష సాధింపులు చేయా లంటే అధికారంలోకి రాగానే అరెస్ట్ చేసేవాళ్లమనీ తెలిపారు. హరీశ్‌రావు ఎంత కష్టపడిన పార్టీలో ఆయన స్థానం కెటిఆర్ తర్వాతే అని భాష్యం చెప్పారు. మా కోమటిరెడ్డి ఇంటికి వచ్చినరోజు హరీశ్ సంతోషంగా ఉన్నాడనీ అన్నారు. మా వాళ్లని కలిస్తే హరీశ్‌రావుకు స్వేచ్ఛగా ఉందన్నారు. మామ కోసం హరీశ్ యాక్షన్ మొదలు పెడతాడన్నారు. రోజూ ప్రెస్‌మీట్‌పెట్టే హరీశ్ కవిత ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు. కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి నోరు లేవడందనీ ఎద్దేవా చేశారు.



## అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల ముందు సరెండర్ ప్రక్రియను పూర్తి చేయాలి

### డిఎంఇకి రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలను చేపట్టే ముందు సరెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (టిజిజిడిఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ నేతలు శనివారం డీఎంఈని కలిసి విజ్ఞప్తి చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ (డీహెచ్) తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టివివిపి) కింద పనిచేస్తున్న అనేక మంది అర్హత కలిగిన ఇన్‌సర్వీస్ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు, వైద్య కళాశాల ఫ్యాకల్టీ స్థానాల్లో సరెండర్ కోసం ఎదురుచూస్తున్నారని టిజిజి డిఏ పేర్కొంది. ఈ ప్రక్రియను పూర్తి చేయకుండా కొత్త నియామకాలను ప్రారం భించడం వలన సీనియారిటీ కోల్పోవడం, సర్వీస్ నష్టపోవడం జరుగుతుం దన్నారు. సరెండర్ ప్రక్రియను దాటవేయకుండా న్యాయం చేయాలని అసోసియేషన్ నేతలు డీఎంఈని కోరారు. అర్హత కలిగిన ఇన్‌సర్వీస్ వైద్యులకు సీనియారిటీ, పదోన్నతి అవకాశాలు కోల్పోకుండా చూడాలన్నారు. ప్రభుత్వ వ్యవస్థలో అందుబాటులో ఉన్న నైపుణ్యం కలిగిన మానవశక్తిని తక్కువగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. కొత్త నియామకాలకు ముందు సరెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని టిజిజిడిఏ అధ్యక్షులు డాక్టర్ బి నరహరి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, ట్రెజరర్ డాక్టర్ మహ్మద్ ఖాజా రావూఫ్ కోరారు. ఇన్‌సర్వీస్ వైద్యుల సీనియారిటీ, చట్టబద్ధమైన సేవా హక్కులను రక్షి ంచాలన్నారు. అర్హత, సీనియారిటీ ఆధా రంగా న్యాయమైన, పారదర్శకమైన అధ్యాపక నియామకాన్ని నిర్ధారిం చాలన్నారు. అనుభవజ్ఞులైన వైద్యులను సముచితంగా ఉపయోగించుకొని వైద్య విద్యను బలోపేతం చేయాలని సూచించారు. కొత్తగా చేపట్టబోయే నియామకాలకు ముందు సరెండర్ ప్రక్రియను పూర్తి చేయడం చాలా అవసరమని టిజిజిడిఏ స్పష్టం చేసింది.

## రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటే నాకు రాజ్యసభ సభ్యత్వం ఉండాలి

### మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటే నేను ఢిల్లీలో ఉండాలి, నాకు జాతీయ రాజకీయాల్లో పరిచాయాలు ఉన్నాయని రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలంటే నేను ఢిల్లీలో ఉంటే మిగతా రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటానీ మాజీ పిసిసి అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు.ఢిల్లీలో ఆయన విలేఖరులతో శనివారం మాట్లాడుతూ నాకు రెండు సార్లు మోసం జరిగిందని రాజ్యసభకు అవకాశం ఇవ్వండనీ ప్రాధేయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నా పనితనం చూసి నాకు రాజ్యసభకు అవకాశం ఇప్పించాలని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. రాజ్యసభ అవకాశంపై చాలా మంది కార్యకర్తలు నాకు ఫోన్లు చేస్తున్నారని అన్నారు. తనకు పోన్లు చేస్తున్న వారికి ఒక్కటే చెబుతున్నాను. మనం పని చేసుకుంటూ వెళ్లాం. మిగతాది హైకమాండ్ మీద వదిలేదామన్నారు. నా జీవితంలో ఎవరికి అన్యాయం చేయలదేని నాకు న్యాయం జరుగుతుందన్నారు. నాకు రెండు సార్లు అన్యాయం జరిగినా పార్టీ జెండానే మోస్తున్నానని అన్నారు.

తనకు అవకాశం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మల్లికార్జున ఖర్గేను కలిశానన్నారు. సోనియా గాంధీకి లేఖ రాశానన్నారు. గడిచిన పదేళ్లలో తనకు ఎలాంటి పదవి లేదని బిసి బిడ్డనైన తనకు ఈసారి అవకాశం దక్కుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ బలపడాలంటే బలమైన వ్యక్తులకు అవకాశం దక్కాలన్నారు. ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి పార్టీలో నా పనిని చూసి తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలని కోరారు.

## 2070 నాటికి భారత్ నెట్‌జీరో లక్ష్యం దిశగా ముందడుగు

### నేటి బాలలే రేపటి పరిశోధకులు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### గచ్చిబౌలిలో ఘనంగా విజ్ఞాన్ వైభవ్ ఎక్స్‌పో

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** నేటి యువత పరిశోధనలపై ద ృష్టి సారించేలా విద్యా సంస్థలు పరిశ్రమలతో భాగస్వామ్యం కావడంతో పాటు జాతీయ ప్రాధాన్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలని, నేటి బాలలే రేపటి పరిశోధకులని కేంద్ర గనుల శాఖమంత్రి



కార్యక్రమంలో పాల్గొన్న ఆస్ట్రోనాట్ శుభాన్షు శుక్లాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

జి.కిషన్‌రెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ డే వేడుకలను పురస్కరించుకొని గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో కలాంస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో విజ్ఞాన్ వైభవ్ 2.0 స్పేస్ ఎక్స్‌పోను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇస్రో ఆస్ట్రోనాట్ శుభాన్షు శుక్లా, డిఆర్‌డిఓ మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డిలతో కలిసి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్ వైభవ్ పేరులోనే గొప్ప సందేశం ఉందన్నారు. దేశశక్తి సామర్థ్యాలు మన జ్ఞాన సంపదపై ఆధారపడి ఉంటాయని, ప్రాచీణ కాలం నుంచే భారత మేధస్సు ప్రక ృతి రహస్యాలను అన్వేషించడం, వాటిని మానవాళి శ్రేయస్సుకు ఉపయోగించే లక్ష్యాలతో ముందుకు సాగుతుందన్నారు. గత 11ఎళ్లలో భారత్ విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో శక్తివంతంగా మారిందని, విజ్ఞాన రంగంలో భారత్ నేడు పైచేయి సాధించిన విషయం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నామన్నారు. నేడు దేశ ఆర్థిక వ్యవస్థలోని అన్ని పిల్లర్లు శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ఇంజనీర్లు, ఆవిష్కర్తల భుజాలపై ఆధారపడి ఉన్నాయన్నారు. అంతరిక్షంలోకి మనం పంపిన అనేక మిషన్లు ప్రపంచానికి ప్రేరణగా నిలుస్తున్నాయన్నారు. వికసిత భారత్ 2047 లక్ష్యంతో ముందుకు సాగుతున్న తరుణంలో విజ్ఞానం, సాంకేతికతే మన భవిష్యత్తును నిర్ణయి స్తాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దూరద ృష్టి, ఆయన నాయకత్వంలో భారత్‌లో చారిత్రక మార్పు వచ్చిందన్నారు. పారదర్శకమైన సాంకేతిక ఆధారిత పరిపాలన అందిస్తూ 2070 నాటికి భారత్ నెట్‌జీరో లక్ష్యాన్ని సాధించే సంకల్పంతో ఉన్నామనా న్నరు. ఈ ప్రయాణంలో క్లీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, కార్బన్ క్యాప్సర్, క్వాంటం టెక్నాలజీ వంటి రంగాల్లో ఆవిష్కరణలు అత్యంత కీలకమన్నారు. 2013లో 2,700కోట్లుగా ఉన్న సైన్స్ అండ్ టెక్నాలజీ రంగ కేటాయింపులు 2026 నాటికి 41వేల కోట్లకు పెరిగిందన్నారు. 2014లో 10 బిలియన్ డాలర్లుగా ఉన్న బయో ఎకానమీ ప్రస్తుతం 140 బిలియన్ డాలర్లకు విస్తరించిందని తెలిపారు. నేడు భారత్‌లో 6వేలకు పైగా సాంకేతిక స్టార్టప్‌లు, స్వచ్ఛ శక్తి, ఆధునిక పదార్థాలు వంటి రంగాల్లో పనిచేస్తున్నాయని అన్నారు. మార్కెట్ అవసరాలను అందిపుచ్చుకునేందుకు ఇండియా ఏఐ మిషన్ కింద 10వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నామన్నారు. ఇందులో భాగంగా సిఎస్ఐఆర్-ఐఐసిటి ప్రాంగణంలో 200కోట్ల వ్యయంతో ప్రపంచ స్థాయి సైన్స్ సిటీ నిర్మాణంలో ఉందన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు రామన్ ఎఫెక్ట్ గురించి చదివిన విషయం తనకు ఇప్పటికీ గుర్తుందని, తెలుసుకోవాలనే కుతూహలం చరిత్రను ఎంతగా మార్చగలదో రామన్ నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇస్రో, డిఆర్‌డిఓ ప్రతినిధులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఢిల్లీలోనూ రాంచందర్‌రావు గల్లీ మాటలు తగునా

### విషబీజాలు వేస్తోన్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, కెటిఆర్

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** సబర్మతికి మూసికి సంబంధంలేదని ఢిల్లీకి పోయి కూడా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు గల్లీ మాట్లలు మాట్లాడు తున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో 150 కోట్ల విలువైన కోకా పెట్ భూములు కేవలం ఒక్క రూపాయికే శారదా పీఠానికి భములు ఇచ్చారనీ భువన గిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలలోనచ్చిన వారి కోసం భూములను పప్పుబెల్లాలవలె బిఆర్ఎస్ నాయకులు పంచారనీ ఆవేదన చెందారు. శారదా పీఠం భూమిని వాళ్ల అనుమతితో శంషాబాద్ తరలిస్తున్నారనీ ఆయన వివరించారు. శారద పీఠం ఉన్న ఏరియాలో మంజీరా నీళ్ల తో ప్రజలకు మంచినీళ్లు అందించడానికి వాటర్ వర్క్స్ జరుగుతున్నవనీ ఆయన తెలిపారు. కోర్ అర్బన్ ఏరియాలో మెట్రో, మూసి ని అభివృద్ధి చేయడం ప్రజల కోసమేఎక్కడ అభివృద్ధి జరగొద్దని హరీశ్ రావు కెటిఆర్‌లు అడ్డు పడుతున్నారనీ విమ ర్శించారు. బావ, బామ్మర్ది హరీశ్‌రావు, కెటిఆర్ పొజిషన్ ఏందో తెలియదు మేము అపొజిషన్ అంటున్నారనీ ఎద్దేవా చేశారు. మా ప్రభుత్వానికి కూడా భక్తి, శ్రద్ధలు ఉన్నాయి వేములవాడ, సమ్మక్క సారక్క దేవాలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందనీ తెలిపారు. రాష్ట్రంలో మంచి జరిగితే మళ్లీ కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కడతారని భయంతోనే హరీష్ రావు, కెటిఆర్ విషబీజాలు వేస్తున్నారనీ అన్నారు. మీలాగ కమిషన్ల కోసం కాళేశ్వరం కట్టలేదనీ విమర్శించారు. గుజరాత్‌లో మోడీ సబర్మతిని అభివృద్ధి చేసినట్లు తెలంగాణలో మూసీ అభివృద్ధి చేయొద్దా? అని కిరణ్ ప్రశ్నించారు. సబర్మతికి, మూసీకి సంబంధం లేదని రామచందర్‌రావు భాష్యం చెప్పడం తెలంగాణను తక్కువచేసి చూపడమేఅని అన్నారు. మూసీకి సబర్మతికి ఎందుకు సంబంధం లేదనీ గాంధీనగర్‌లో ఉన్న నది ఒడ్డున ఎన్ని ఇళ్లు తీశారు అని ప్రశ్నించారు. మీరు అక్రమంగా తొలగించి వచ్చు కానీ ఇక్కడ చేయ కూడదా? బిఆర్ఎస్ మాట్లాడిన గంట తర్వత బిజెపి మాట్లాడుతుందని ఎత్తి చూపారు.

## డిజిపికి తెలంగాణ బిసి కమిషన్ లేఖ

### కుమ్మెర బాధితులకు భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ శనివారం రాష్ట్ర డిజిపి బి.శివధర్‌రెడ్డికి లేఖ రాశారు. నాగంకర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఈనెల 18న జరిగిన సంఘటనలో బాధితులైన కుటుంబానికి భద్రత ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. చనిపోయిన రెండు నెలల పాప తల్లి మోనిక బాలింత కావున ఆమెకు విశ్రాంతి అవసరమని, మెడికల్ చెకప్‌కు అవసరమైన వైద్య సదుపాయాలు ఆ కుటుంబానికి చేయాలని కోరడం జరిగింది. ఆ పాపను పూడ్చిన సమాధికి ఎటువంటి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు. సంఘటన జరిగిన తర్వాత అనేక బీసీ సంఘాలు న్యాయం కోరుతూ కమిషన్‌కు విజ్ఞప్తులు రావడం జరిగిందని, ఆ విజ్ఞప్తుల మేరకు కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి ఈనెల 24న కుమ్మెర గ్రామంలో జాతర జరిగిన ప్రాంతానికి వెళ్లి జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్‌పి) సమక్షంలో సంఘటన వివరాలు సేకరించడం జరిగింది. పాప సమాధి వద్దకు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఆ తరువాత బాధితుల కుటుంబం ఇంటికి చేరుకొని శిథిలావస్థలో ఉన్న ఆ ఇంటిని బీసీ కమిషన్ పరిశీలించడం జరిగింది. ప్రజా సంఘాల వారు కమిషన్ దృష్టికి సంఘటన వివరాలను తీసుకొచ్చారు. చనిపోయిన పాప తండ్రి గణేష్ తల్లి మౌనిక నాయనమ్మ చంద్రకళలతో కమిషన్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో సుమారు 45 నిమిషాలు మాట్లాడి వారి వివరాలను తెలుసుకొన్నామని డీజీపీకి తెలపటం జరిగింది.

## గొడవ కాదు.. ఉపిరితిత్తుల సమస్యతో బాలిక మృతి

### నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజక వర్గంలో కొంగర మల్లన్న జాతర వద్ద ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది వాస్తవమే కానీ, ఆ పాప మృతికి ఘర్షణ కారణం గొడవ కాదనీ నెలలు నిండక ముందు పుట్టడంతో ఊపిరితిత్తుల్లో ఏర్పడిన సమస్య కారణంగా బాలిక మృతి చెందినదని నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి తెలిపారు. గాంధీభవన్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతూ ఫిబ్రవరి 18న ఘర్షణ జరిగితే 21 వ తేదీన ఆ పాప మృతి చెందారనీ ఆయన వివరించారు. ఆ పాప మృతి అత్యంత బాధాకరమనీ,అయితే మరణానికి అక్కడ ఘర్షణ కారణం కాదనీ చెప్పారు. కొబ్బరి కాయలు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారనే అంశంలో గొడవ మొదలైందని, పాప తండ్రి గణేష్ తాను ఎక్కువ ధరలకు కొనని గొడవకు దిగారు. గణేష్‌ను సముదాయించే క్రమంలో శ్రీనివాస్ రెడ్డి ల మధ్య ఘర్షణ జరిగింది.ఇక్కడ జరిగిన గోడవలతో పోలీసులకు రెండు వర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. గణేష్ కూతురు నెలల నిండక ముందే పుట్టింది ఆమె లంగ్స్ సమస్యలతో





బాధ పడుతుంది ఈ క్రమంలో ఆ పాప మరణించడం జరిగిందనీ మల్లు రవి తెలిపారు. అయితే ఆ పాప మరణా నికి ఇక్కడ జరిగిన ఘర్షణకు ఎలాంటి సంబంధం లేదనీ మల్లు రవి పేర్కొన్నారు. ఘర్షణ జరిగిన మూడు రోజుల తర్వాత గణేష్ వాళ్లు పాపను ఘర్షణలో చంపేసారని తప్పుడు ఫిర్యాదు చేశారనీ పేర్కొన్నారు.అంతే కాకుండా ఆ పాప తల్లి ఎస్సీ కులస్తురాలుకాదు అయిన కూడా వాళ్ళు ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని కోరుతున్నారని ఆయన వివరించారు.ఘర్షణ జరిగే సమయంలో ఎక్కడ కూడా పాపలేదని మల్లు రవి అన్నారు.

ఇక్కడ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు తిరుపతి రెడ్డి కలిసి రాజకీయాలు చేసి తప్పు దోవ పట్టిస్తున్నారనీ ఆయన ఆరోపించారు. ప్రజా సంఘాలు, మీడియా ప్రతినిధులు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల పక్షంలో ఉందనీ,అన్యాయం చేసిన వారు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోవద్దని అన్నారు. అన్యాయంగా ఎవరు బలి కావొద్దు అన్నదే మా లక్ష ్యం అని కూడా అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.అభివృద్ధి, సంక్షేమ రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుంది.స్పీకర్ తో సహా 5 గురికిఎస్సీలకు మంత్రి పదవులు ఇవ్వడం జరిగిందనీ చెప్పారు. అన్ని రంగాలలో బడుగు బలహీన వర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. చిన్న పాప మరణాన్ని ఒక దురదృష్టవశాత్తు జరిగిన చర్య ను రాజకీయాలు చేయవద్దని కోరారు. ప్రతిపక్ష పార్టీలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ సమగ్రంగా తెలుసుకోడానికి గ్రామంలో గ్రామ సభ పెట్టి వివరాలు తెలుసుకొని సంఘటన వివరిస్తున్నామని చెప్పారు.

# ఇరాన్‌ను నాశనం చేస్తాం

## ట్రంప్ తీవ్ర హెచ్చరిక

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** ఇరాన్‌పై యుఎస్-ఇజ్రాయెల్ చేపట్టిన సంయుక్త దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. తాము ఎన్ని హెచ్చరికలు చేసినా ఇరాన్ అణుకేంద్రాలను పునర్నిర్మించడానికి.. క్షిపణులను అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. అందువల్లే ఆ దేశానికి వ్యతిరేకంగా భారీ సైనిక చర్య చేపట్టామని వెల్లడించారు. ఇక ఎప్పటికీ ఇరాన్ అణ్వాయుధాలను కలిగి ఉండకుండా వాటిని పూర్తిగా నాశనం చేస్తున్నామన్నారు. ఆ దేశ నాయకులు ఇప్పటికైనా తమ మాట వినకపోతే మొత్తం దేశాన్ని నాశనం చేస్తామని హెచ్చరించారు.

ప్రపంచంలోని ఉగ్రవాదానికి ఇరాన్ అతిపెద్ద మద్దతుదారని ట్రంప్ అన్నారు. ఇటీవల నిరసనలు చేపట్టిన తన సొంత పౌరులను అక్కడి ప్రభుత్వం వీధుల్లో దారుణంగా చంపేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాద పాలనలో ఉన్న దేశం దగ్గర అణ్వాయుధాలు ఉండడం ప్రమాదకరమని.. అందువల్లే వాటిని నాశనం చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఇరాన్ పాలకుల ముప్పు నుంచి అమెరికాను రక్షించుకోవడమే తమ లక్ష్యమన్నారు. ఇకనైనా అణ్వాయుధాల కోసం వారు చేసే దుర్మార్గపు ప్రయత్నాలు మానుకోవాలని.. లేదంటే మరిన్ని తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# ఇక పాక్‌పై దాడులకు ఆత్మాహుతి దళాలు రెడీ


**కాబూల్, ఫిబ్రవరి 28:** అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. తాలిబన్లే లక్ష్యంగా అఫ్గన్‌లోని అనేక పెద్ద నగరాలపై పాక్ సైన్యం వైమానిక, బాంబు



దాడులకు దిగింది. బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు పాకిస్తాన్ ప్రకటించింది. సరిహద్దుల వెంబడి వివిధ విభాగాల్లో తాలిబన్ పోస్ట్‌లు, ప్రధాన కార్యాలయాలు, ఆయుధ డిపోలపై వైమానిక, భూ దాడులను నిర్వహించినట్టు పాకిస్థాన్ విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తమ సైన్యం భీకర దాడులతో భయపడిపోయిన తాలిబన్లు తమ పోస్టుల వద్ద తెల్లజెండాలు పట్టుకుని ఊపారని నివేదించింది. అంతకు ముందు గురువారం రాత్రి పాకిస్థాన్‌పై తాలిబన్ సైన్యం భీకర దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, పాక్ దాడులతో రగిలిపోయిన తాలిబన్లు ప్రతీకారంగా ఆత్మాహుతి దళాలను సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు అఫ్గన్‌లోని నంగర్‌హార్‌కు చెందిన ప్రభుత్వ మీడియా బఖ్తర్ ఆత్మాహుతి దళం ఫోటోను పంచుకుంది. బాంబర్లు పేలుడు పదార్థాలు ఉన్న దుస్తులు, కారు బాంబులతో ప్రధాన లక్ష్యాలపై దాడులకు సిద్ధంగా ఉన్నారని అఫ్ఘన్ భద్రతా వర్గాలు చెప్పినట్లు పేర్కొంది. పాకిస్థాన్ సరిహద్దుల్లో డ్యూరాండ్ రేఖ వెంబడి పక్తియా, పక్తికా, ఖోస్ట్ ప్రావిన్సులు సహా పలు ప్రాంతాల్లో తీవ్రమైన దాడులు, ప్రతీకార చర్యలు కొనసాగుతున్నట్టు తాలిబన్ డిప్యూటీ అధికార ప్రతినిధి హమదుల్లా ఫిత్రాత్ పేర్కొన్నారు. మరోవైపు, ఇరు దేశాలూ ప్రాణనష్టంపై పొంతనలేని లెక్కలు వెల్లడించడం గమనార్హం. తమ దాడిలో 133 మంది తాలిబన్ సైనికులు హతమయ్యారని, మరో 200 మందికిపైగా గాయపడ్డారని, 27 పోస్ట్‌లను ధ్వంసం చేశామని పాకిస్థాన్ ప్రకటించింది. అటు తాలిబన్లు కూడా 55 మంది పాక్ సైనికులు చనిపోయారని, 19 పోస్ట్‌లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నంగర్‌హార్‌లో తమ సైనికులు 8 మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 11 మంది గాయపడ్డారని, 13 మంది పౌరులకు గాయాలైనట్టు వెల్లడించారు. అఫ్గన్‌లో తాలిబన్లే లక్ష్యంగా జరిపిన వైమానిక దాడుల అనంతరం కాందహార్ గగనతలంలో పాక్ వైమానిక దళ యుద్ధ విమానాలు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్టు పీటీవీ పేర్కొంది. ఎటువంటి దాడులనైనా ఎదుర్కోడానికి పాక్ సాయుధ బలగాలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్టు తెలిపింది.

# ఇరాన్ దాడులతో వణుకుతున్న గల్ఫ్ నగరాలు

**దుబాయి, ఫిబ్రవరి 28:** అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో రగిలిపోయిన ఇరాన్ పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లతో విరుచుకు పడుతోంది.ఇరాన్ దెబ్బకు గల్ఫ్ దేశాల రాజధానులైన దుబాయ్, రియాద్, అబుదాబీ, దోహా, మనామా నగరాలు వణుకుతున్నాయి. ముఖ్యంగా యునైటెడ్ అరబ్ ఎమిరైట్స్‌లోని దుబాయ్‌పై ఇరాన్ బాంబుల వర్షం కురిపిస్తోంది. దీంతో ఆ దేశంలోని అన్ని విమానాశ్రయాలను మూసివేశారు. ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్ అల్ ముక్తమ్ విమానాశ్రయాన్ని భద్రతా కారణాల రీత్యా మూసివేసినట్టు దుబాయ్ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ప్రకటించింది. ప్రస్తుతం పరిస్థితుల్లో ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రయాణాలు సురక్షితం కాదని, తదుపరి



సమాచారం కోసం సంబంధిత విమానయాన సంస్థలను నేరుగా సంప్రదించాలని సూచించింది. పరిస్థితిని నిరంతరం గమనిస్తూ ఉంటామని, సమాచారం ఎప్పటికప్పుడు అందజేస్తామని తెలిపింది. అటు, ప్రపంచంలోనే అత్యతం ఎత్తైన భవనం బూర్జ్ ఖలీఫాను సైతం ఖాళీ చేయించారు. ఇరాన్ భీకర దాడులతో దుబాయ్ నగరవ్యాప్తంగా పేలుళ్ల నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే బూర్జ్ ఖలీఫాను మూసివేసినట్టు అధికారులు తెలిపారు. భారీ పేలుడు శబ్దాలను విన్నామని, తమ కిటికీలు, తలుపులు షేక్ అయ్యాయని ప్రత్యేక్ష సాక్షులు ఏఎఫ్‌పీ న్యూస్ ఏజెన్సీకి తెలియపారు. అబుదాబిలోని నివాస ప్రాంతంలో క్షిపణి శిథిలాల పడటంతో ఆసియా పౌరుడు ఒకరు మరణించాడని యూఏఈ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇటువంటి చర్యలు పౌరుల భద్రతకు ముప్పు ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీసే పిరికిపంద చర్య అని యూఏఈ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ సంయుక్త ఆపరేషన్‌తో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకుంది. ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన ఈ దాడులకు పెంటగాన్ ఆపరేషన్ ఎపిక్ ఫ్యూర్థీ అని పేరు పెట్టింది. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్ మొహమ్మద్ పాక్‌పూర్ ఈ దాడుల్లో మరణించారని ఇజ్రాయెల్ పేర్కొంది. ఇజ్రాయెల్ సైన్యం క్షిపణి దాడులకు ఇరాన్ తీవ్రంగా ప్రతిస్పందించింది. ఊహించన రీతిలో అమెరికా మిత్రదేశాల్లోని దాని స్థావరాలను టార్గెట్ చేసింది. దీంతో అన్ని గల్ఫ్ దేశాలూ తమ విమానాశ్రయాలను, గగనతలాలను మూసివేశాయి.







శనివారం ఇజ్రాయెల్, అమెరికా దళాల బాంబుల వర్షంతో దగ్ధమవుతున్న ఇరాన్‌లోని టెహ్రాన్ సహా పలు ప్రాంతాలు

# భీకర పోరు

>> రోరింగ్‌లయన్ అని ఇజ్రాయెల్, ఎపిక్‌ఫ్యూరీ అని అమెరికా పేర్లుపెట్టి మరీ క్షిపణుల దాడులుచేస్తున్నాయి. మొదటి దాడి నేరుగా ఇరాన్ మత పెద్ద అయతొల్లా ఖమైనీ నివాసం, కార్యాలయం, అధ్యక్షభవనాలపైనే జరిగాయి. అయితే ఈ దాడుల్లో ఇరాన్ మతపెద్ద ఖమైనీ చనిపోయారని ఇజ్రాయెల్‌ప్రకటించింది. అయితే అదేమీ లేదని తమ మతపెద్ద ఇరాన్ ఇతర రక్షణ ప్రతినిధులందరూ సురక్షితంగానే ఉన్నట్లు ఇరాన్ ప్రకటించింది. అయితే ఇరాన్ రక్షణమంత్రి అజీజ్‌నాసర్ జాదే, ఆర్మీ చీఫ్ అమీర్ హాతామీ ఇంకా అనేకమంది సీనియర్ అధికారులు మృతిచెందారని ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే తమకు ఎవరి అవసరం లేదని, తమను తామేరక్షించుకుంటామంటూ ఇరాన్ ఆర్థికమంత్రి ప్రకటించారు. ఇదిలా ఉంటే ఇరాన్ నాయకత్వాన్ని మార్చేసామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ప్రకటిస్తే అదేమీ సాధ్యంకాదని ఇరాన్ ఆర్థికమంత్రి ప్రకటించారు. తమనుతాము రక్షించుకోగలమనిప్రకటించిన ఇరాన్ అమెరికా మిత్రదేశాలయిన కువైట్, యుఎఇ, సౌదీ అరేబియా, ఖతార్, బహ్రెయన్ దేశాల్లోని అమెరికా ఎయిర్ బేస్, సైనికస్థావరాలపై మూకుమ్మడి దాడులుచేసింది. దీనితో మద్యప్రాచ్యంలోని దేశాలన్నీ ఎయిర్‌బేస్‌లను మూసివేసాయి. విమాన సర్వీసులు నిలిపివేసాయి. అణ్వాయుధ తయారీని ఇప్పటికైనా నిలిపివేయాలని లేదంటే ఇరాన్‌నునాశనంచేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు పిలుపునిచ్చారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్ తదితర 30 నగరాలే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు దాడులు చేసాయి. అనేక మంది ఇరానియన్ పౌరులు మృతిచెందారని ఇరాన్‌ప్రకటించింది. ప్రతీకారం మూల్యం భారీగా ఉంటుందని హెచ్చరించింది. ఇలా ఉంటే మతపెద్ద ఖమైనీ, అధ్యక్షుడు పెజెస్కియాన్‌లను సురక్షిత స్థావరాలకు తరలించామని, వారు సజీవంగా ఉన్నట్లు వెల్లడించిన ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చి ప్రకటనలను ఇజ్రాయెల్ కొట్టివేసింది. సుమారు 30 నగరాలపైఏకకాలంలో దాడులుచేయడంతో పౌరులు ఇళ్లనుంచి బయటికి రావడమేమానేసారు. ఒక స్కూలుపై క్షిపణి దాడి జరగడంతో 50 మందికిపైగా విద్యార్థులు చనిపోయారు. డజన్లకొద్దీ గాయాలపాలయ్యారు. సౌదీ అరేబియాలోని బుర్జ్‌ఖలీఫాను ఖాళీచేయించారు. అలాగే అబూదాబి, రియాద్, ఖతార్, ఓమన్ బహ్రయిన్ దేశాల్లోని ఎయిర్‌బేస్‌లు, అమెరికా స్థావరాలన్నింటిపైనా ఇరాన్ దాడులుచేస్తుండటంతో ఆదేశాలు గగనతలాలన్నింటినీ మూసివేసాయి. అయితే ఇరాన్‌పై అమెరికా టోమ్‌హాక్, బంకర్ బస్టర్ బాంబులు, బాలిస్టిక్ క్షిపణులు, యుద్ధఇమానాలు, ప్రెసిషన్ గైడెడ్ బాంబుల్ని అమెరికా ప్రయోగిస్తే ఇజ్రాయెల్ తనదైనశైలిలో క్షిపణిదాడులుచేస్తోంది. సుదూర లక్ష్యాలు సైతం ఛేదించే బాంబులు, క్షిపణులను ప్రయోగిస్తోంది. ఇరాన్ అణు తయారీ వ్యవస్థను నాశనం చేయడమే లక్ష్యమని, మాట వినకుంటే నాశనంచేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌ప్రకటించిన కొద్దిసేపటికే దాడులు భారీ ఎత్తున కొనసాగాయి.

**హార్మోజ్ జలసంధిమూసివేతతో షురూ...**

హార్మోజ్ జలసందిమూసివేతతో అసలు ఆగ్రహావేశాలు వ్యక్తం అయ్యాయి. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకంగా ఉన్న హార్మోజ్ జలసంధి ఇరాన్‌పరిదిలోనే ఉండటంతో అమెరికాతో తలెత్తిన ఉద్రిక్తతలతో మూసివేసింది. దీనితోప్రపంచ ఇంధనరవాణాకు బ్రేక్‌పడింది. దీనికితోడు ఇరాన్ అక్కడే సమీపంలో సైనిక విన్యాసాలు, క్షిపణి ప్రయోగాలుచేసింది. అమెరికా ఈ చర్యను రెచ్చగొట్టేచర్యగా చూసింది. వందలకొద్దీ యుద్ధవిమానాలను అబ్రహాం లింకన్‌యుద్ధనౌకవంటి భారీ నౌకలనున ఇరాన్ సమీపంలోని జలాల్లోకి ప్రవేశపెట్టి ఇరాన్ రాజదాని లక్ష్యంగా దాడులుచేస్తోంది.

**ఇరాన్‌ప్రతీకార దాడులు**

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలుచేస్తున్న దాడులకుప్రతిగా ఇరాన్‌సైతం దాడులుచేసింది. సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాల్లో ఉన్న అమెరికా సైనిక, ఎయిర్‌బేస్‌లే లక్ష్యంగా క్షిపణులతో విరుచుకుపడింది. దీనితో మొత్తం అన్నింటినీ మూసివేసారు. సైనికులను అప్రమత్తంచేసిన దేశాలుప్రతిగా గగనతలాలన్నింటినీమూసివేసాయి. జెరూసలెం లక్ష్యంగా ఇరాన్ కూడా భారీ క్షిపణులతో విరుచుకుపడింది. అయితే వీటిని తమ వైమానిక రక్షణవ్యవస్థ కూల్చివేస్తోందని ఇజ్రాయెల్‌ప్రకటించింది. అబుదాబిలో యూఏఈ ఎయిర్‌ఫోర్స్, యూఎస్ ఎయిర్‌ఫోర్స్ కలిసి అల్ ధఫ్రా ఎయిర్ బేస్‌ను పంచుకుంటాయి. దుబాయిలోని జబేయ్ అలీ పోర్ట్‌ను యూఎస్ నేవీ వాడుకుంటుంది. ఇక్కడ అమెరికా యుద్ధ నౌకలు, విమానాలు దిగుతుంటాయి. దోహాలో అల్ ఉడెయిడ్ ఎయిర్ బేస్‌ను యూఎస్ సెంట్రల్ కమాండ్ వాడుకుంటుంది. సౌదీ అరేబియాలో 2,000 మందికిపైగా అమెరికన్ సైనికులున్నారు. ఇక్కడి బేస్ అమెరికా సైన్యానికి కీలక స్థావరంగా ఉంది. మిస్సైల్స్, ఇతర ఆర్మీ స్థావరాలు వంటివి ఇక్కడున్నాయి. బహ్రెయిన్‌లోని మనామా హెడ్ క్వార్టర్స్‌లోని అమెరికాకు చెందిన ఐదో నావికా స్థావరంపై ఇరాన్ మిస్సైల్ దాడి చేసింది. ఈ మిస్సైల్స్‌ను అడ్డుకున్నట్లు బహ్రెయిన్ ప్రకటించింది. మిగతా వివరాలు తర్వాత వెల్లడిస్తామని తెలిపింది. అయితే, ఈ దాడుల్లో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం లేదని ఖతార్, సౌదీ ప్రకటించాయి. యుద్ధం నేపథ్యంలో ఇరాన్, ఇరాక్, కువైట్, బహ్రెయిన్, ఖతార్‌లలో ఎయిర్ స్పేస్‌ను ప్రస్తుతానికి మూసివేశారు.

# ఇరాన్‌పై అమెరికా వార్.. ఐక్యరాజ్యసమితి అత్యవసర సమావేశం

**న్యూయార్కు, ఫిబ్రవరి 28:** ఇరాన్‌పై ఇజ్రాయేల్, అమెరికా సైనికదాడులతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్ సైతం తగ్గేదేలే అంటూ గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై క్షిపణులతో విరుచుకుపడుతోంది. ఫలితంగా యుద్ధ తీవ్రత కారణంగా భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవిస్తున్న పరిస్థితుల్లో ఐక్యరాజ్యసమితి అత్యవసరంగా భేటీకానుంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై అమెరికా, ఇజ్రాయేల్ చేపట్టిన సైనిక దాడుల నేపథ్యంలో ఐరాస సమావేశం ఆసక్తి రేపుతోంది. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్న వేళ.. ఐక్యరాజ్యసమితిలోని 15 మందితో కూడిన బృందం సాయంత్రం నాలుగు గంటలకు న్యూయార్క్‌లో అత్యవసరంగా భేటీ అవుతోంది. భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 2 గంటలకు ఈ సమావేశం జరుగనుంది. ఇరాన్‌పై ఇజ్రాయేల్, అమెరికా సంయుక్తంగా చేపట్టిన సైనిక దాడులను ఖండిస్తూ రష్యా, చైనా, ఫ్రాన్స్, బహ్రెయిన్, కొలంబియా దేశాలు ఐరాస అత్యవసర భేటీని కోరాయి. ఈ సమావేశానికి బ్రిటన్ అధ్యక్షత వహించనుంది. ఇప్పటికే యూఎన్ జనరల్ సెక్రటరీ ఆంటోనియో గుటెర్స్ ఇరాన్‌పై దాడులను తీవ్రంగా ఖండించిన విషయం తెలిసిందే.

# విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయండి

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. విద్యా రంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి? అంటూ ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గు చేటు అని, విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇది అని అన్నారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముంది? అంటూ ప్రశ్నించారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకు? అన్నారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా? అన్నారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుండి 45కు పెంచడం దుర్మార్గం అని, పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇది అన్నారు.

# రాజ్యసభ నామినేషన్‌పై ఆశాభావం వ్యక్తం చేసిన శ్యామ్ మోహన్ అనంతుల

**హైదరాబాద్,ఫిబ్రవరి 28:** తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ చర్యల కమిటీ ఉపాధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ మోహన్ అనంతుల తన ఆరు దశాబ్దాలకుపైగా పార్టీకి అందించిన సేవలను భారత జాతీయ కాంగ్రెస్ గుర్తించి, తెలంగాణ నుంచి రాజ్యసభకు తనను నామినేట్ చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. శనివారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, పార్టీ బలోపేతం మరియు దాని సిద్ధాంత పరిరక్షణకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. ఆదివారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్)కే.సి. వేణుగోపాల్ తదితర సీనియర్ నాయకులతో భేటీ కానున్నారు.ఏప్రిల్‌లో తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్న నేపథ్యంలో ఆయన పర్యటనకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సమావేశాల్లో సంస్థాగత అంశాలు, తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, అలాగే రాజ్యసభ ఎన్నికల వ్యూహంపై చర్చలు జరిగే అవకాశం ఉంది.పార్టీ పట్ల నిరంతర నిబద్ధత, విశాల అనుభవం, గ్రామస్థాయిలో బలమైన అనుబంధం కారణంగా శ్యామ్ మోహన్ అనంతుల పేరు ప్రముఖ అభ్యర్థుల జాబితాలో వినిపిస్తోంది. జాతీయ నాయకత్వంతో ఆయన భేటీలు పార్టీ వర్గాల్లో ఆసక్తిగా గమనించబడుతున్నాయి.

## వారం - వర్జ్యం

01-03-2026, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
త్రయోదశి రా.7.12
పుష్యమి ఉ.8.35
వర్జ్యం : రా.9.00-10.33
దు.సా.4.37-5.24
శుభసమయం: ఉ.6.30-7.30, సా.6.30-7.00
రాహుకాలం - సా.4.30-6.00

## వారఫలం

**మేషం :** కుటుంబంలోని పెద్దలు, వృద్ధులు పదేపదే విసుగు తెప్పిస్తారు. వాళ్ళను ఏమీ అనలేని పరిస్థితి ఏర్పడుతుంది.వస్త్రలాభం.

**వృషభం:** ఇతరుల సలహాలు, అతి జాగ్రత్తలు విసుగు పుట్టిస్తాయి. నిజమైన మిత్రులెవరో, శత్రువులెవరో తెలుసుకుంటారు.ధనలాభం.

**మిథునం:** గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి ప్రణాళికను రూపొందిస్తారు. అభివృద్ధికి కృషి చేస్తారు.

**కర్కాటకం:** ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తిని కనబరుస్తారు. వ్యాపారస్తులకు వ్యక్తిగత నైపుణ్యానికి తగినటువంటి అవకాశాలువస్తాయి.

**సింహం:** వాయిదా పడుతున్న కోర్టు వ్యవహారాలు పరిష్కారదశకు వస్తాయి. రహస్యమైన చర్చలను సాగిస్తారు.

**కన్య :** బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. సంఘంలో గుర్తింపు కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పరచుకుంటారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** మొండి బాకీలు వసూ లవుతాయి. అనుకోని అతిథుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. వ్యవహారాలలో విజయం.

**ధనుస్సు:** కొత్త వ్యాపార, విద్యా సంబంధితమైన విషయములకు గృహ కార్య క్రమములను ప్రారంభించుటకు అనుకూలం.ధనలాభం.

**మకరం:** స్నేహితుల సహకారము పూర్తిగా లభించుటవలన కొన్ని కార్యక్రమములలో విజయమును చవిచూస్తారు.వాహనసౌఖ్యం.

**కుంభం:** అధికారుల అండదండలు లభించుట వలన వృత్తి యందు రాణించ గలుగుతారు. క్రయవిక్రయాలలో జాగ్రత్తలు అవసరం.

**మీనం :** ఆస్తి విషయంలో ఒప్పందాలు కుదురుతాయి. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక

>> పిలుపునిచ్చారు. ఈ వేడుకను పురస్కరించుకొని 99 రోజుల పాటు జరిగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి మండలస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన ప్రణాళికను వెంటనే సిద్ధం చేసి ఆచరణలో చూపెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక లోగో తయారు చేయాలని, రాష్ట్రమంతటా 99 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను షెడ్యూలును రూపొందించాలని సీఎస్‌ను ఆదేశించారు. ఫైళ్లలో ఉన్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో ఫలితాలుగా మారాలని, ప్రజలకు పథకాల ప్రయోజనం ప్రత్యక్షంగా చేరేలా యంత్రాంగం మొత్తం ఒకే లక్ష్యంతో పనిచేయాలని సీఎం సూచించారు. ఈ 99 రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్‌తో పాటు అన్ని విభాగాలు, రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని ఆఫీసుల్లో పారిశుద్ధం, పరిశుభ్రత డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌తో పాటు ప్రతి శాఖ, ప్రతి జిల్లా, ప్రతి అధికారి మిషన్ మోడ్‌లో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో శనివారం సాయంత్రం అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎస్ రామకృష్ణారావు, డీజిపి శివధర్‌రెడ్డితో పాటు సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,సిఎంవో అధికారులు, అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వచ్చే 99 రోజులు అత్యంత కీలకమని, ప్రతి రోజును అమూల్యంగా భావించాలని అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకుండా పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమ పురోగతిని వ్యక్తిగతంగా పరిశీలిస్తానని, క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తానని సీఎం తెలిపారు. అధికారుల పనితీరు లోపాలను సహించబోమని హెచ్చరించారు. సమూల మార్పులతో సాంకేతిక సంస్కరణలు అమలు చేసేందుకు సీనియర్ ఐఏఎస్ జయేష్ రంజన్ అధ్వర్యంలో ప్రత్యేక కమిటీ వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మూడు వారాల్లో కమిటీ తమ నివేదికను అందజేయాలని చెప్పారు. ప్రతి విభాగం ఈ ఆఫీస్ విధానం, డిజిటల్ గవర్నెన్స్ అమలు చేయాలని, అన్ని శాఖలకు సంబంధించిన డేటా నిల్వ చేస్తున్న పాత కాలం సర్వర్‌లను రాబోయే 20 సంవత్సరాలకు సరిపడేలా అప్ డేట్ చేసుకోవాలని చెప్పారు. సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలని, ఇందులోనూ సాంకేతికత ను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌తో పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరం, విదేశీ పర్యటనలతో రాష్ట్రానికి దాదాపు రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఈ ఎంవోయూలన్నీ ఫలవంతమయ్యేలా కార్యదర్శులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, అవి గ్రౌండయ్యేంత వరకు సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ ద్వారా ఈ పెట్టుబడులన్నీ సాకారమైతే తెలంగాణ పారిశ్రామిక రంగం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం, అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈరోజుతో ప్రభుత్వం రెండేళ్లు మూడు నెలలు పూర్తి చేసుకుందని, ప్రజలు కోరుకున్న మార్పును స్వాగతిస్తున్నారని తెలిపారు. అందుకే వరుస ఎన్నికల్లో ప్రజలు తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని అన్నారు. ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు పునరంకిత భావంతో ముందుకు సాగాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇప్పటివరకు సాధించిన విజయాలను నిజాయితీగా అంచనా వేసుకుని, ఎక్కడ లోటుపాట్లు ఉన్నాయో గుర్తించాలని అధికారులను హెచ్చరించారు. వచ్చే ఎన్నికల నాటికి మిగిలిన రెండేళ్లు తొమ్మిది నెలలకు సరైన దిశా నిర్దేశంతో కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. ప్రజలు చూపిన విశ్వాసాన్ని మాటలతో కాకుండా సుపరిపాలనతో గౌరవించాల్సిన బాధ్యత తనతో పాటు అధికారులు అందరిపైనా ఉందని అన్నారు.

# బతుకులు బుగ్గి బుగ్గి

>> నిండిపోయింది. ఒక్కసారిగా భగ్గుమని ప్రమాదం సంబవించింది. మంటల్లో నుంచి తప్పించుకోలేక 20 మంది మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో సూర్య ఫైర్ వర్క్స్ బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో భారీ పేలుడు సంభవించడంతో సుమారు 20 మంది సజీవ దహనమయ్యారు.. వీరిలో 20 మంది మంటల్లోనే సజీవ దహనం .. మృతుల్లో 9 మంది మహిళలు..9 మంది పరిస్థితి విషమం ప్రాణాలతో సురక్షి తంగా బయటపడ్డ ఇద్దరు కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో.. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో స్లాబ్‌కు పగుళ్ల వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో.. కొన్ని గంటల్లో మాటలను అదుపుచేశారు. ఘటన జరిగిన సమయంలో 31 మంది కూలీలు.. ఆ కేంద్రంలో పని చేస్తున్నారు. ముగ్గురు కాకినాడ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మొత్తం 25 మంది ఈ ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అగ్ని ప్రమాదం జరిగిందని తెలియడంతో హుటా హుటీనా సామర్లకోట జూనియర్ కళాశాలలో హెలిపాడ్ దిగి రోడ్డు మార్గం గూండ వేట్లపాలెం ఘటన స్థలానికి వచ్చి స్వయంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సంఘటన వివరాలను సీఎం చంద్రబాబుకు వివరించారు. రెవెన్యూ, పోలీస్. అగ్నిమాపక శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు స్వయంగా మాట్లాడి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ,అగ్ని ప్రమాదంలో గాయపడిన ప్రమాద బాధితుల కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. వారందరికీ మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. అక్కడినుండి సామర్లకోట పిహెచ్ సీ సెంటర్ కు చేరుకొని క్షతగాత్రులతో మాట్లాడి సంఘటన వివరాలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు వెంట హోమ్ శాఖ మంత్రి అనిత, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, గున్నం చంద్రమోళి, మాజీ ఎమ్మెల్యే వర్మ బాధితులను పరామర్శించారు. ఈ ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలకు రూ.2లక్షలు, క్షత్తగాత్రులకు రూ.50 వేలు ప్రకటించారు. డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, శాసనసభ్యులు పంతం నానాజీ బాణాసంచా తయారీ పేలుడు సంఘటన స్థలానికి చేరుకుని విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను పరామర్శించి అన్ని విధాల ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పేలుడు ఘటన పై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి చెందారని, దుర్ఘటనలో కార్మికులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

**వేట్లపాలెం ప్రమాదంపై సిఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ వేట్లపాలెంలో జరిగిన ప్రమాదం పైన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి త్రీవ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మార్చి మొదటి వారంలో కడియం, దానం అనర్హతలపై స్పీకర్ తీర్పు

### కడియం శ్రీహరికి వింత పరిస్థితులు

### ఏర్పడ్డాయన్న ఎమ్మెల్యే కెపి వివేకానంద

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** తెలంగాణలో పార్టీ ఫిరాయింపులపై మొత్తం 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ఫిర్యాదు రాగా, ఇప్పటికే 8 మంది ఎమ్మెల్యేలకు సంబంధించిన పిటీషన్లపై తీర్పు వెలువడింది. ఇక దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన పిటీషన్లపై మాత్రమే విచారణ పెండింగ్‌లో ఉంది. ఈ క్రమంలో శుక్రవారం విచారణకు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గైర్హాజరయ్యారు. దీంతో ఆయనకు సంబంధించిన పిటీషన్‌పై తదుపరి విచారణ మార్చి 2కు స్పీకర్ వాయిదా వేశారు. శనివారం స్పీకర్ వద్ద విచారణకు కడియం శ్రీహరి హాజరయ్యారు. మొదటి వారంలో దానం నాగేందర్‌పై దాఖలైన పిటీషన్‌పై విచారణ పూర్తిచేసి వీరిద్దరికి సంబంధిందచిన పిటీషన్లపై తీర్పు వెలువడే అవకాశాలు ఉన్నాయి. కాగా, అనర్హత పిటీషన్‌ను ఎదుర్కొంటున్న కడియం శ్రీహరి శనివారం అసెంబ్లీలో స్పీకర్ కోర్టుకు హాజరయ్యారు. అక్కడ కడియం తరఫున, పిటీషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద తరఫున అడ్వకేట్ల మధ్య వాదోపవాదాలు జరిగాయి. అనంతరం వివేకానంద మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరికి వింత పరిస్థితులు ఏర్పడ్డాయని, బయట తొడ కొడుతుండు లోపల పిల్లి గంతులు వేస్తుండు అని, బయట కేసీఆర్‌ను తిడుతుండు లోపల నేను పార్టీ మారలేదు అని చెప్తుండు అని పేర్కొన్నారు. ఆయన అనేక పదవుల అనుభవించి అవగాహన లేకుండా అయోమయంలో సమాధానం చెప్తుండు అని తెలిపారు. నేను పార్టీ మారినట్లు అపోహాలో బిఆర్ఎస్ వాళ్ళు ఉన్నారు అంటుండు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ దీపదాస్ మున్సి ఒక సారి తెల్వదు, ఇంకోసారి తెలుసు అంటుండు అని పేర్కొన్నారు. పేపర్లో ఫొటో ఎక్కడిది అని అడిగితే అది ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అంటుండు, రాజకీయంగా కడియం శ్రీహరి సమాధి చేసుకుండు అని పేర్కొన్నారు. ఆయన వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. బుకాయింపులతో కాలయాపన చేస్తుండు, నా సోషల్ మీడియా అకౌంట్ ను నా అభిమానులు పోస్ట్ చేస్తున్నారు అని చెప్తుండు. స్పీకర్ ను తప్పుదోవ పట్టించొచ్చు కానీ న్యాయ స్థానంలో తప్పించుకోలేడు కడియం శ్రీహరి కి న్యాయస్థానంలో గుణపాఠం తప్పదు అని పేర్కొన్నారు.

# సర్కార్ నుండి రూ.8,532 కోట్లు ఇప్పించండి

### వినియోగదార్లపై ట్రూఅప్ భారం వేయం

### విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు డిస్కంల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఆమోదించిన కరెంట్ కొనుగోళ్ల కన్నా అయిన వాస్తవిక వ్యయ (ట్రూ అప్) భారం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఈఆర్సీ) కు విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వం ఈ వాస్తవిక వ్యయ భారాన్ని భరించినట్లయితే వినియోగదారులపై నేరుగా వేయబోమని స్పష్టం చేశాయి. ఈఆర్సీలో పవర్ పర్చేస్, రెవెన్యూ ట్రూ అపపై ఈఆర్సీ చైర్మన్ జస్టిస్ దేవరాజు నాగార్జున్, ఇతర సభ్యులతో కలిసి బహిరంగ విచారణ నిర్వహించారు. వార్షిక ఆడిట్ ఆధారంగా విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి ఈఆర్సీ అనుమతించిన మేరకు ఆదాయం రానందువల్ల రెవెన్యూ ఆమోదించిన కరెంట్ కొనుగోళ్ల కన్నా అధిక ఖర్చు చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా విద్యుత్ పంపిణీ సంస్థల అధికారులు కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. వాస్తవిక వ్యయంతో పాటు, 24 గంటల పాటు విద్యుత్ సరఫరా, నిర్ణీత ఒప్పందం మేరకు విద్యుత్ ఉత్పత్తి లేకపోవడం వల్ల బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కరెంట్ కొనుగోళ్లు చేయాల్సి వచ్చిందని వివరణ ఇచ్చారు. ఈ విధంగా 5 వేల మిలియన్ యూనిట్లకు పైగా స్వల్పకాలిక కొనుగోళ్లు చేసినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆమోదించిన కరెంట్ కొనుగోళ్ల కన్నా అయిన వాస్తవిక వ్యయం రూ.6,882 కోట్లుగా ఉందని, అలాగే 2023-24 లో రూ.2,449 కోట్లను ఆమోదించాలని కోరారు. అయితే ఇదే సమయంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ అనుమతించినదాని కన్నా రూ.799 కోట్ల మేర అదనపు ఆదాయం వచ్చిందని, దీన్ని ట్రూడౌన్‌వినియోగదారులకు తిరిగిచ్చేయడంతో అది పోను మిగిలిన రూ.8,532 కోట్లు ప్రభుత్వం నుంచి విడుదలయ్యేలా చూడాలని విద్యుత్ పంపిణీ సంస్థల అధికారులు ఈఆర్సీకి విజ్ఞప్తి చేశారు.

# ఎన్పీడిసిఎల్ చరిత్రలో అత్యధిక డిమాండ్

### 6,057 మెగావాట్లు నమోదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) చరిత్రలోనే అత్యధిక గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 6057 మెగావాట్లు నమోదైంది. గత యేడాది మార్చి 11న 5,816 మెగా వాట్లు గరిష్ఠ డిమాండ్ నమోదు కాగా, ఈ ఏడాది ఫిబ్రవరి లోనే శనివారం అంతకన్నా 241 మెగావాట్లు అత్యధికంగా నమోదు అయ్యిందని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి కె వరుణ్‌రెడ్డి తెలిపారు. అత్యధిక గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 6057 మెగావాట్లు నమోదు కావడం ఎన్పీడీసీఎల్ హిస్టరీలో ఇది తొలిసారని వెల్లడించారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించడానికి ముందస్తు ప్రణాళికతో సత్వర చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. 35 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్ల ఛార్జ్ చేశామని, అలాగే 366 అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు చేశామన్నారు. మరో 7,600 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు చేపట్టామని, ఓవర్‌లోడ్ ఉన్న 33 కెవి 8 ఫీడర్లను విభజన చేశామని, 1,200 కిలో మీటర్ల మేర 33 కెవి ప్రత్యామ్నాయ (ఆల్టర్నేట్) లైన్ల ఏర్పాటు చేశామని వివరించారు.

# హోం శాఖను ఒవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారు

### సిఎం రేవంత్‌పై ఏలేటి మహేశ్‌రెడ్డి ధ్వజం

### కామారెడ్డిలో బిజెఎల్పీ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిందని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి భద్రత లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఓడించి రమణారెడ్డి గెలవడం కాంగ్రెస్ కేడర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజ మెత్తారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయకుండా బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం కక్ష సాధింపు కాదా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కామారెడ్డి, బాన్సువాడ, నాగర్‌కర్నూల్‌లో జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డినే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుందని తెలిపారు. ఎమ్మెల్యే రమణారెడ్డిని పరామర్శించడానికే బీజేపీ నాయకులు వస్తుంటే.. హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయనప్పుడు అధికారంలో ఉండే అర్హత కాంగ్రెస్‌కు లేదని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. హోంశాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఓవైసీ బ్రదర్స్ కు తాకట్టు పెట్టారని ఆరోపించారు. బాన్సువాడలో ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు ఆడిందని దుయ్యబట్టారు.

# రాష్ట్ర భవిష్యత్తును మార్చే ప్రాజెక్టులు

### రోడ్లు బలంగా ఉంటేనే పెట్టుబడులు..

### ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ భవిష్యత్‌ను మార్చె అనేక అభివృద్ధి, మౌళికవసతుల ప్రాజెక్టులకు అకుంరార్పణ చేయడంతోపాటు వాటి అభివృద్ధికి ఒక లక్ష్యంతో రేవంత్‌రెడ్డి నాయ కత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని, వీటి అన్నింటిలో అత్యధికంగా రీజినల్ రింగ్‌రోడ్ రాష్ట్రఆర్థిక పుష్టికి దోహదపడుతోందని ఆర్ అండ్‌బి మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మేనేజింగ్ కమిటీ మరియు జనరల్ కౌన్సిల్ మీటింగ్ 2025-26 కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేగవంతమైన అభివృద్ధి లక్ష్యంగా విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమని, ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిల్డర్లకు ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందిచి బడ్జెట్లు కేటాయిస్తాయి. ప్రాజెక్టులు ప్రకటిస్తాయి. కానీ ఆ ప్రణాళికలకు ప్రాణం పోసేది మీరనీ కాంట్రాక్టర్లను పొగిడారు. మీరు వేసే రోడ్లు ప్రజల ప్రయాణాన్ని సులభం చేస్తాయనీ అన్నారు. మీరు నిర్మించే వంతెనలు దూరాలను తగ్గిస్తాయనీ చెప్పారు. మీరు కట్టే భవనాలు సేవలకు నిలయాలు అవుతాయి, అందుకే నిర్మాణ రంగం అంటే నాకు కేవలం కాంట్రాక్ట్ కాదు అది రాష్ట్ర నిర్మాణం అని ఆయన అభివర్ణించారు. అభివృద్ధికి ప్రధాన పునాది మౌలిక వసుతులు మాత్రమే . రోడ్లు బలంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయనీ అన్నారు.. కనెక్టివిటీ బాగుంటేనే పరిశ్రమలు వస్తాయనీ అభిప్రాయపడ్డారు. అందుకే మేము రోడ్లు భవనాల రంగంలో భారీగా పనులు చేపట్టామని తెలిపారు.. ప్రస్తుతం దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయల విలువైన పనులు రాష్ట్రంలో కొన సాగుతున్నాయనీ వివరించారు. హైబ్రిడ్ అన్యుటీ మోడల్ (హ్యామ్) ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్, నేషనల్ హైవేల విస్తరణ, స్టేట్ హైవేలు, ఫ్లైఓవర్లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు ప్రతి ప్రాంతంలో పనులు వేగంగా జరుగు తున్నాయి తెలిపారు. ప్రత్యేకంగా రీజినల్‌రింగ్ రోడ్ తెలం గాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్ట్ అని ఇది హైద రాబాద్ చుట్టూ ట్రాఫిక్ భారాన్ని తగ్గించడమే కాదు, చుట్టుపక్కల జిల్లాల్లో కొత్త అభివృద్ధి మార్గాలను తెరు స్తుందనీ అన్నారు.. ఇది ఆర్థిక కారిడార్లకు దారి తీస్తుం దనీ అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వివరించారు.

# ఉపాధ్యాయులకు జీతాలు ఎక్కువనేది పేలవమైన వ్యాఖ్య

### ఓ మేధావి సంకుచిత స్వభావానికి దర్పణం

### వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎస్ఎల్‌టిఎ టిఎస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** అరకొర వసతుల మధ్య నిరుపేద బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు ఎక్కువగా ఉన్నాయను పేలవమైన వ్యాఖ్యలను రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ(ఎస్ఎల్‌టిఏ) తెలంగాణ తీవ్రంగా ఖండించింది. ఇటువంటి వ్యాఖ్యలు ప్రభుత్వం ముందుంచడం ఓ మేధావి సంకుచిత స్వభావానికి అద్దం పడుతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ మండిపడ్డారు. తమ సంఘం తరపున ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమాజాన్ని విజ్ఞానం వైపు నడిపే ఏకైక మార్గం విద్య అని, ఆ విద్యని శతాబ్దాలుగా సమాజానికి అందిస్తున్న ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడన్నారు. అనాగరిక కాలం నుండి నేటి వరకు మారుమూల ప్రాంతాల వరకు అత్యంత పేద వాడికి విద్యను, జ్ఞానాన్ని చేరువ చేస్తున్నవ్యక్తి ఉపాధ్యాయుడేనన్నారు. ఎన్ని ఆధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులోకి వచ్చినా తరగతి గదిలో ప్రత్యక్ష బోధనే కీలకమని సర్వేలు ఘంటా పథం గా చెబుతున్నాయని గుర్తు చేశారు. ఇటువంటి తరుణంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి ఏర్పడిన తెలంగాణ విద్యా కమిషన్ క్షేత్ర స్థాయి నిజాలను చెప్పలేకనో, గుర్తించలేకనో... ఎన్నో సంవత్సరాలు చదువుకొని, పోటీ పరీక్షల్లో నెగ్గి, అరకొర వసతుల మధ్య నిరుపేద బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు ఎక్కువగా ఉన్నాయను పేలవమైన వ్యాఖ్యను ప్రభుత్వం ముందుంచడం ఓ మేధావి సంకుచిత స్వభావానికి అద్దం పడుతుందన్నారు. కమిషన్ ఉద్దేశ్యం, లక్ష్యంను గుర్తెరిగి పని చేయాలన్నారు. క్షేత్ర స్థాయి సమస్యలకు పరిష్కార మార్గాలు గుర్తించలేక పోతే ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయి నిజాలు చెప్పలేక, దృష్టి మళ్లించడానికి చేసిన పనికిమాలిన వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ పెద్దలపై ఉందన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు సమాజాన్ని తప్పుదారి పట్టిస్తాయని, పరోక్షంగా విలువల పతనానికి కారణమవుతుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో అనిల్, బషీర్, మర్రిపల్లి రమేశ్, షేక్ హాజీ, భద్రయ్య, వెంకటేశ్వర్లు, రవి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌ను శక్తివంతంగా మలిచేది ఇంజినీరింగ్ పరిశోధనల ఆవిష్కరణలు: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** భారత దేశాన్ని శక్తివంతంగా మలిచేది ఇంజినీరింగ్ పరిశోధనలు(డీప్‌టెక్) ఆవిష్కరణలు మాత్రమే అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ నిర్వహించిన "సుస్థిర భారత్ 2047" కోసం పరిశోధన, డీప్ టెక్నాలజీల జాతీయ సదస్సు"లో ఆయన ప్రసంగించారు. విధాన నిర్ణేతలు, వైస్ ఛాన్సలర్లు, పరిశ్రమ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, యువ పరిశోధకులు పాల్గొన్నారు. విజ్ఞానం ప్రయోగశాలల గోడల మధ్యే పరిమితం కాకూడదని, పరిశోధన ప్రచురణల వరకే ఆగిపోకూడదని, ఆవిష్కరణలు ప్రాయోగిక ఫలితాలుగా మారాలని ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. 'భారత్ ప్రస్తుతం కీలక"డీప్‌టెక్ క్షణం"లో నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు, సెమీకండక్టర్ వ్యవస్థలు, వాతావరణ సాంకేతికతలు, ఆధునిక తయారీ, భౌగోళిక మేధస్సు వంటి రంగాల్లో జరుగుతున్న పురోగతులు రాబోయే దశాబ్దాల్లో దేశ పోటీతత్వాన్ని నిర్ణయిస్తాయని చెప్పారు. భారత్‌లో డీప్‌టెక్నాలజీలు అత్యవసరం అంతేకానీ ఐచ్ఛికం కాదని, అవి జాతీయ పురోగతికి అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ రోజు పరిశోధనలో పెట్టుబడి పెట్టే దేశాలే రేపటి నాయకులవుతాయని పేర్కొన్నారు. పరిశ్రమలు వాస్తవ సమస్యలను గుర్తించాలి, అకాడెమియా మిషన్ మోడ్‌లో స్పందించాలనీ అన్నారు. ప్రభుత్వం అనుకూల విధానాలను అమలు చేయాలి అని సూచించారు. ఈ మూడు వర్గాల సమన్వయం వ్యవస్థీకృతంగా మారినప్పుడే ఆవిష్కరణ రూపాంతరం చెందుతుందని చెప్పారు. తెలంగాణ ఆవిష్కరణ శక్తితెలంగాణ దేశ ఆవిష్కరణ రంగంలో ముందంజలో ఉందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ రక్షణ పరిశోధన, బయోటెక్నాలజీ, ఔషధ తయారీ, ఏరోస్పేస్ రంగాల్లో కీలక కేంద్రంగా ఎదిగిందని అన్నారు. పరిశోధనను వ్యాపారంగా మార్చే విధానాలు, స్టార్టప్‌లకు మద్దతు, ఉపాధి సృష్టి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. విశ్వవిద్యాలయాలు డిగ్రీలు ఇచ్చే కర్మాగారాలుగా కాకుండా మేధో సంపత్తి, స్టార్టప్ ఇంక్యుబేషన్, సాంకేతిక వాణిజ్యీకరణకు కేంద్రాలుగా మారాలి," అని పిలుపు నిచ్చారు. విజ్ఞాన ఆధారిత పరిపాలపరిపాలన కూడా విజ్ఞాన ఆధారంగా మారాలని మంత్రి అభిప్రాయపడ్డారు.

డిజిటల్ మౌలిక సదుపాయాలు, కృత్రిమ మేధో ఆధారిత నిర్ణయ వ్యవస్థలు, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ ద్వారా ప్రజాసేవలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు."సస్టైనబుల్ భారత్‌కు సమర్థవంతమైన, వాతావరణ స్పందన కలిగిన, డిజిటల్‌గా అనుసంధానమైన మౌలిక వసతులు అవసరం," అని పేర్కొన్నారు. యువతే జాతీయ శక్తిభారతదేశానికి ప్రపంచంలోనే అత్యంత యువ జనాభా ఉందని, అయితే పరిశోధన సామర్థ్యం, విమర్శనాత్మక ఆలోచన, ప్రయోగ సంస్కృతి పెంపొందితేనే అది జాతీయ శక్తిగా మారుతుందని మంత్రి తెలిపారు.

# పామాయిల్ రైతులకు శుభవార్త

### టన్నుకు రూ.21,546కు చేరుకున్న పామాయిల్ గెలల ధర

### ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీలలో నూనె రికవరీ శాతాన్ని 20.01కు పెంచగలిగాం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 / ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/ పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నార న్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం, ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వారావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం, ఉన్న యంత్రా లను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం (ఓఈఆర్) టన్నుకు 20.01 శాతంకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో నిర్ణయించబడిన ఆయిల్ పామ్ గెలల ధరను ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇవ్వాల్సి రావడంతో అక్కడ పామ్ ఆయిల్ రైతులకు కూడా ప్రయో జనం చేకూరుతున్నది మంత్రివర్యులు తెలిపారు. రాష్ట్రంలో 1992-93 నుంచి ఇప్పటి వరకు 2.90 లక్షల ఎకరాలను (79,113 రైతులు) ఆయి ల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగిందని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి 1,07,400 ఎకరాలలో 33500 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టరని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు కోసం రూ.456 కోట్లు కేటాయించినట్లు మంత్రిగారు పేర్కొన్నారు. వచ్చే సంవత్సరంలో మరో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్న దని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం 68,600 ఎకరాల నుండి ఆయిల్ పామ్ గెలల ఉత్పత్తి జరుగుతున్నదని అన్నారు. రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించెందుకు ఏకరాకు రూ 50,918/ రాయితిని 4 సంవత్స రాల కాలానికి ఇవ్వడం జరుగుతున్న దని, దీర్ఘకా లిక లాభాల నుండి ఆయిల్‌పామ్ సాగు కోసం రైతులు పెద్దఎత్తున ఆయిల్‌పామ్ సాగు చేయ దానికి ముందుకు రావాలని మంత్రి కోరారు.

# భూదాన్ భూములపై కార్యకర్తలు సంయమనం పాటించాలి

### అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించా: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:** భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని, ఈ విషయంలో దుష్ప్ర చారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తులపై కేసులు పెట్టాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్థించాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో గూడు ఇచ్చే బాధ్యత నాది అని పేర్కొన్నారు. శనివారం భూదాన్ భూముల వివాదంపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన చేశారు. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టింది, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను అని చెప్పారు. అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు. గత ఆరేడేళ్లుగా భూదాన్ భూముల్లో కనీస సదుపాయాలు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారు. కరెంట్, డ్రైనేజీ, తాగేందుకు కనీసం మంచినీటి వసతి, సరైన రోడ్లు కూడా లేని దుస్థితి అక్కడ ఉంది. కొందరు కబ్జాదారుల చర్యలతో అన్యాక్రాంతమైనందువల్ల అక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో పేదలు ఇంత దుర్భర బతుకులు బతకాల్సిన అవసరం లేదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, సకల సౌకర్యాలతో, మీ ఇంటిపై మీకు సంపూర్ణ హక్కులతో, ఆత్మగౌరవంతో బతికేలా మీ తరఫున నేను ఉన్నానని భరోసా ఇస్తున్నానని చెప్పారు. దోపిడీదారులు, భూకబ్జాదారుల మాటలకు లోనై ఆందోళన చెందవద్దు అని పేదలకు పిలుపునిస్తున్నాను,. సోషల్ మీడియా వార్తలపై పోలీస్ ఫిర్యాదులు వద్దని కార్యకర్తలను కోరుతున్నాను. భూదాన్ భూముల అక్రమార్కులపై ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంది. పేదల సంఘం పేరుతో భూ దందాను ఉపేక్షించమని హెచ్చరించారు. విచారణ పూర్తయ్యాక నిజాలు వెలుగులోకి వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టే ప్రభుత్వానికి వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం భారమా!? వెలుగుమట్ల భూదాన్ భూములు ఆక్రమణలో పేదల సంఘం చేసిన మోసాలు బయటకు రాకుండా ప్రతిపక్ష పార్టీల సహకారంతో సోషల్ మీడియాలో ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. వాస్తవాలు కమ్యూనిస్ట్ పార్టీలకు తెలుసు కాబట్టే పేదల సంఘం దురాగతాలు వారు కూడా ఖండించారు. అని చెప్పారు. భూదాన్ భూములు వ్యవహారంలో అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశాను. పేదల గుర్తింపు పూర్తవగానే వారికి ఇళ్లు నిర్మాణం చేసేందుకు పది ఎకరాల ప్రభుత్వ స్థలం సిద్ధం చేయాలని కలెక్టర్‌కు సూచించినట్లు తెలిపారు.

# మోడల్ స్కూల్ ప్రవేశపరీక్ష దరఖాస్తు గడువు మార్చి 10

### ఇప్పటి వరకు 31,101 దరఖాస్తులు

### ఏప్రిల్ 19న ఎంట్రన్స్ టెస్ట్

### పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్‌నికోలస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న 194 మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతిలో ప్రవేశాలతోపాటు, 7 నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీల్లో సీట్లను భర్తీ చేయడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ మెడల్ స్కూల్స్ అడ్మిషన్ టెస్ట్‌కి దరఖాస్తు గడువును పెంచారు.

దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 10 వరకు స్వీకరించనున్నట్టు పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ ఈ నవీన్ నికోలస్ శనివారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 31,101 మంది దరఖాస్తు చేసుకున్నారు. 32,187 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. అందులో శనివారం సాయంత్రం వరకు 31,101 మంది తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. దరఖాస్తులకి శనివారం(ఫిబ్రవరి28) వరకు ఉన్న గడువును కాస్త ఈ నెల 10 వరకు పొడిగిం చడంతో అప్పటి వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు.

దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఏప్రిల్ 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జనరల్ విద్యార్థులకు పరీక్ష ఫీజు రుసుం రూ. 200 కాగా, బిసి, ఎస్సి, ఎస్టి, దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ. 125గా నిర్ణయించారు. ఇప్పటి వరకు 6వ తరగతిలో ప్రవేశాల కోసం 20,186 మంది, 7వ తరగతిలో ప్రవేశాలకు 4281, 8వ తరగతిలో చేరడానికి 3839 మంది, 9వ తరగతిలో చేరడానికి 2311 మంది, 10వ తరగతిలో చేరడానికి 484 మంది దరఖాస్తు చేసుకున్నారు.

మరో 1086 మంది ఫీజును చెల్లించినప్పటికీ, దరఖాస్తులను అప్‌లోడ్ చేయాల్సి ఉన్నట్టు డైరక్టర్ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మోడల్ స్కూల్స్‌లో ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఏప్రిల్ 19న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షను నిర్వహించనుండగా.. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి ఏప్రిల్ 19న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షను నిర్వహిస్తారు.

# ఖమేనీని ఖతం చేసామన్న ఇజ్రాయెల్

### అవన్నీ వదంతులేనన్న ఇరాన్

**టెహ్రాన్, ఫిబ్రవరి 28:** ఇరాన్ మతాధికారి, శక్తివంతమైన నాయకుడైన అయతొల్లా అలీ ఖమేనీని అంతం చేయడమే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయేల్ టెహ్రాన్‌పై సైనిక దాడులకు తెగబడ్డాయి. ఇరుదేశాల క్షిపణులు ఖమేనీ నివాసం, కార్యాలయం లక్ష్యంగా దూసుకెళ్లాయి. ఈ దాడుల్లో ఖమేనీ హతమయ్యారనే వార్తలు వినిపించాయి. ఖమైనీ, ఇరాన్ అధ్యక్షుడు పెజెస్కియాన్ తమ దాడుల్లో హతమయ్యారని ఇజ్రాయల్ ప్రకటించింది కూడా. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్‌చీ మాత్రం ఖమేనీ, అధ్యక్షుడు మృతి చెందారనే వార్తల్ని ఖండించారు. ఖమేనీ, అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రాణాలతోనే ఉన్నారని ఆయన వెల్లడించారు.



టెహ్రాన్‌లో మార్పుకు నాంది పలకాలనే ఉద్దేశంతో అమెరికా, ఇజ్రాయేల్ సంయుక్తంగా దాడులకు పాల్పడుతున్నాయి. ఖమేనీ సహా అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో పాటు పలువురు కీలక నేతలను అంతమొందించాలని ట్రంప్, నెతన్యాహు దాడుల్ని ముమ్మరం చేశారు. ఖమేనీ కార్యాలయంపై జరిపిన దాడుల్లో ఆయన చనిపోయారనే వార్తలు వైరలయ్యాయి. విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్‌చీ అవన్నీ వదంతులే అని కొట్టిపారేశారు. నాకు తెలిసినంత వరకూ ఖమేనీ, మసూద్ పెజెష్కియాన్ ప్రాణాలతోనే ఉన్నార్ను అని అల్ అలమ్ టీవీకి ఆయన తెలిపారు. కానీ, ఇప్పటివరకూ ఖమేనీ ఎక్కడ ఉన్నారనేది మాత్రం ఇరాన్ అధికారులు వెల్లడించలేదు. ఇజ్రాయేల్, అమెరికా దాడులకు ముందే ఆయన టెహ్రాన్‌ను వీడారని, సురక్షిత ప్రాంతంలో తలదాచుకున్నారని ఇరాన్ ప్రభుత్వం తెలియజేసింది. నిరుడు జూలైలో ఇరాన్‌లోని అణుశక్తి కేంద్రాలే లక్ష్యంగా దాడులకు దిగిన అమెరికా ఈసారి మాత్రం పౌరులు, ప్రభుత్వ కార్యాలయాలు.. రాజకీయ నాయకులు ఇళ్లను టార్గెట్ చేసింది.

# వేట్లపాడు పేలుడు ఘటనపై పిసిసి చీఫ్ మహేష్ దిగ్భ్రాంతి

**హైదరబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలం వేట్లంపాడులో బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన ఘోర పేలుడు ఘటన పట్ల టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 23కి చేరడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు... ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పేలుడు వంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా బాణసంచా తయారీ పరిశ్రమల్లో కఠిన భద్రతా ప్రమాణాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని మహేష్ కుమార్‌గౌడ్ సూచించారు. పరిశ్రమల అనుమతులు, భద్రతా తనిఖీలు, కార్మికుల రక్షణ చర్యలు పట్ల అధికారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. మృతుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించి, గాయపడిన వారికి సరైన పునరావాసం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ దుర్ఘటన తెలుగు రాష్ట్రాలను కలచివేసిందని, మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కిషన్‌రెడ్డి

## బల్కంపేట ఎల్లమ్మ దేవస్థాన అభివృద్ధి పనులను పరిశీలించిన కిషన్ రెడ్డి

**సంజీవరెడ్డి నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** సంజీవరెడ్డి నగర్ పరిధిలోని ప్రముఖ బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్‌లో కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న ఆధునికరణ పనులను కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారి సికింద్రాబాద్ అమ్మవారి దేవాలయంతో పాటు ఇతర ఆలయాలను కూడా సందర్శిస్తారని తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక బల్కంపేట ఎల్లమ్మ దేవాలయానికి నిత్యం లక్షలాది మంది భక్తులు వస్తున్నారని, నగరం నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా విశ్వాసంతో దర్శనం చేసుకుంటున్నారని చెప్పారు. దేవాలయ అభివృద్ధి కోసం ప్రధాని మోదీని నిధులు మంజూరు చేయాలని కోరిన వెంటనే కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ద్వారా రూ.4 కోట్ల 21 లక్షల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. దేవాలయ కమిటీ సభ్యులు, టూరిజం శాఖ అధికారులు కలిసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ప్రసాద మండపం నిర్మించాలని నిర్ణయించారని తెలిపారు. ఆ మేరకు నాలుగు అంతస్తులతో భవన నిర్మాణం చేపట్టామని, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్‌లలో భోజనశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈ భవనాన్ని జూన్ నెలలోగా పూర్తి చేసి దేవాలయానికి అప్పగించేలా పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ జులైలోగా నిర్మాణం పూర్తయ్యేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.

## రైల్వే కూలీల సమస్యలు పరిష్కారానికి కృషి

**హైదరబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** రైల్వే కూలీలు ఎంతో దుర్భరమైన జీవితం గడుపుతున్నారని వారి సంక్షేమ పథకాలు వర్తింపచేయడంలో కేంద్రం విఫలమైందని వారి సమస్యల పరిష్కారం కోసం ఒక గొంతుకనై పోరాటం చేస్తానని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం ఢిల్లీ నుండి హైదరాబాద్ తిరిగి వస్తూ సికింద్రబాద్ స్టేషన్‌లో దిగిన సందర్భంలో జగ్గారెడ్డిని చూసిన రైల్వే కూలీలు అభిమానంతో గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా రైల్వే కూలీలతో జగ్గారెడ్డి సరదాగా ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైల్వే కూలీలకు అండగా ఉంటానని ఆయన హామి ఇచ్చారు.

## జంట హత్యల కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### మెహదీపట్నం పోలీసులకు డిసిపి అభినందన



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** వ్యక్తిగత తగాదాల వల్ల భార్య భర్తలను హత్య చేసిన ఓ నేరగాడికి నాంపల్లి కోర్టు జీవిత ఖైదు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా శిక్ష విధించింది. 11 ఏళ్ల క్రితం జరిగిన ఈ ఘటన హుమాయూన్ నగర్ (ప్రస్తుత మెహదీపట్నం) పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. దీనికి సంబం ధించిన వివరాలను గోల్కొండ జోన్ (ఇదివరకటి సౌత్..వెస్ట్ జోన్) డిసిపి చంద్రమోహన్ శనివారం మీడియాకు వెల్లడించారు. 2015 జూన్ ఆరవ తేదీన అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో మల్లేపల్లి సమీపంలో నిర్మాణంలో వున్న ఓ అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం జరిగిందని సమాచారం అందగా గస్తీలో వున్న కానిస్టేబుళ్లు మల్లేశం, మాధవరావు ఘటనా స్థలికి వెళ్లారు. ఆ సమయంలో తీవ్రంగా గాయపడిన సుల్తానా బేగం అనే మహిళ కనిపించింది. ఇదే ప్రాంతంలో నివసించే హుస్సేన్(56) అనే వ్యక్తి తనతో పాటు తన భర్త కుర్మయ్యను అకారణంగా వేధించేవాడని బాధితు రాలు తెలిపింది. హుస్సేన్ తను ఉండే ప్రాంతంలో అగ్ని ప్రమాదం సృష్టించాడని ఆమె వాంగ్మూలం ఇచ్చింది. ఈ ఘటనలో తన భర్త కుర్మయ్య ఘటనా స్థలంలోనే మరణించగా సుల్తానా బేగం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఈ కేసులో నిందితుడైన హుస్సే న్‌ను పోలీసులు వెంటనే అరెస్టు చేసి అతనిపై జంట హత్యలకు సంబంధించిన కేసు నమోదు చేసి నాంపల్లి ఏడవ అదనపు సెషన్స్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధిం చిన వాదనలు 11 ఏళ్ల పాటు కొనసాగగా దీనిపై శనివారం నాడు అదనపు సెషన్స్ జడ్జి నిందితు డు హుస్సేన్‌కు జీవిత ఖైదు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో నెల రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆయన ఆదేశించారు. ఈ కేసు విచారణలో ఎసిపి రవీందర్, ఇన్‌స్పెక్టర్ మల్లేశం కీలకంగా వ్యవహరించారు. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫణి కుమార్ పోలీసుల తరపున వాదనలు వినిపించారు. జంట హత్యల కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేసిన పోలీసులను డిసిపి చంద్ర మోహన్ అభినందించారు.


**FORM - IV**
**(See Rule 8)**

1. Place of Publication : AGA Publications Ltd., at 11-195/6, Kanteshwar, Nizamabad-503001
2. Periodicity of its publication : Daily
3. Printer's Name : Dr.Gireesh Sanghi
   Nationality : Indian
   Address : 396, Lower Tank Bund Hyderabad - 500 080
4. Publisher's Name : Dr.Gireesh Sanghi
   Nationality : Indian
   Address : 396,Lower Tank Bund Hyderabad - 500 080
5. Editor's Name : Sai Baba Damerla
   Nationality : Indian
   Address : 396,Lower Tank Bund Hyderabad - 500 080
6. Names & Addresses of individuals, who own the Newspaper & Partners or Shareholders holding more than 1% of the total capital. : AGA PUBLICATIONS LIMITED 396,Lower Tank Bund Hyderabad - 500 080.
   i) Dr. Giresh Kumar Sanghi 1-144, Omar Khan Diara, Sanghinagar, Hayathnagar(M) R.R.Dist - 501 511, Telangana.
   ii) Smt. Alka Sanghi, 1-143, Sanghinagar, R.R.Dist-501 511, Telangana
   iii) Gaurav Sanghi, Omar Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana
   iv) Aashish Sanghi, Omer Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana

I, Dr. Gireesh Sanghi, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Dr. GIREESH SANGHI
(Signature of Publisher)

Date: 01.03.2026


# రుద్రమ్మ రాకెట్ విజయవంతం

- విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిన ప్రయోగం
- భద్రకాళి బండ్‌గా ప్రయోగం వీక్షించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్



**వరంగల్ సిటి ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** వరంగల్ గడ్డపై భద్రకాళీ సాక్షిగా తొలిసారిగా మోడల్ రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఏటిడి ఆర్‌ఎల్, కుడా, ఎస్‌ఐటి సమన్వయంతో చేపట్టిన ఈ ప్రయోగం సక్సెస్‌తో విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపింది.శనివారం సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో రుద్రమ వి.01రాకెట్ ను శశాంక్ భూపతి, ఏటిడిఆర్‌ఎల్ బృందం సభ్యులు భద్రకాళి చెరువు నుంచి ఈ మోడల్ రాకెట్‌ను ప్రయోగించారు. భద్రకాళీ తల్లి సాక్షిగా రుద్రమ పౌరుషంతో మోడల్ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. రాష్ట్రంలో ఇలా చేయడం మొదటిసారి కావడంతో వరంగల్ నగరంలోని భద్రకాళీ బండ్‌కు అధిక సంఖ్యలో మోడల్ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు విద్యార్థులు, యువత, నగరవాసులు చేరుకున్నారు. రాకెట్ ప్రయోగం విజయవంతంగానింగి వైపు దూసుకెళ్తుండడంతో ఉత్సాహంగా కేరింతలు పెట్టారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా చేపట్టిన రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో సరికొత్త చరిత్రను సృష్టించారు.తొలి దశగా చిన్న మోడల్ రాకెట్ ప్రయోగంగా మొదలు పెట్టిన రాకెట్ ప్రయోగం విజయ తీరాలకు చేరడంతో భవిష్యత్తు ప్రయోగానికి నాంది పలికింది. రాకెట్ ప్రయోగం కౌంట్ డౌన్, ఆకాశం వైపు రాకెట్ సాగే దృశ్యాలను వీక్షించేందుకు డిజిటల్ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. భద్రకాళి బండ్‌పై నిర్వహించిన ప్రయోగంలో రాకెట్ ఒకటి రెండు దశల్లో అద్భుతంగా ఎగిరి నిర్దేశిత ఎత్తును చేరుకోగా మూడో దశలో గాలి దుమారంకారణంగా స్వల్ప సాంకేతిక ఇబ్బంది తలెత్తినప్పటికీ చివరకు మొత్తం ప్రయోగ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు అతిథులు భద్రకాళి బండ్ వద్ద మోడల్ రాకెట్ రుద్రమ ప్రయోగాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,హనుమకొండజిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్,ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త శేషగిరిరావు,ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఫౌండర్ సెక్రటరీ డైరెక్టర్ రఘునందన్ కుమార్ తదితరులు వీక్షించారు.

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి!

- కూల్చిన చోటే ఇళ్ళు నిర్మించి ఇవ్వాలి బివి రాఘవులు
- పేదల ఇల్లు కూల్చడం అన్యాయం: విమలక్క
- బడాబాబుల ఆక్రమణలు వదిలేసి, పేదల గుడిసెలు కూలుస్తారా?: ఈటల రాజేందర్

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త:** వెలుగు మట్ల భూ బాధితులకు వెంటనే న్యాయం చేయాలని కూల్చిన చోటే ప్రభుత్వం బాధితులకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని వేరువేరుగా బివి రాఘవులు, ఈటల రాజేందర్, విలక్కలు డిమాండ్ చేశారు. బివి రాఘవులు వెలుగుమట్ల ప్రాంతాన్ని ఆయన సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలకు పైగా వెలుగుమట్లలో ఇళ్లను నిర్మించుకొని 650 మంది పైగా పేద కుటుంబాలు నివసిస్తున్నారని, వారిని 2000 మంది పైగా పోలీసులు మోహరించి ఖాళీ చేయడం దుర్మార్గమని విమర్శించారు. యుద్ధ వాతావరణన్ని సృష్టించి కోట్ల రూపాయల ఆస్తిని నష్టం చేసి, ఇంతటి విధ్వంసాన్ని ఏ ప్రభుత్వం చేయలేదని తీవ్రంగా ఖండించారు. ఈ చర్య వెనక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయో ప్రభుత్వం జిల్లాలోని ముగ్గురు మంత్రులు తెలియజేయాల్సిన అవసరం ఉందనితెలిపారు. ఈ ప్రాంతంలో భూదాన్ 62 ఎకరాలు ఉందని అనేక సందర్భాల్లో అధికారులు, మీడియా సంస్థలు, ప్రకటిస్తూ వచ్చాయని ప్రస్తుత సమస్య 31ఎకరాలలోనిది అని, మిగతా 31 ఎకరాల భూమి సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు? కేవలం ఆసరా లేని పేదల పైన ప్రభుత్వం ప్రతాపం చూపుతూ, రియల్ ఎస్టేట్, వ్యాపారులకు, సంస్థలకు, ప్రయోజనం చేసేలా వ్యవహరించడం దారుణమని ఆయన విమర్శించారు.

**బడాబాబుల ఆక్రమణలు వదిలేసి, పేదల గుడిసెలు కూలుస్తారా?: ఈటల రాజేందర్**

వెలుగుమట్లలోని భూదాన్ బాధితులను పరామర్శించిన ఈటల రాజేందర్. పత్రికా సమావేశంలో బాధితుల ఆక్రందనలు చూసి చలించిపోయిన ఆయన రాష్ట్ర ప్రభుత్వ రాక్షస క్రీడను ఎండగట్టారు. పదికి తొమ్మిది స్థానాలు కట్టబెట్టిన ఖమ్మం జిల్లా ప్రజల పట్ల అధికార పక్షం అత్యంత దారుణంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి, ఆదాయ శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి లాంటి ముగ్గురు కీలక మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ జిల్లాలో నిరుపేదలకు కనీస రక్షణ లేకుండా పోవడం అత్యంత శోచనీయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సురక్షితమైన పాలన అందిస్తారని ప్రజలు ఆశపడితే అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రాష్ట్ర ప్రభుత్వం తన అసలు నైజాన్ని, అహంకారాన్ని బయటపెట్టుకుందని దుయ్యబట్టారు.

**పేదల ఇల్లు కూల్చడం అన్యాయం: విమలక్క**

శనివారం సాయంత్రం భూదాన భూముల్లో కూలగొట్టిన ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం అక్కడే ఉన్న బాధితులతో మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదలపై ప్రభు త్వం ఇలా చేయడం సరికాదన్నారు. భూదాన్ భూముల్లో పేదల ఇల్లు కట్టుకుంటే వారికి పట్టాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం దగ్గరుండి కూల్చడం ఎంత వరకు సబబు అన్నారు. పాలకులు ఎవరైనా పేదలకు ఒరిగేది ఏమీ లేదని, పేదల పట్ల పాలకులకు చిన్నచూపు ఉంటూ వస్తుంద న్నారు. అక్కడే ఇల్లు కట్టించేంతవరకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తరఫున మేమంతా అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు.



కేసుల డిస్పోజల్, పెండింగ్ కేసులపై సమీక్షిస్తున్న హై కోర్టు న్యాయమూర్తి,జిల్లా అడ్మిన్నిస్ట్రేటివ్ న్యాయమూర్తి పుల్లా కార్తీక్

## పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

### ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ పని చేస్తుంది

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మిన్నిస్ట్రేటివ్ న్యాయమూర్తి పుల్లా కార్తీక్ సూచించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోర్టు హాల్లో శనివారం ఏర్పాటు చేసిన జ్యూడిషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొని జిల్లాలో వివిధ కేసుల డిస్పోజల్, పెండింగ్ కేసులపై న్యాయమూర్తులు, న్యాయ సిబ్బందిచే సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ పని చేస్తుందని జిల్లాలో వివిధ కేసులో వచ్చే కేసులను త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పెండింగ్ కేసులు లేకుండా ఎప్పటికప్పుడు డిస్పోజల్ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి కె.సాయి రమాదేవి, అదనపు జిల్లా న్యాయమూర్తి వై.జయప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి సంతోష్‌కుమార్, జిల్లా న్యాయమూర్తులు, ఏవో సుల్తాన్‌అసిఫ్ ఇక్బాల్, వై.రవీందర్, పోలీసు అధికారులు, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.జనార్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాటికొండ రమేష్, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్-అరుణాచలం వెళ్లే భక్తులకు గుడ్ న్యూస్

**తార్నాక, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** హైదరాబాద్ నుంచి అరుణాచలం వెళ్లే భక్తుల కోసం ఐదేళ్లుగా నడుపుతున్న హైదరాబాద్ దక్కన్ నాంపల్లి కన్యాకుమారి ఎక్స్ ప్రెస్ (07229/07230) రైల్వే శాఖ రెగ్యులర్ చేసింది. హైదరాబాద్ – కన్యాకుమారి వీక్లీ ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ చేసిన క్రమంలో రైలు నెంబర్‌ను మార్చారు. ఇకపై 17069/17070 నంబర్‌తో ఈ రైలు రాకపోకల సాగించనుంది. ఈ రైలు మాత్రమే కాదు కాచిగూడ–మధురై ఎక్స్‌ప్రెస్ కూడా ఇకపై వీక్లీ కాకుండా రెగ్యులర్‌గా నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. హైదరాబాద్ నగరంతోపాటు తెలంగాణ నుంచి అరుణాచలం వెళ్లే భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో భక్తుల సౌకర్యార్థం ఈ రెండు రైళ్లను రైల్వేశాఖ రెగ్యులర్ చేసింది. కాచిగూడ–మధురై ఎక్స్‌ప్రెస్‌ను (17615/17616) ఇకపై తూత్తుకుడి వరకూ నడపాలని కూడా రైల్వేశాఖ నిర్ణయించడం గమనార్హం.

# యాదగిరి గుట్టలో ఘనంగా అష్టోత్తర శతఘటాభిషేకం

- ముగిసిన యాదాద్రి బ్రహ్మోత్సవాలు
- ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్న అధికారులు



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం స్వామి అమ్మవార్లకు జరిగిన అష్టోత్తర శతఘటభిషేకంతో గత 11 రోజులుగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఉదయం స్వామి అమ్మవార్లకు 108 వెండి కలశాలను ఒక పీఠంపై పాంచరాత్రాగమ శాస్త్ర సిద్ధాంతం ప్రకారం ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేశారు వాటిలో ఆలయ అర్చకులు రుత్వికులు 108 రకాల ఔషధాలు ఓషధులు పండ్ల రసాలు వన మూలికలు తదితర వాటిని ఆ కలశంలో ఉంచి వాటికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వాటిపై 108 కొబ్బరి కాయలను ఏర్పాటు చేసి వాటిపై పసుపు కుంకుమలతో వివిధ రకాల పుష్ప మాలికలతో సౌభాగ్యమానంగా అలంకారం చేసి వాటికి పాంచరాత్ర ఆగమశాస్త్ర సిద్ధాంతాను సారం పూజలను నిర్వహించారు అనంతరం ఆలయ దేవస్థాన చైర్మన్ నరసింహా మూర్తికి కమిషనర్ హనుమంత రావుకి ఈవో భవానీ శంకర్‌కు కంకణ ధారణ చేశారు అనంతరం ఆ కళశాలతో స్వయం భూ మూర్తులకు సుమారు మూడు గంటలపాటు అభిషేకాలను ఆలయ అర్చకులు చదివే పంచ సూక్తాలు, పంచోపనిషత్తులు, దశశాంతులు, చతుర్వేద పారాయణాలతో, సుమారు మూడు గంటల పాటు అభిషే కాలను గావించారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శోభాయ మానంగా అలం కారం చేసి ఈ దర్శనం క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు దర్శనాన్ని ప్రసాదించారు అలాగే తీర్థప్రసాదాలను వినియోగించారు. అనంతరం 108 కళశాలకు ముందు ఏర్పాటు చేసిన ప్రధాన కలశంతో ఆలయ ప్రధాన అర్చకులు గర్భాలయం చుట్టూ మూడు ప్రదక్షి ణాలు భావించి స్వామి అమ్మవార్లకు ప్రధాన కలశంతో అభిషేకం చేశారు. దీంతో గత 11 రోజులుగా జరుగుతున్న ఆర్థిక బ్రహ్మోత్స వాలు ముగిసినట్టు అయ్యాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ నర్సింహా మూర్తి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఈఓ భవాని శంకర్, డీఈఓ దౌర్భాల భాస్కర శర్మ, ఏఈఓ రఘు, ఆలయ అధికారులు నటరాజ్ సీతారామ చార్యులు అధికారులు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు

### చంద్ర గ్రహణం సందర్బంగా యాదగిరిగుట్ట ఆలయం మూసివేత

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 28 ప్రభాత వార్త:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం చంద్ర గ్రహణం సందర్భంగా ఈ నెల 3వ తేది మంగళ వారం మూసివేయనున్నట్లు ఆలయం ప్రధానార్చకులు కాందూరి వెంకటాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఈ నెల 3వ తేది మంగళ వారం ఉదయం ఆలయం ను యధావిధిగా తెరిచి నిత్య కైంకర్యాలు ముగించుకొని ఉదయం 9 గంటలకు స్వామివారి గర్భాలయాన్ని మూసివేసి తిరిగి 4వ తేదీ ఉదయం యధావిధిగా ఆలయాన్ని సంప్రోక్షణ చేసి సుప్రభాత సేవతో ఆలయాన్ని చేస్తామని ఆయన తెలిపారు. అలాగే భక్తులంతా కూడా ఉదయం 11 గంటలకు భోజన కార్యక్రమాలను ముగించుకొని స్వామివారి ధ్యానము జపము హోమాది కార్యక్రమాలు గ్రహణ సమయంలో ఆచరిస్తే అనేకమైన శుభ ఫలితాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

### ఎక్కువ దిగుబడి కోసం ప్రణాళికలను రూపొందిస్తున్నాం : చిన జీయర్ స్వామి

**సైఫాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** దేశానికి వెన్నుఎముకైన రైతుల కోసం రైతులతో కలిసి పాదయాత్రను చేశానని, వారి కష్టాలను స్వయంగా తెలుసుకుంటూ వారి కష్టానికి తగిన ప్రతిఫలాన్ని చూపే విధంగా ప్రయత్నిస్తున్నా నని శ్రీత్రిదండి చిన జీయర్‌స్వామి చెప్పారు. వ్యవసాయ భూమిలో సేద్యం తక్కువగా ఉందని, నీరు వాడి ఎక్కువగా దిగుబడి వచ్చే విధంగా తగు ప్రణాళికలు రూపొందిస్తునట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సౌజన్యంతో శ్రీసాయి అలేఖ్య ఆర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఎల్‌బి స్టేడియంలో రైతుకు వందనం రైతే రాజు పేరిట సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జీయర్‌స్వామి పాల్గొని ప్రసంగించారు. ఏలాంటి స్వార్థం లేకుండా నత్య కృషి వలుదు రైతు అని ఆయన కొనియాడారు. పలువురు రైతులను ఈ సందర్భంగా స్వామి ఘనంగా సత్కరించారు. అంతకు ముందు 5వేల మంది కళాకారులతో జరిగిన రైతుకు నీరాజనం కల్పిస్తూ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అకట్టుకున్నాయి. ఈ నృత్య ప్రదర్శన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు సంపాదించుకుంది. ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శిగా విజయేందరి

### శనివారం బాధ్యతలు స్వీకరించిన కొత్త సెక్రటరీ

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (టి.జి.ఎస్‌డబ్ల్యూ.ఆర్.ఇ.ఐ.ఎస్) కార్యదర్శిగా విజయేందిర బోయి బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్‌లోని ప్రధాన కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. అప్పటి వరకు సొసైటీ కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో ఉన్న ఎస్.కృష్ణ ఆదిత్య నుంచి ఆమె బాధ్యతలను స్వీకరించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న సయాసాచి ఘోష్ నుండి ఎస్‌సి అభివృద్ధి శాఖ కమిషనర్‌గా కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈ నియామకం ద్వారా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కార్యక్రమాల అమలు మరింత బలోపేతం కానుంది. బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఆమె మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా, రవాణా శాఖలో ప్రత్యేక కార్యదర్శిగా, రోడ్లు, భవనాల శాఖలో ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగారు. పరిపాలనా అనుభవం కలిగిన విజయేందరి నాయకత్వంలో ఎస్సీ గురుకుల సొసైటీ నాణ్యత, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వికాసంలో మరింత పురోగతి సాధిస్తుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ నేతల డిమాండ్

**ధర్నాచౌక్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ తక్షణమే క్రమబద్ధీకరించాలని తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోయిపడి శ్రీధర్, దుర్గం శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వినూత్న రీతిలో నిరసనలు చేపట్టారు. మౌనప్రదర్శన, అర్ధనగ్న ప్రదర్శన, మోకాళ్లపై మోకరిల్లి, సాష్టాంగ నమ స్కారం చేస్తూ, అనంతరం బొచ్చెలు పట్టుకుని, భిక్షాటన చేస్తూ అయ్యా ముఖ్యమంత్రి మమ్మల్ని క్రమబద్ధీకరించి, ఆదుకోండి అంటూ వివిధ రకాలుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రస్తుతం అమలు లో ఉన్న ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలను నేరుగా ప్రభుత్వ ఖజానా ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇపిఎఫ్, ఇఎస్‌ఐ, మెడికల్ సదుపాయాలు, చెల్లింపు సెలవులు వంటి పథకాలను అమలుచేయాలని డిమాండ్ చేశారు.


**AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

**అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన**

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు/రుణ ఖాతా నం. పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660001230021 & 23660001584912, సిహెచ్. నరేష్, చిటికె అశ్విత | 1-జూలై-25 12,60,631/- రూపాయలు పన్నెండు లక్షల అరవై వేల ఆరు వందల ముప్పై ఒక్కటి మాత్రమే మరియు 3,74,036/- రూపాయలు మూడు లక్షల డెబ్బై నాలుగు వేల ముప్పై ఆరు మాత్రమే 30-జూన్-25 నాటికి | 25-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**

ప్రస్తుతం ఉన్న పైకప్పు మరియు ఆర్‌సిసి పైకప్పు గల ఇల్లు జి.పి 6-16/7/1 కొలత మొత్తం ప్లాట్ వైశాల్యం 2340.00 చదరపు అడుగులు లేదా 260.00 చదరపు గజాలకు సమానం మరియు 217.39 చదరపు మీటర్లు మరియు పైకప్పు గల ప్లింత్ వైశాల్యం 838.50 చదరపు అడుగులు గండివేట్ గ్రామం తహసీల్ వద్ద ఉంది గాంధారి మండలం జిల్లా కామారెడ్డి గండివేట్ గ్రామం తహసీల్ సరిహద్దులో గాంధారి మండలం జిల్లా కామారెడ్డి గండివేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ యల్లారెడ్డి తూర్పు: బహిరంగ స్థలం సిహెచ్ భూమవ్వ; పశ్చిమం: 9.-0 లేన్, ఉత్తరం: కాలువ, దక్షిణం: గ్రామపంచాయత్ రోడ్డు

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002కి సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది" ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ: 27/02/2026
స్థలం: కామారెడ్డి, తెలంగాణ

సం/- అధీకృత అధికారి
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఆట



# జమ్మూ కాశ్మీర్‌కు రంజీ కిరీటం

**తొలిసారి ఛాంపియన్‌గా ఆవిర్భావం • తొలి ఇన్నింగ్స్‌తో విజేత • 67యేళ్ల నిరీక్షణకు తెర**

జమ్మూ కశ్మీర్ సరికొత్త చరిత్ర ఆవిష్కరించింది. తొలి సారి రంజీ ట్రోఫీని ముద్దాడింది. కర్ణాటకతో ఫైనల్లో విజయ లాంఛనాన్ని ముగించి కొత్త చాంపియన్‌గా అవతరించింది. జమ్మూ కశ్మీర్ రంజీ ఎడిషన్‌లో అసాధారణ విజయాలు సాధించింది. అద్యంతం నిలకడైన ఆటతీరుతో మేటి జట్లను సైతం ఓడిస్తూ టైటిల్ రేసులో నిలిచింది. ఫైనల్లో కర్ణాటకపైనా జోరు చూపింది. 67 ఏళ్ల నిరీక్షణకు తెరిదించుతూ జమ్మూ కశ్మీర్... తొలిసారి రంజీ ట్రోఫీ సొంతం చేసుకుంది. భావోద్వేగంతో ఆటగాళ్లు ఉక్కిరిబిక్కిరయ్యారు.

**హుబ్లీ:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ ఛాంపియన్‌గా జమ్మూ కశ్మీర్ ఆవిర్భవించింది. హుబ్లీ వేదికగా కర్ణాటకతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. తొలిఇన్నింగ్స్ ఆధిక్యంతో జమ్మూ కశ్మీర్‌కు ట్రోఫీ సొంతమైంది. ఓవర్‌నైట్ స్కోరు 4 వికెట్లకు 186 పరుగులతో చివరిరోజు ఆట కొనసాగించిన జమ్మూ కశ్మీర్ ధాటిగా ఆడింది. ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్, సాహిల్ లోత్రా... కర్ణాటక బౌలర్లపై జోరు చూపుతూ సెంచరీల మోత మోగించారు. లంచ్ సమయానికి మరో వికెట్ కోల్పోకుండా జట్టు స్కోరును 285 రన్స్ చేర్చారు. ఈ క్రమంలో కమ్రాన్ 189 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు.

లంచ్ తర్వాత కూడా ఈ జోడీని విడదీయడంలో కర్ణాటక బౌలర్లు విఫలమయ్యారు. 125బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన సాహిల్... సెంచరీని 226బంతుల్లో నమోదుచేశాడు. సాహిల్‌కు ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇదే తొలి శతకం కమ్రాన్ 160, సాహిల్ 101 రన్స్‌తో అజేయంగా నిలిచారు. అయిదో వికెట్‌కు రికార్డు స్థాయిలో 197 పరుగుల భాగస్వామ్యం నడిపారు. చివరకు 342 పరుగుల వద్ద రెండో ఇన్నింగ్స్‌ను జమ్మూ కశ్మీర్ డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 291రన్స్ కలుపుకుని మొత్తం లీడ్ 633 పరుగులకు చేరింది. శుభం పండిర్(121) సెంచరీకి తోడు హసన్(88), పారస్(70), సమద్ (61), కన్హయ్య(70), సాహిల్(72) అర్ధ శతకాలతో రాణించడంతో జమ్మూకశ్మీర్ తొలి ఇన్నింగ్స్‌లో 584 పరుగుల భారీ స్కోరు చేసింది. అకిబ్ నబీ 5 వికెట్లతో చెలరేగి కర్ణాటక తొలి ఇన్నింగ్స్‌ను 293 రన్స్‌కు కట్టడిచేశాడు. కర్ణాట ఇన్నింగ్స్‌లో మయాంక్ అగర్వాల్(160) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

మరొక్క సెషన్ ఆట ఉన్నా ఫలితం వచ్చే అవకాశాలు లేకపోవడంతో ఇరు జట్ల సారథులు మ్యాచ్‌ను డ్రాగా ముగిసేందుకు అంగీకరించారు. తొలి ఇన్నింగ్స్‌తో జమ్మూ కశ్మీర్ రంజీ ఛాంపియన్‌గా నిలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా శుభమ్ పుందిర్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా అకిబ్ నబీ ఎంపికయ్యారు.

**రంజీ ఆరంభం నుంచి చెలరేగిన పరాస్, నబీ**

ఈ ఏడాది రంజీ సీజన్‌లో జమ్మూ కశ్మీర్ ప్లేయర్లు దుమ్ము లేపారు. ఆకిబ్ నబీ, అబ్దుల్ సమద్, పరాస్ డోగ్రా, సునీల్ కుమార్ అసాధరణ ఆటతీరు కనబరిచారు. ఆకిబ్ నబీ 60 వికెట్లతో ఈ సీజన్ లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఫైనల్లో కూడా 5 వికెట్లతో సత్తాచాటాడు. ఐపీఎల్ స్టార్ సమద్ ఈ సీజన్లో 10 మ్యాచ్‌ల్లో 748 పరుగులు చేశాడు. కెప్టెన్ పరాస్ డోగ్రా 637 పరుగులతో జట్టును ముందుండి నడిపించాడు.



## 2 కోట్ల నజరానా

రంజీ విజయంతో జమ్మూ కశ్మీర్ అంతటా సంబరాలు అంబరాన్ని అంటాయి. చివరి రోజు ఆట చూసేందుకు స్టేడియం వచ్చిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా... తమ జట్టు రంజీ ట్రోఫీ అందుకోవడాన్ని కళ్లారా వీక్షించారు. కేరింతలు కొట్టారు. జట్టుకు 2 కోట్ల నగదు బహుమతి ప్రకటించారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తమ ఆటగాళ్లను అబ్దుల్లా అభినందించారు


# గెలిచినా... పాక్ ఇంటికే




**కొలంబో:** శ్రీలంకపై గెలుపు టీ20 ప్రపంచకప్ సెమీస్‌లో ప్రవేశించేందుకు సరిపోలేదు. పల్లెకల్‌లో జరిగిన సూపర్8 గ్రూప్2 చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్.. అతిథ్య శ్రీలంకపై స్వల్ప పరుగుల తేడాతో గెలుపొందింది. సెమీస్ చేరాలంటే పాక్‌కు శ్రీలంకపై 64 పరుగుల విజయం తప్పనిసరి. అయితే 5 పరుగులతోనే నెగ్గి ఇంటిదారి పట్టింది. పాక్, న్యూజిలాండ్ చెరో మూడు పాయింట్లతో సమవుజ్జీగా ఉన్నా మెరుగైన నెట్ రన్‌రేట్‌తో కివీస్.. గ్రూప్-2 నుంచి రెండో జట్టుగా సెమీస్‌లో ప్రవేశించింది.

మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 212 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు ఫర్హాన్, ఫకర్ జమాన్..ఆరంభం నుండే శ్రీలంక బౌలర్లపై విరుచుకుపడ్డారు. తొలి వికెట్‌కు 15.5 ఓవర్లలో 176 పరుగుల మెరుపు భాగస్వామ్యాన్ని అందించారు. ఈ క్రమంలో ఫర్హాన్ 60 బంతుల్లో శతకం సాధించగా, ఫకర్ జమాన్ 42 బంతుల్లో 84రన్స్ చేసి అవుటయ్యాడు. ఆ తర్వాత పాకిస్థాన్ వేగంగా వికెట్లు కోల్పోయింది. భారీ షాట్లకు ప్రయత్నించి ఒకరి వెంట ఒకరుగా పెవిలియన్ చేరారు. దీంతో స్లాగ్ ఓవర్లలో పాక్ కేవలం 36 పరుగులే చేయగలిగింది.

213 లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకను పాక్ బౌలర్లు కట్టడి చేశారు. 101 పరుగులకే 5 వికెట్లు కూల్చారు. ఈ దశలో పవన్ రత్నాయకే( 37 బంతుల్లో 58) అండగా దాసున్ షనక.. పాక్ సెమీస్ ఆశలపై నీళ్లు చల్లాడు. సిక్సర్ల మోతతో 31 బంతుల్లోనే 76 రన్స్‌తో అజేయంగా నిలిచాడు. షనక్ మెరుపు బ్యాటింగ్‌తో ఓ దశలో శ్రీలంకను గెలిపించే ఊపులో కనిపించాడు. చివరకు 20 ఓవర్లలో 6 వికెట్లకు 207 పరుగులకే పరిమితమైంది. సూపర్8లో ఆడిన 3 మ్యాచ్‌ల్లోనూ శ్రీలంక ఓడినట్లయింది. పాక్ ఒక విజయంతో సెమీస్ చేరకుండానే నిష్క్రమించింది.



ప్రపంచ టేబుల్ టెన్నిస్

## భారత్ జోడీకి కాంస్యం

**సింగపూర్:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ సింగపూర్ గ్రాండ్ స్మాష్ లెవెల్ టోర్నీలో మానవ్ ఠక్కర్-మనుశ్ షా జోడీ కాంస్య పతకం సాధించింది. సెమీఫైనల్లో ఆరో సీడ్6-11, 11-7, 10-12, 11-9, 8-11తో ఫెలిక్స్ లెబ్రున్ - అలెక్సిస్ లెబ్రున్(ఫ్రాన్స్)జంట చేతిలో పోరాడి ఓడింది.

మూడో గేమ్‌లో 10-9తో ఆధిక్యంలో నిలిచిన భారత జోడీ వరుసగా మూడు పాయింట్లు కోల్పోయి గేమ్‌ను చేజార్చుకుంది. సెమీస్‌లో ఓడిన మానవ్-మనుశ్‌లకు 3,600 డాలర్ల ప్రైజ్‌మనీతో పాటు 900 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

ఈ టోర్నీ తొలి రౌండ్‌లో బై పొందిన భారత జోడీ రెండో రౌండ్‌లో 11-7, 11-5, 11-9తో గిలెర్మి టియోడోరో-లియోనార్డో ఇజుక (బ్రెజిల్)లపై, క్వార్టర్ ఫైనల్లో 11-8, 11-9, 11-9తో మారిన్ట్ అలెగ్రో-ఆడ్రియన్ రసెన్‌ఫోస్ (బెల్జియం)లపై గెలుపొందింది.

ఈడెన్‌లో నేడు ఇండియా-విండీస్ హై వోల్టేజ్ క్లాష్

# విజయం చాలు.. సెమీస్ ఖాయం!





సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ అందుకోవాలని ఉవ్విళ్లూరుతున్న టీమిండియా.. ఫైనల్‌కు మించి అసలు సిసలు పరీక్షను ఈడెన్ గార్డెన్స్‌లో ఎదుర్కోబోతోంది. సెమీస్ రేసులో ఉండాలంటే జింబాబ్వేపై గెలిచి నిలవాల్సిన మ్యాచ్‌లో అదరగొట్టింది. ఇపుడు సెమీసే చేరాలంటే కరేబియన్లపై అలాంటి జోరే చూపాల్సిన పరిస్థితి. జింబాబ్వేతో పోలిస్తే వెస్టిండీస్ టఫ్ టీమ్ కావడం.. ఆ జట్టులో హార్డ్ హిట్టర్లే ఎక్కువగా ఉండడంతో బౌలర్లకు అసలు సిసలు పరీక్ష కానుంది. వీరు ఎంతవరకు విండీస్‌ను కట్టడి చేస్తారన్న అంశంపైనే సెమీస్ బెర్త్ ఆధారపడింది.

**కోల్‌కతా:** టీ20 ప్రపంచ కప్ 2026లో సెమీస్‌కు వెళ్లాలంటే ఒకే ఒక్క అడ్డంకిని టీమ్ ఇండియా అధిగమించాలి. ఇక్కడ నెట్‌రన్‌రేట్‌తో పనేలేదు. విజయం సాధిస్తే చాలు..సెమీస్ బెర్తు ఖాయం. ప్రత్యర్థి విండీస్ పరిస్థితీ ఇంతే. తొలి బంతినుంచే భారీ షాట్లతో విరుచుకుపడే బ్యాటింగ్ లైనప్‌తో భారత స్టార్ బౌలర్ల మధ్య పోరు ఆసక్తి రేపుతోంది. పొట్టికప్ సూపర్8లో భారత్, వెస్టిండీస్ తమ చివరి మ్యాచ్‌లో తలపడేందుకు సిద్ధమయ్యాయి. కోల్‌కతా వేదికగా మ్యాచ్ జరగనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

పిచ్ కూడా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండనుంది. విండీస్ జట్టులో దూకుడుగా ఆడే బ్యాటర్లకు కొదవేం లేదు. ఈ టీ20 ప్రపంచ కప్‌లో ఎక్కువ సిక్స్‌లు కొట్టిన జట్టుగా విండీస్ ఉంది. ఈబ్యాటర్ ఔటయ్యాడని సంబరపడేలోగా మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడేస్టార్లు విండీస్ సొంతం.


చివరి మ్యాచ్‌లో గెలవడం మనకెంత ముఖ్యమో.. వారికీ అంతే. వెస్టిండీస్ జట్టులో షిమ్రోన్ హెట్మైర్ వికెట్ అత్యంత కీలకం. ఓపెనర్లు హోప్, బ్రాండన్ కింగ్, రోవ్‌మన్ పావెల్, రూథర్‌ఫోర్డ్, రొమారియో షెఫర్డ్, జేసన్ హోల్డర్.. ఇలా తొమ్మిదో నంబర్ వరకూ ధాటిగా ఆడగలరు.

టీమిండియా స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా నుంచి అద్భుతమైన స్పెల్ రావాల్సి ఉంటుంది. వరుణ్ చక్రవర్తి అచ్చొచ్చిన ఈడెన్ గార్డెన్స్‌లో చెలరేగితే టీమ్‌ఇండియాకు తిరుగుండదు. అర్ష్‌దీప్, హార్దిక్ పాండ్య పదునైన బౌలింగ్‌తో విండీస్ హిట్టింగ్‌కు చెక్ పెడితే విజయంతోపాటు సెమీస్ బెర్తు భారత్‌దే అవుతుంది.

బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌పై కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్‌తో పాటు అభిషేక్ శర్మ, సంజు శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, హార్దిక్, శివమ్ దూబె మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడాల్సి ఉంటుంది. జింబాబ్వేపై ఆడిన తరహాలో బౌండరీల వర్షం కురిపించాలి. మోతీ, రొమా రియో, జాసన్ హోల్డర్, అకీల్ హుసేన్ రూపంలో భారత్‌ను కట్టడి చేసే స్థాయిలోనే విండీస్ బౌలింగ్ ఉంది. వెస్టిండీస్‌పై ప్రపంచ కప్ టోర్నీల్లో భారత్‌దే ఆధిపత్యం కావడం సానుకూలాంశం.

# డాలర్‌తో రూపాయి మరింత దిగువకు

## రూ.91వద్ద స్థిరపడిన కరెన్సీ ట్రేడింగ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఈ వారంలో మరింత క్షీణించాయి. 91 దిగువన మాత్రమే ట్రేడ్ అయ్యాయి. భౌగోళిక ఉద్రిక్తతలతో చమురుధరలు ఒక్కసారిగా పెరగడంతో చెల్లింపులన్నీ డాలర్‌తోనే జరుగుతుండటంవల్ల డాలర్ మరింత పటిష్టం అయింది. రిజర్వుబ్యాంకు డాలర్ అమ్మకాల కౌంటర్ తెరవడంతో కొంతమేర రూపాయి కట్టడికి చెక్‌పెట్టగలిగింది దేశీయ మార్కెట్లలో రికవరీ ఉన్నా ఈక్విటీలు ఇరాన్ వార్‌తో భారీ నష్టపోయాయి. ఇక విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లుకూడా ఈ వారం రూపాయి కదలికల్లో కీలకం అయ్యారు. విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ ఈక్విటీలనుంచి ఎక్కువ పెట్టుబడులు విత్‌డ్రాచేసారు. ఈవారంలో ఎక్కువ సార్లు అమ్మకాలకే ప్రాధాన్యం ఇచ్చారు. వర్ధమాన మార్కెట్‌కరెన్సీలతో డాలర్ పటిష్టం కావడానికి ఇదికూడా కీలకమేనని నిపుణులు అంచనావేస్తున్నారు. వారాంతంలో రూపాయి విలువలు 91 స్థాయికి చేరాయి. ప్రత్యేకించి ముడిచమురుధరలు పెరగడం, దిగుమతులకు డాలర్లలోనే చెల్లింపులుచేయడంతోపాటు భౌగోళిక ఉద్రిక్తతలు కూడా రూపాయిక్షీణించడం, డాలర్ పటిష్టం కావడానికి కారణం అయ్యాయి.

బులియన్ మార్కెట్‌పై

# ఇరాన్ వార్ ఎఫెక్ట్

## భారీగా పెరుగుతున్న వెండి, బంగారం ధరలు




**ముంబయి, ఫిబ్రవరి 28:** ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా సోమవారం నాటికి బంగారం, వెండి ధరలు భారీగా పెరిగే (గ్యాప్‌అప్) అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. శనివారం నాడు ఇరాన్‌పై ఇజ్రాయెల్ ముందస్తు క్షిపణి దాడులు చేయడంతో టెహ్రాన్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ పరిణామాలతో పశ్చిమాసియాలో అనిశ్చితి నెలకొంది.

ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్ల కంటే సురక్షితమైన బంగారం, వెండి వంటి సేఫ్ హెవెన్ ఆస్తుల వైపు తమ పెట్టుబడులను మళ్లిస్తున్నారు. ఈ డిమాండ్ కారణంగా సోమవారం మార్కెట్ ప్రారంభంలోనే పసిడి, వెండి ధరలు పెరిగే సూచనలు ఉన్నాయి. టెక్నికల్ అంశాలను పరిశీలిస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ఔన్సు ధర 5,300 డాలర్ల వద్ద నిరోధం ఎదుర్కొంటోంది. ఒకవేళ ఈ స్థాయిని దాడితే, దేశీయంగా 10 గ్రాముల బంగారం ధర రూ.1,68,000 నుంచి రూ.1,70,000 వరకు వెళ్లే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం ఎంసీఎక్స్‌లో బంగారం ధర రూ.1,62,000 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. రూ.1,60,000 మార్కు పైన నిలదొక్కుకుంటే, స్వల్పకాలంలోనే ఇది రూ.1,63,500 నుంచి రూ.1,65,000 స్థాయికి చేరవచ్చు. మరోవైపు వెండి ధరల్లోనూ బలమైన ర్యాలీ కనిపిస్తోంది. ఎంసీఎక్స్ సిల్వర్ ఇప్పటికే కీలక బ్రేక్‌అవుట్ ఇచ్చింది. ఇదే జోరు కొనసాగితే వెండి ధర కిలో రూ.2,80,000 నుంచి రూ.2,85,000 రేంజ్‌కు వెళ్లే అవకాశముంది. మద్దతు స్థాయిల పైన ధరలు నిలబడితే ఏకంగా రూ.2,90,000 నుంచి రూ.2,95,000 వరకు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇజ్రాయెల్ అంతటా సైరన్లు మోగడం, ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అక్కడి రక్షణ దళాలు హెచ్చరికలు జారీ చేయడం యుద్ధ భయాలను మరింత పెంచుతోంది.

# ఓపెన్ ఎఐలో మూడు సంస్థలు

## 110 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** కృత్రిమమేధలో కీలకసంస్థ ఓపెన్ ఎఐ అమెజాన్, ఎన్విఇడియా, సాఫ్ట్‌బ్యాంకులనుంచి 110 బిలియన్ డాలర్ల నిధులను సేకరించింది. ఈ నిధుల్లో అమెజాన్ 50 బిలియన్ డాలర్లు పెట్టుబడులుపెడుతోంది. ప్రాథమికంగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు తర్వాత 35 బిలియన్ డాలర్లు రానున్న కాంలో అందిస్తామని ప్రకటించింది. అయితే ఇందుకుఓపెన్ ఎఐ నిబంధనలు భర్తీచేయాల్సి ఉంటుంది. మరోపక్క సాఫ్ట్‌బ్యాంక్‌గ్రూప్, ఎన్విడియా సంస్థలు కూడా 30 బిలియన్ డాలర్లు నిధులు అందించేందుకు హామీ ఇచ్చాయి. కృత్రిమమేధ ఇపుడు వినియోగంలో టాప్‌గా ఉంటుందని




తేలడంతో అమెజాన్ వంటి సంస్థలు పెట్టుబడులకు ముందుకువస్తున్నాయి. విశ్వవ్యాప్తం కావడంతోపాటు అమెజాన్ మౌలికవనరులకు ఓపెన్‌ఎఐ ఇంటెలిజెన్స్ ప్రయోజనకారి అవుతుందని బిజినెస్ విభాగాలు, వ్యక్తిగత యూజర్లకు సైతం ఎంతో ప్రయోజనకారి అవుతుందని ఓపెన్ ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మాన్ అన్నారు. ఎన్విడియా తమకు అత్యంత విశ్వసనీయ భాగస్వామి అవుతున్నదని ఈ ఐటి దిగ్గజం అత్యంత కీలకమైనదని, వాటి చిప్‌లు, సంస్థ సేవలు ఎఐ కంప్యూటింగ్‌లో కీలకం అవుతాయని ఓపెన్ ఎఐ వెల్లడించింది. సాఫ్ట్ బ్యాంకు తమకు మేజర్ ఇన్వెస్టర్ కావడం గర్వకారణమని శామ్ ఆల్ట్‌మాన్ అన్నారు.



# స్టాక్ మార్కెట్లలో వార్ ఎఫెక్ట్!

## రూ.5 లక్షలకోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

### భారీ నష్టాలు చవిచూసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఫిబ్రవరి 28:** దేశీయ ఈక్విటీ మార్కెట్లు భౌగోళిక ఉద్రిక్తతలమధ్య తీవ్రనష్టాలు ఎదుర్కొన్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు పెట్టుబడులను విత్‌డ్రాచేసుకోడంతో స్టాక్స్ అన్నీ ఇంచుమించుగా నష్టాల్లో పడ్డాయి. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, అమెరికాపై దాడులు వంటివి స్టాక్ మార్కెట్లను నష్టాల్లోకి నెట్టివేసాయి. నిఫ్టీ 25,200 మార్కు దిగువకు వచ్చేసింది. ఎఫ్ఎంసిజి, ఆటో స్టాక్స్ భారీ నష్టాలు చవిచూసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 961.42 పాయింట్లు క్షీ:ఇంచి 81,287.19 పాయింట్లవద్దట్రేడింగ్ నిలిపివేస్తే నిఫ్టీ సూచీ కూడా 317.90 పాయింట్లు క్షీణించి 25,178.65 పాయింట్లవద్దకు చేరింది. భారతి ఎయిర్‌టెల్ 2.47శాతం, ఐసిఐసిఐబ్యాంకు 1.82శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.24శాతం చొప్పున నిఫ్టీలో భారీ నష్టాలు చవిచూసాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.09శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.86శాతం క్షీణించాయి. మొత్తం 1660 షేర్లు పెరిగితే 2528 షేర్లు నష్టపోయాయి. 196 కంపెనీలు మాత్రమే స్థిరంగా కొనసాగాయి. మొత్తంగాచూస్తే ఇన్వెస్టర్ల సంపద రూ.5 లక్షలకోట్లు కరిగిపోయిందని ట్రేడర్లు అంచనావేసారు. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 90.06వద్దకొనసాగింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు రూ.16,254వద్ద ట్రేడ్ అయ్యాయి. ఇక కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు ఏప్రిల్ సెటిల్‌మెంట్‌నాటికి 66 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 71.41 డాలర్లుగా కొనసాగింది. అమెరికా యుఎస్ డౌజోన్స్ ఫ్యూచర్ సూచీ 280 పాయింట్లు దిగువన ట్రేడ్ అయింది. వివ్ మెగా మార్ట్ 7.68శాతం క్షీణించింది. నెట్‌వెబ్ టెక్నాలజీస్ ఇండియా 4.36శాతం, ఎంఎస్‌టిసి 1.95శాతం, కిర్లోస్కర్ బ్రదర్స్ 0.55శాతం, స్టీల్‌ఎక్స్ఛేంజి ఇండియా 1.08శాతం, జాగిల్‌ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ 1.08శాతంచొప్పున క్షీణించాయి. ఇండియన్ ఆయ్ 0.56శాతంపెరిగింది. ఇక జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 0.31శాతం క్షీణిస్తే ఎన్‌బిసిసి ఇండియా 1.39శాతం నష్టపోయింది. డీ డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ 2.57శాతం క్షీణించింది. ఒమ్నిటెక్ ఇంజినీరింగ్ ఐపిఒకు సంబంధించి 114 రెట్లు బిడ్లు సాధించింది. 25వ తేదీ ప్రారంభించిన బిడ్లు 27వ తేదీనే ముగిసింది. ఐపిఒ ధరలు 216 నుంచి రూ.227గా నిర్ణయించింది. ఆసియా మార్కెట్లు ఎగువ సర్క్యూట్‌లోనే ముగిసాయి. స్థానికంగా కొనుగోళ్ల ఆసక్తిపెరగడంతో కొంతమేర పెరిగాయి. వాల్‌స్ట్రీట్ యుఎస్ సూచీలు మాత్రం దిగువస్థాయిలోనే ముగిసాయి. ఎన్విఇడియషేర్లు భారీగా క్షీణించాయి. నాస్‌డాక్ కాంపోజిట్ సూచీ 1.18శాతం డౌజోన్స్ పారిశ్రామిక సగటు 0.03శాతం క్షీణించింది.



# జైడస్ మాత్రలకు అమెరికా ఎఫ్‌డిఎ ఆమోదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** జైడస్ లైఫ్ సైన్సెస్ అమెరికా మార్కెట్‌లో యాంటి పారాసిటిక్, కుష్టువ్యాధినివారణ మందులు విక్రయానికి ఎఫ్‌డిఎ ఆమోదం పొందినట్లుప్రకటించింది. అమెరికా ఫుడ్ అండ్‌డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ మూడు మిల్లీగ్రాముల ఐవర్‌మెక్టిన్ మాత్రలు, 25 ఎంజి, 100 ఎంజిల డాప్సోన్ మాత్రలు విక్రయించేందుకు ఎఫ్‌డిఎ ఆమోదం తెలిపింది. పరాన్నజీవులు వంటి బ్యాక్టీరియా, ఏలికపాములువ ంటి వాటి నివారణకు ఐవర్‌మెక్టిన్ మాత్రలు వినియోగిస్తారు. డాప్సోన్ మాత్రలు కుష్టువ్యాధి, డెర్మటైటిస్ హార్‌పెటిఫోర్మిస్‌లు చికిత్సకు వినియోగిస్తారు. చర్మంపై దద్దులు, చర్మం పాలిపోవడం వంటివాటిని కట్టడిచేసేందుకు వినియోగిస్తారు. ప్రత్యేకించి కుష్టునివారణకే ఎక్కువ వినియోగంలో ఉంటుంది.

# ఫినోపేమెంట్స్ బ్యాంకు ఎండిసిఇఒ అరెస్టు!

**ముంబయి, ఫిబ్రవరి 28:** ఫినో పేమెంట్ బ్యాంకు ఎండి సిఇఒ రిషిగుప్తాను అరెస్టుఅయ్యారు. సిజిఎస్‌టి, ఎస్జీఎస్టీ చట్టంపరిధిలో గుప్తాను అరెస్టుచేసినట్లు దరానయప్తు సంస్థలు తెలిపాయి. సిబిఐసి వివరాలప్రకారం ఈ సంఘటన మొత్తం విచారణ జరిపి ఆర్థిక శాఖకు నివేదిక ఇస్తామని వెల్లడించారు. బిజినెస్ భాగస్వాములు




పాల్పడిన అవకతవకలకు సంబంధించి మాతృసంస్థ ఎండి సిఇఒ ఎలా బాధ్యులవుతారని ఐటి పరిశ్రమ నేత ఇన్ఫోసిస్ మాజీ సిఎఫ్ఒ మోహన్‌దాస్ పాయ్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ట్యాగ్‌చేస్తూ పోస్టుపెట్టడంతో వివరాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ రిజిస్టరు అయిన సంస్థఅని తాము అన్ని చట్టపరమైన నిబంధనలతో కొనసాగుతున్నామని, జిఎస్టీలో కూడా ఎలాంటి లోపాలు లేకుండా చూస్తున్నట్లు సిఎఫ్ఒ కేతన్ మర్చంట్ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని దర్యాప్తునకు పూర్తిసహకారం అందిస్తామని అధికారులతో కలిసి పనిచేస్తామని సిఎఫ్ఒ అన్నారు. కస్టమర్లు, వాటాదారులు, పెట్టుబడిదారులు, సంస్థతో భాగస్వామ్యంఉన్న అందరూ ఎలాంటి అపోహలు చెందవద్దని, ఈ అరెస్టువల్ల కంపెనీ సేవలకు ఎలాంటి విఘాతం ఉండదని వెల్లడించారు. సిజిఎస్టీ, ఎస్‌జీఎస్టీలకు సంబంధించి ఎగవేత, లోపాలున్నాయంటూ ఫినోపేమెంట్ బ్యాంకు ఎండి సిఇఒ రిషిగుప్తాపై కేసులునమోదుచేసి అరెస్టులుచేయడంతో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.